
# కరీంనగర్ వార్త



కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

ఆదివారం 20, ఏప్రిల్ 2025 | 16 పేజీలు


## రైతులకు భూ భారతి.. సంపూర్ణ భరోసాను కల్పిస్తుంది



16లో.. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

## జేఈఈ మెయిన్స్2025 ఫలితాల్లో శ్రీచైతన్య ప్రభంజనం

కరీంనగర్ ఎడ్యుకేషన్, ప్రభాతవార్త: జేఈఈ మెయిన్స్ 2025 ఫలితాలలో జాతీయ స్థాయిలో కరీంనగర్ శ్రీచైతన్య విద్యార్థుల అద్భుత ర్యాంకులు సాధించినట్లు చైర్మన్ రమేశ్ రెడ్డి తెలిపారు. శనివారం వెలువడిన ఫలితాల్లో యం. రోహిత్ 17, టి.కుందన్ 814, పి. ఈశ్వర్ ముఖేష్ 1275, యం. అంజలి 2575, బి. అక్షర 2992, యం. తరుణ్ 5949, జి. నందిని 7464 ర్యాంకులు, 20,000 లోపు 15 మంది విద్యార్థులు సాధించినందుకు ఆయన అభినందనలు తెలియజేశారు.




2లో..

## ఐఐటీ జేఈఈ(మెయిన్స్) ఫలితాల్లో అల్ఫోర్స్ కు ర్యాంకుల పంట

కరీంనగర్ ఎడ్యుకేషన్, ప్రభాతవార్త: ఐఐటీ జేఈఈ(మెయిన్స్) 2025 ఫలితాల్లో అల్ఫోర్స్ విద్యార్థులు వివిధ క్యాటగిరీలలో జాతీయస్థాయి అత్యుత్తమ ర్యాంకులు సాధించారని అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మెన్ డాక్టర్ నరేందర్ రెడ్డి తెలిపారు... శనివారం కరీంనగర్ లో ప్రెస్ మీట్ నిర్వహించి వివరాలు వెల్లడించారు..అందులో ఎన్. శరణ్య 49 వ ర్యాంకుతో అత్యున్నత స్థానంలో నిలువగా, పి. శ్రీహర్ష 244 వ ర్యాంకు, ఎన్. అనిరూద్సాయి 272 ..



2లో..




# జేఈఈ మెయిన్స్2025 ఫలితాల్లో శ్రీచైతన్య ప్రభంజనం




మొదటి పేజీ తరువాయి..

జేఈఈ మెయిన్ పరీక్షకు హాజరు అయిన వారిలో 40శాతం మంది విద్యార్థులు అడ్వాన్స్డ్ కు క్వాలీఫై అయినట్లు వెల్లడించారు. అనునిత్యం పర్యవేక్షణ,జెఇఇ మెయిన్స్ పరీక్ష నిర్వహించే వరకు శ్రీచైతన్య విద్యార్థులలో ఆత్మస్థైర్యం నింపడం వలన ఇంతటి ఘన విజయం సాధించగలిగామన్నారు. శ్రీచైతన్య విద్యార్థులు జెఇఇ మెయిన్స్ సాధించడంలో తమ సత్తా చాటారనీ తెలిపారు. విద్యార్థులు అత్యుత్తమ మార్కులు సాధించి ప్రతిష్టాత్మక విజయం సాధించారన్నారు..విద్యాసంస్థ స్థాపించిన నాటి నుండి అన్ని పోటి పరీక్షలలో శ్రీచైతన్య విద్యార్థులు రాణిస్తున్నారని తెలిపారు.జెఇఇ మెయిన్స్ లో అత్యున్నత మార్కులు సాధించిన శ్రీచైతన్య ఆణిముత్యాలను,వారి తల్లిదండ్రులను మనస్పూర్తిగా అభినందిస్తున్నట్లు తెలిపారు.ఈ విజయ సాధనకు ప్రత్యక్షంగా, పరోక్షంగా తోడ్పడిన శ్రీచైతన్య ఆధ్యాపక బృందానికి అభినందనలు చెప్పారు.

ఈ కార్యక్రమంలో శ్రీచైతన్య కళాశాలల డైరెక్టర్ కర్ర నరేందర్ రెడ్డి,డీన్ జగన్ మోహన్ రెడ్డి, జూనియర్ కళాశాలల ప్రిన్సిపల్స్ మల్లారెడ్డి, రాధాకృష్ణ , మోహన్ రావు, ఎజియం శ్రీనివాస్, అధ్యాపక, అధ్యాపకేతర బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఐఐటీ జేఈఈ(మెయిన్స్) ఫలితాల్లో అల్ఫోర్స్" కు ర్యాంకుల పంట

మొదటి పేజీ తరువాయి..

డి. విశాల్ 329, జె. వామిక 350, టి. ప్రణతి 456, యి. అంకిత్సాయి 574 ,బి. అదిత్యా 630, టి. షివాత్మిక 646, వి. హృషికేష్ 703, మహ్మద్అబ్దులాక్ 968, పవార్జాల్ 1056,అర్.సుమిత్ కుమార్ 1637, డి.కార్తిక్ రెడ్డి 1826, మహ్మద్ముబ్షిన్ 1989, బి. విష్ణు 2000, వ ర్యాంకులు సాధించి అల్ఫోర్స్ కీర్తిని మరింత పెంచారన్నారు.

1000 లోపు 11 ర్యాంకులు, 2000 లోపు 21 ర్యాంకులు, 5000 లోపు 40 ర్యాంకులు ర్యాంకులు సాధించగా, 459 మంది విద్యార్థులు ఐఐటి అడ్వాన్స్డ్ పరీక్షకు అర్హత సాధించడం విశేషమన్నారు. రాబోయే ఐఐటి అడ్వాన్స్డ్ పరీక్ష రాయడానికి ఎంపికైన విద్యార్థులకు అత్యుత్తమ అధ్యాపక బృందముచే కోచింగ్ ఇవ్వబడుతుందన్నారు. పటిష్ట ప్రణాళికతో విద్యా బోధన, నిరంతర పర్యవేక్షణ, విద్యార్థుల పట్టుదల, అహర్నిషల కృషివల్ల అల్ఫోర్స్ ఇంతటి ఘన విజయం సాధించగలిగిందని వివరించారు. ప్రతిష్టాత్మక ఐఐటి లలో సీట్లు సాధిస్తారని తెలిపారు. ప్రతి సంవత్సరము ఐఐటి, నీట్ పోటి పరీక్షలలో అల్ఫోర్స్ విద్యార్థులు రాణిస్తున్నందుకు ఆనందంగా ఉందన్నారు.జాతీయస్థాయి అత్యున్నత ర్యాంకులు సాధించిన విద్యార్థులను, వారి తల్లిదండ్రులను ఆయన అభినందించారు. ఇంతటి ఘన విజయమునకు తోడ్పడిన అధ్యాపక, అధ్యాపకేతర బృందానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని అన్నారు..







# మే 20న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె

మొదటి పేజీ తరువాయి..

సిఐటియు జిల్లా కార్యదర్శి ఎర్రవెల్లి ముత్యం రావుగోదావరిఖని, ప్రభాతవార్త. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్నస్తున్న కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలకు ప్రతిఘటనగా మే 20న దేశవ్యాప్తంగా సర్వత్రిక సమ్మె చేయాలని కార్మిక, ఉద్యోగ సంఘాలు పిలుపునిచ్చాయని!! సిఐటియు జిల్లా కార్యదర్శి ఎర్రవెల్లి ముత్యం రావు తెలిపారు. ఈ సమ్మెను రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో జయప్రదంగా నిర్వహించడానికి కృషి చేయాలని ఆయన పిలుపు నిచ్చారు. ఎన్టీపీసీ రామగుండం ఏరియా సిఐటియు కమిటీ సమావేశం ఎన్టీపీసీ అన్నపూర్ణ కాలనీలోని సిఐటియు ఆఫీసులో నాంసాని శంకర్ అధ్యక్షతన శనివారం జరిగింది. ముఖ్య అతిథిగా ఆయన పాల్గొని మాట్లాడుతూ గత వంద సంవత్సరాలుగా భారత దేశ కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసి, కార్మికులను యాజమానులకు బానిసలుగా మార్చే 4 లేబర్ కోడ్స్‌ను బిజెపి ప్రభుత్వం తెచ్చిందని, ఇవి అమలులోకి వస్తే 8 గంటల పని దినం 12 గంటలకు మారుతుందని, కార్మికుల సమ్మె హక్కు నిర్వీర్యం అవుతుందని, కొత్త యూనియన్‌ల రిజిస్ట్రేషన్ కట్టిన తరం చేశారన్నారు. మే 20న జరిగే దేశభక్తియుతమైన సమ్మెలో అన్ని రంగాల పరిశ్రమల కార్మికులు, ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదంగా నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో సిఐటియు నాయకులు ఎన్.బిక్షపతి, ఎం.రామాచారి, గీట్ల లక్ష్మారెడ్డి, ఈ.భూమయ్య, లక్ష్మణ్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.




# గౌడన్నలకు కాటమయ్య రక్షణ కిట్ల పంపిణీ చేసిన జగిత్యాల ఎమ్మెల్యే

జగిత్యాల రూరల్ ప్రభాత వార్త:

జగిత్యాల మండలం రూరల్ జాబితా పూర్ గ్రామంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ జగిత్యాల జిల్లా ఆధ్వర్యంలో జాబితా పూర్ గ్రామానికి చెందిన 42 మంది కల్లుగీత కార్మికులకు 100శాతం సబ్సిడీతో కాటమయ్య రక్షణ కిట్ల పంపిణీ చేసిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ అన్ని వర్గాల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందని గౌడన్న గాయపడితే వారి కుటుంబం ఆర్థికంగా ఇబ్బంది పడుతుందని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కిట్ల ను పంపిణీ చేస్తుందని అన్నారురక్షణగా ప్రతి గీత కార్మికుడు కిట్ల వాడాలని గౌడ్ అన్నలకు తెలియజేశారు ఈ కార్యక్రమంలో జిల్లా బిసి సంక్షేమ శాఖ అధికారి సునీత,ఎమ్మార్వో శ్రీనివాస్ ఎక్సైజ్ ఎస్ ఐ లు రాజేందర్ స్వప్న,మేఘమాల బాల ముకుందం నక్కల రవీందర్ రెడ్డి నారాయణ రెడ్డి చెరుకు జాన్ బొమ్మ కంటి లక్ష్మి మ నారాయణ తాండ్ర జలంధర్ జగదీశ్వర్ అధికారులు గౌడ సంఘం నాయకులు గ్రామ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు



# ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు అవగాహనా సదస్సు

వీర్నపల్లి ప్రభాత వార్త:



మండలంలోని లాల్ సింగ్ తండా గ్రామంలో శనివారం రోజు అధికారులు ఇందిరమ్మ ఇండ్లపైన అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది ఇట్టి కార్యక్రమానికి మండల స్పెషల్ ఆఫీసర్ అజ్మీరా రాందాస్,ఎంపిడిఓ అబ్దుల్ వాజీద్ హౌసింగ్ స్పెషల్ ఆఫీసర్,ఏ ఇ ఏ ఎం సి చైర్మన్ రాములు నాయక్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భూత శ్రీనివాస్ డైరెక్టర్ భూక్యా మదన్ లాల్, భూక్యా గజనలాల్,లాల్ సింగ్ తండా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు పాల్గొనడం జరిగింది

# ఆలయ భూదాతకు జ్ఞాపిక బహుకరణ



గంభీరావుపేట, ప్రభాతవార్త:

ఆలయ నిర్మాణానికి భూదాత మరియు విరాళం అందజేసిన ప్రముఖ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు గంభీరావుపేట మండలం గజ సింగవరం గ్రామానికి చెందిన కొండూరు గాంధీ కి శనివారము జ్ఞాపిక అందజేశారు. కామారెడ్డి జిల్లా మాచారెడ్డి మండలం కాకుల గుట్ట తండా జగదాంబ మాత సేవాలాల్ మహారాజ్ ఆలయానికి భూమి మరియు రూ. 50,000 విరాళంగా అందజేశారు. ఆలయ అభివృద్ధికి భూదాత మరియు విరాళం అందజేసిన కొండూరు గాంధీకి కృతజ్ఞతలు తెలుపుతూ జ్ఞాపికను బహుకరించారు. కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

# ఈనెల 21న రాజీవ్ యువ వికాస దరఖాస్తుల పరిశీలన

గంభీరావుపేట, ప్రభాతవార్త:

షెడ్యూల్ ప్రకారం ఈనెల 21 న గంభీరావుపేట మండలంలోని గ్రామపంచాయతీలలో రాజీవ్ యువ వికాస్ దరఖాస్తుల పరిశీలన నిర్వహించబడినట్లు ఎంపీడీవో అనుముల రాజేందర్ శనివారం తెలిపారు. 22న ఎస్సీ వారికి, 23, 24న బీసీ, 25న ఎస్టి మైనార్టీల దరఖాస్తులు పరిశీలించనున్నట్లు వివరించారు. పైన పేర్కొన్న విధముగా దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరు హాజరు కావలసిందిగా కోరారు. రాజీవ్ యువ వికాసం కొరకు ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకొని మండల కార్యాలయంలో దరఖాస్తు లు సమర్పించని వారు సోమవారం మండల కార్యాలయంలో దరఖాస్తులు సమర్పించవలసిందిగా పేర్కొన్నారు.

# గంభీరావుపేట తైబజారు వేలం

గంభీరావుపేట, ప్రభాతవార్త

:గంభీరావుపేట మండల కేంద్రంలోని తై బజార్ కు శనివారం వేలం నిర్వహించారు. వేలంపాటలో గ్రామానికి చెందిన కల్వ కుంట్ల రాఘవేంద్రరావు రూ. 320000 ల పాట పాడి తై బజార్ ను దక్కించుకున్నారు. పంచాయతీపరిధిలో గాంధీ విగ్రహం వద్ద గల దుకాణముల సముదాయం వేలం పాట పాడ టానికి ఎవరు డిపాజిట్ కట్ట నందున వేలం పాట వాయిదా పడింది. దుకాణ సముదాయాల వేలంపాటను తదుపరి ప్రకటించనున్నట్లు ఎంపీడీవో అనుముల రాజేందర్ తెలిపారు. వేలంపాటలో ఎంపీ ఓ రాజేశ్వర్ గౌడ్, పంచాయతీ కార్యదర్శి లక్ష్మణ్ లతోపాటు పంచాయతీ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

# యేసు చూపిన మార్గంతోనే సమాజంలో శాంతి

**-జిల్లా పాస్టర్స్ అసోసియేషన్ ఫెలోషిప్ ప్రెసిడెంట్ బొంకూరి షడ్రక్**

**- జిల్లా కేంద్రంలో రన్ ఫర్ జీసస్**

పెద్దపల్లి, ప్రభాతవార్త:

యేసు చూపిన మార్గంతోనే సమాజంలో శాంతి నెలకొల్ప వచ్చని జిల్లా పాస్టర్స్ అసోసియేషన్ ఫెలోషిప్ ప్రెసిడెంట్ బొంకూరి షడ్రక్ అన్నారు. యేసు పునరుత్థానుడయ్యాడు.. రండి చూద్దాం.. పరుగెత్తి.. ఎలుగెత్తి చాటుదాం.. అంటూ క్రైస్తవ సోదరులు పెద్దపల్లి జిల్లా కేంద్రంలో రన్ ఫర్ జీసెస్ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐటిఐ గ్రౌండ్ నుంచి అయ్యప్ప టెంపుల్ మీదుగా జెండా చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2025 ఏండ్ల క్రితం జన్మించి, ముప్పైమూడున్నర ఏండ్లు జీవించి శుభ శుక్రవారం నాడు సిలువలో మరణించిన ఏసు.. మరణాన్ని జయించి మూడో రోజు ఆదివారం తెల్లవారుజామున లేచి తనను ప్రేమించిన వారికి, తన శిష్యులకు కనిపించి వారితో మాట్లాడారని చెబుతుంటారని తెలిపారు. అయితే జీసస్ సమాధిని గెలిచి బయటకు వచ్చాడని, ఒకరికి ఒకరు చెప్పుకోవడానికి క్రైస్తవులు సంప్రదాయం ప్రకారం రన్ ఫర్ జీసస్ కార్యక్రమాన్ని నిర్వహిస్తుంటారని తెలిపారు. మానవాళి రక్షణ కోసం ఈ లోకంలో యేసు క్రీస్తు జన్మించారనీ అన్నారు. అందరినీ సమానంగా



చూడాలని, ప్రేమ, కరుణ భావాలతో మెలగాలని యేసు బోధనలు తెలిపాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సురేష్, కృపారావు, ఈర్ల క్రీస్తు దాస్, అశోక్, డేవిడ్, డానియేలు, పేతురు, జాన్, జోసెఫ్, ఏలియా, శ్యాం, సీనియర్ న్యాయవాది ఉప్పురాజ్‌కుమార్, బుద్దుల రమేష్ తదితరులున్నారు.

## గురుకుల ఫలితాలలో ప్రభుత్వ పాఠశాలల ప్రభంజనం

-మండలంలో ప్రవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల ఫలితాలు

-గురుకుల ప్రవేశ పరీక్షలు ఎంపికైన విద్యార్థులను అభినందించిన ఎంఈఓ నాగభూషణం

బీర్ పూర్ ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండలం కేంద్రంలోని బీర్పూర్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు గురుకుల పాఠశాల ప్రవేశ పరీక్షలో నిర్వహించిన పోటీ పరీక్షలో ఎంపికై సత్తా చాటారు. బీర్పూర్ మండలంలో ప్రవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాల లో ఫలితాలను సాధించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గురుకులం పాఠశాల ఐదవ తరగతి విద్యార్థుల ఎంపిక కొరకు 2025 ఈ అకాడమీ ఇయర్లో ఎంట్రన్స్ పోటీ పరీక్షలు నిర్వహించారు, ఈ ఎంట్రెన్స్ పోటీ పరీక్షలో పీఎం శ్రీ ఎంపీపీ ఎస్ బీర్పూర్ ప్రాథమిక పాఠశాల నుండి 5 గురు విద్యార్థులు 1)పూదూరి హృదయ శ్రీ, 2)బాలగోని సిరి చందన, 3). తట్ర సాయి నందిని 4.) మెరుగు హర్షత్ 5). కట్ల కుంట వరుణ్ తేజ్ ఎంపికయ్యారు అని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎల్ ఎఫ్ ఎల్ హెచ్ ఎం జూపాక సుదర్శన్ తెలిపారు, ఎంట్రన్స్ పోటీ పరీక్షలో ప్రతిభావంతులైన విద్యార్థులను మండల విద్యాధికారి నాగభూషణం అభినందించారు. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ఒక ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు గురుకుల ఫలితాలలో సత్తా చాటరని చాలా అభినం దించగా విషయమని తెలిపారు. గ్రామ ప్రజలు మండల విద్యాధికారి పాఠశాల ప్రధానోపాధ్యాయులను అభినం దించారు. ఈ సందర్భంగా ప్రధానద్యాయులు మాట్లాడుతూ తమ పాఠశాలలో ప్రైవేట్ పాఠశాల లకు దీటుగా విద్యను అందిస్తున్నామని కార్పొరేట్ పాఠశాలలకు పోటీనిచ్చే విధంగా తమ పాఠశాల విద్యార్థులు ఎదుగుతున్నారని విద్యార్థుల తల్లిదండ్రుల ప్రోత్సాహం వల్లనే ఇంతకటీ ఘన విజయం సాధ్యమైందని విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రదానోపాధ్యాయులు ధన్యవాదాలు తెలిపారు. విద్యార్థులను ప్రోత్సహించడానికి ప్రధానోపా ధ్యాయులు పరీక్ష ప్యాడులు, నోటుబుక్కులు, పెన్నులు, బహుమతులు కొనుగోలు చేసీ పోటీ పరీక్షలో ఎంపికైన ప్రతిభా వంతులైన విద్యార్థులకు మండల విద్యాధికారి సిరూప నాగభూషణం చేతుల మీద నుండి విద్యార్థులకు అందించి అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి సిరూప నాగభూషణం, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ సముద్రాల శ్రీలత పాఠశాల ప్రధానోపాధ్యాయులు జూపాక సుదర్శన్, ఉపాధ్యాయులు ఎం .రమాదేవి, భోగ నాగరాణి, బి .స్వరూప బి .లలిత బి.మోనిక మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారుల ప్లీనరీ విజయవంతం చేయాలి

**-ప్లీనరీ పోస్టరు ఆవిష్కరించిన ఉద్యమకారులు**

ఓదెల ప్రభాతవార్త:

పెద్దపల్లి జిల్లాలోని అతిపెద్ద ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఓదెల శ్రీ మల్లికార్జున స్వామి ఆలయంలో ఉద్యమకారులు ప్రత్యేక పూజలు నిర్వహించినారు అనంతరం ఆలయం ఆవరణలో ఏప్రిల్ 21న జరిగే "తెలంగాణ ఉద్యమకారుల ప్లీనరీ" వాల్ పోస్టర్ ఆవిష్కరించిన తెలంగాణ ఉద్యమకారుల ఫోరం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం కోసం 2001 నుండి 2014 పార్లమెంట్లో బిల్లు పాస్ అయ్యే వరకు ఎన్నో ఉద్యమాలు చేశామని , రాష్ట్రం కోసం ఎన్నో లాఠీ దెబ్బలు తిన్నామని , ఎన్నో రోజులు జైలు జీవితాలు గడపమని రాష్ట్రం వస్తే తమ బతుకులు మారుతాయి అని ఎన్నడు వెనక్కి పోకుండా ఉద్యమాన్ని ఊపిరిగా చేసి రాష్ట్రం కోసం కష్టపడ్డామని అన్నారు... ఏప్రిల్ 21న తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో హైదరాబాదులోని సీతాఫల్ మండి జిహెచ్ఎంసి ఫంక్షన్ హాల్లో తెలంగాణ ఉద్యమకారుల ప్లీనరీ కి ప్రతి ఉద్యమకారుడు హాజరుకావాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల రాష్ట్ర కార్యదర్శి కందుల సదాశివు, చర్లపల్లి సురేష్ గాడ్ ,కుంచం మల్లయ్య ,జింకిరి సంపత్ , పూల్లా రెడ్డి,కందుల అశోక్, సాతురి రాజేశం, వెల్యుల కుమారస్వామి ,సుంచ్చాల సంపత్,మెర శంకరయ్య,బండారి చంద్రయ్య, మద్దురి కోమరయ్య, మొగిళి రాజయ్య తదితరులు పాల్గొన్నారు.



## మాజీ ఎమ్మెల్యే గిట్లకు ఘన నివాళి

ప్రభాతవార్త-ఎలిగేడు



పెద్దపెల్లి మాజీ ఎమ్మెల్యే గిట్ల ముకుంద రెడ్డి వర్ధంతిని పురస్కరించుకొని గిట్ల అభిమానులు శనివారం ఎలిగేడు గ్రామపంచాయతీ ఆవరణంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు వృద్ధులకు బ్రెడ్లు పండ్లను పంపిణీ చేశారు పెద్దపెల్లి నియోజకవర్గానికి ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు ఈ కార్యక్రమంలో తాటి పెల్లి సతీష్ బాబు మామిడాల రమేష్ కవ్వంపల్లి దుర్గయ్య మల్లేశములతో పాటు పారిశుద్ధ కార్మికులు పాల్గొన్నారు

## మాజీ ఎమ్మెల్యే గీట్ల వర్ధంతి

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త:



మండలంలోని గంగారం గ్రామంలో శనివారం పెద్దపల్లి మాజీ శాసనసభ్యులు స్వర్గీయ గిట్ల ముకుంద రెడ్డి 11వ వర్ధంతి జరిపారు ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళుల ర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ ముకుందరెడ్డి పెద్దపల్లి నియోజక వర్గానికి సేవలు మరువలేనివని అన్నారు ఈ కార్యక్రమం లో కాల్వ వేమ రెడ్డి, మేడి అశోక్ గౌడ్, నేదురు రమేష్ బద్రి, ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు అంబాల రాజేందర్, జంగలి రాజేష్, కుందేళ్ళ రవి,నూనె అశోక్, అనుముల రాజు, ప్రణయ్, రాచకొండ సద య్యా, సకి నాల సదయ్యా, పొలం శ్రీను, పోలుదసారి శ్రీను, తదితరులు పాల్గొన్నారు..

## నేరాలు-దారుణాలు

## వ్యవసాయ మోటార్ల దొంగలు అరెస్ట్

**పోత్కపల్లి పోలీసులకు రివార్డులను అందజేసిన డిసిపి కరుణాకర్**

ఓదెల-పభాతవార్త:



ఈజీగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో ఇద్దరు నిందితులు గత రెండు నెలలుగా పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ సర్కిల్ పరిధిలో రైతులు చెరువులు, బావులు,వాగుల వద్ద రైతులు వ్యవసాయ అవసరాల కోసం ఏర్పరచుకున్న మోటార్లను దొంగతనాలు చేస్తూ పోలీసులకు చిక్కి అరెస్టయ్యారు పొత్కపల్లి పోలీస్ స్టేషన్ ఆవరణలో శనివారం పెద్దపల్లి డీసీపీ. పి. కరుణాకర్, ఏసిపి గజ్జి కృష్ణ విలేకరుల సమావేశం ఏర్పాటు చేసినారు. ఈ సందర్భంగా డిసిపి కరుణాకర్ నిందితుల అరెస్టు చూపించి, కేసు వివరాలు వెల్లడించారు డిసిపి మాట్లాడుతూ ఓదెల మండల కేంద్రానికి చెందిన సిరిగిరి ప్రసాద్ (25) స్క్రాప్ వ్యాపారంలో తలెత్తిన ఆర్థిక ఇబ్బందుల మూలంగా మద్యానికి బానిసై ఎలాగైనా డబ్బు సంపాదించాలనే దుర్బుద్ధితో అంగిడి సాయికుమార్ (22) ఓదెల నివాసినిని జతచేసుకొని పొత్కపల్లి, కాల్వ శ్రీరాంపూర్, జూలపల్లి,సుల్తానాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలలో 39 మోటార్లను మరియు 750 మీటర్ల సర్వీస్ వైర్నుతో మొత్తం 10 లక్షల 67 వేల ఐదువందల విలువగల వాటిని దొంగలించారు వీటిని తరలించడానికి ప్రత్యేకంగా ఆటో ట్రాలీని ఏర్పాటు చేసుకొని సొమ్ము చేసుకోవడానికి వాటిని తరలిస్తున్న క్రమంలో పొత్కపల్లి పోలీసులు జరిపిన తనిఖీల్లో చిక్కగా లోతుగా జరిపిన దర్యాప్తులో భారీ మొత్తం మోటర్ల దొంగతనం వెలుగు చూడడం జరిగింది. కేసులో చాకచక్యంగా వ్యవహరించిన పొత్కపల్లి ఎస్సై దీకొండ రమేష్ తోపాటు పోలీస్ సిబ్బంది ఏఎస్ఐ రత్నాకర్ హెడ్ కానిస్టేబుల్ కిషన్ ప్రవళిక కానిస్టేబుల్ రాజేందర్ వెంకటేష్ రవి రాజు శివశంకర్ శంకర్ రామకృష్ణ అశోక్ సతీష్ హరీష్ రజిత ధనలక్ష్మి ్మ తేజస్విని లను పెద్దపల్లి డిసిపి కరుణాకర్ ఏసిపి గజ్జి కృష్ణ మరియు సుల్తానాబాద్ సీఐ. జి సుబ్బారెడ్డి లు వారిని అభినందించి రివార్డులను అందజేసినారు.

## చేపల వేటకు వెళ్లి బావిలో పడి బాలుడు మృతి

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:

కొత్తపల్లి మండలం రేకుర్తి సాలే నగర్ ప్రాంతానికి చెందిన బాలుడు , చేపలు పట్టేందుకు పాడుబడ్డ బావిలోకి దిగి ప్రమాదవశాత్తూ మునిగి మృతి చెందాడు. ఈ ఘటన కొత్తపల్లి మండలం రేకుర్తి వెంకటేశ్వర కాలనీ సమీపంలోని స్మశానవాటిక వద్ద ఈ ఘటన చోటుచేసుకుంది. మృతుడు మహమ్మద్ అఖిల్ అజ్మన్ (11), తన స్నేహితులతో కలిసి చేపలు పట్టేందుకు బావి వద్దకు వెళ్లాడు. చేపలు కనిపించడంతో బావిలోకి దిగే ప్రయత్నంలో జారి పడిపోయి మునిగిపోయాడు. సంఘటనను గమనించిన అతని స్నేహితులు వెంటనే అఖిల్ తల్లిదండ్రులకు సమాచారం అందించారు. అక్కడకు చేరుకున్న కుటుంబసభ్యులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. సమాచారం అందిన వెంటనే కొత్తపల్లి పోలీస్ స్టేషన్‌కు చెందిన ఏఎస్ఐ రామ్మూర్తి తన సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకొని, అఖిల్ మృతదేహాన్ని బావి నుంచి బయటకు తీశారు. అనంతరం పంచనామా నిర్వహించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. బాలుని తల్లిదండ్రులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు కొత్తపల్లి పోలీసులు తెలిపారు.

## పేకాట స్థావరంపై సిసిఎస్ పోలీసుల దాడి

**పోలీసుల అదుపులో 7మంది, రూ.॥వేలు స్వాదీనం**

మేడిపల్లి, ప్రభాతవార్త:

మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని కల్వకోట గ్రామ శివారులో పేకాట ఆడుతున్నారన్న సమాచారంతో సీసీస్ పోలీసు లు దాడి చేశారు. పేకాట ఆడుతున్న 7గురుని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి రూ.11వేలు, 7మొబైల్ ఫోన్స్ ను సీజ్ చేసినట్లు తెలిపారు. పేకాట ఆడుతూ పట్టుబడ్డ వారిని మేడిపల్లి పోలీసులకు అప్పగించగా కేసు నమోదు చేశారు. జిల్లా ఎస్పీ గారి ఆదేశాలతో అక్రమ,అసాంఘిక కార్యక్రమాలపై నిఘా పటిష్టం చేసి,పక్కా సమాచారంతో దాడులు నిర్వహిస్తున్నట్లు సిసిఎస్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ తెలిపారు. ఈ దాడిలో కానిస్టేబుల్స్ రమేష్, ఆఫ్రాజ్, కమలాకర్, పాల్గొన్నారు

# భూసమస్యల పరిష్కారమే లక్ష్యంగా భూ భారతి చట్టం

**రైతు భూములకు పూర్తి భరోసా**

**జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్**

**భీమారం, ప్రభాతవార్త:**



రైతుల భూములకు భరోసా కల్పించే చట్టం భూభారతి చట్టమని జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ అన్నారు.శనివారం రోజున భీమారం మండలం మండల్ పరిషత్ ప్రైమరీ స్కూల్లో శనివారం రైతులకు అవగాహన కల్పించారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన తెలంగాణ భూభారతి చట్టం (భూమి హక్కుల రికార్డు చట్టం)2025 పై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ కలెక్టర్ సత్యప్రసాద్ మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన ఆర్ ఓ ఆర్ చట్టం భూభారతి భూ సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. ప్రజల కోసం, ప్రత్యేకించి రైతులకు వారి భూముల పై భరోసా కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం భూభారతి చట్టాన్ని తీసుకొచ్చిందని తెలిపారు. ధరణి పోర్టల్ లో లేని అనేక సమస్యలకు పరిష్కారం భూభారతి చట్టం ద్వారా దొరుకుతుందని, జూన్ 2 నుండి ఆన్లైన్లో భూభారతి చట్టం పోర్టల్ పనిచేస్తుందని తెలిపారు. భూములకు సంబంధించిన సమస్యలపై రైతులు దరఖాస్తు చేసుకోవచ్చని, ఏదైనా సమస్య పరిష్కారానికి దరఖాస్తు చేస్తే నిర్దేశించిన సమయంలో పరిష్కరించడం జరుగుతుందన్నారు. ధరణిలో వ్యవసాయ సబ్ డివిజన్ పై ఎలాంటి ప్రస్తావన లేదని , భూభారతి చట్టంలో సబ్ డివిజన్స్ పై ప్రత్యేక దృష్టి పెట్టడం జరిగిందన్నారు. ప్రతి సంవత్సరం డిసెంబర్ 31న భూభారతి చట్టం లోని నిబంధనల ప్రకారం రికార్డులను అప్డేట్ చేయడం జరుగుతుందన్నారు. రైతులు ఇకపై బ్యాంకు రుణాలకు వెళ్ళినప్పుడు భూములకు సంబంధించిన కాగితాలను సమర్పించాల్సిన అవసరం లేదని, భూభారతి పోర్టల్ లో నమోదైన రికార్డుల ఆధారంగానే బ్యాంకు రుణాలు ఇస్తారని తెలిపారు. భూభారతి చట్టంలోని ముఖ్యమైన అంశాలను వివరిస్తూ భూభారతి చట్టంలో మ్యుటేషన్లు ఆటోమేటిక్ గా అవుతాయని ,30 రోజుల్లో మ్యుటేషన్ కాకపోతే 31వ రోజు ఆటోమెటిగ్గా మ్యుటేషన్ జరుగుతుం దన్నారు. భూ భారతి అంశాలను రైతులు ఇతర రైతులతో పంచుకోవాలని, చట్టంపై అందరికీ పెద్ద ఎత్తున అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని అన్నారు. భూభారతి చట్టంలోని అంశాలకు సంబంధించి ఏవైనా సమస్యలు ఉన్నట్లయితే ఆర్డిఓ కార్యాలయాల్లో ఫిర్యాదుల విభాగాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఇక్కడ ఫిర్యాదులను సమర్పించి పరిష్కరించుకోవచ్చని, ఒకవేళ రైతులకు ఎవరికైనా న్యాయసహాయం అవసరమైతే ఉచిత న్యాయ సహాయాన్ని కూడా ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని కలెక్టర్ తెలిపారు. భూ భారతి చట్టం ద్వారా భూములకు సంబంధించిన అవినీతిని అరికట్టి, రెవెన్యూ శాఖను బలోపేతం చేయడానికి ఉపయోగపడుతుందన్నారు. రైతులకు మేలు జరిగేలా భూ వివాదాలు లేని చట్టంగా ప్రభుత్వం ఈ చట్టాన్ని తీసుకువచ్చిందన్నారు. భూములకు సంబంధించిన అనేక సమస్యలకు భూభారతి చట్టం ద్వారా పరిష్కారం దొరికిందని, గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన ధరణిలో ఇలాంటి ఆకాశము లేదని తెలిపారు. భూభారతి చట్టం వల్ల రైతులకు, పేదలకు ఎంతో మేలు కలుగుతుందని తెలిపారు. ఎంతోమంది మేధావులు, అధికారులు భూ భారతి చట్టానికి రూపకల్పన చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలోకోరుట్ల రెవెన్యూ డివిజనల్ అధికారి దివాకర్ రెడ్డి, మాట్లాడుతూ భూభారతి చట్టంలోని సెక్షన్లు, వాటి వివరాలపై రైతులకు అవగాహన కల్పించారు .గతంలో ధరణిలో రికార్డుల నిర్వహణ లేదని, ఇప్పుడు రికార్డుల నిర్వహణ ఉంటుందని, భూమి కలిగిన ప్రతి రైతుకు ఆధార్ కార్డు లాగే భూధార్ కార్డు ఇవ్వడం జరుగుతుందని ,గతంలో ఏదైనా సమస్య పరిష్కారం కాకుంటే అప్పీల్ వ్యవస్థ లేదని ,ఇప్పుడు మూడంచెల అప్పీల్ వ్యవస్థ ఉందని, ప్రతి అంశం భూభారతి పోర్టల్ ఉంటుందన్నారు. ఎవరైనా వారి భూములకు సంబంధించిన వివరాలను పరిశీలించుకోవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల రెవెన్యూ డివిజన్ అధికారి దివాకర్ రెడ్డి భీమారం తహసీల్దార్ రవి కిరణ్, వివిధ గ్రామ ప్రజలు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు

# కోరుట్ల వార్త



## మన ఊరు..మన బడి మనందరి బాధ్యత

**ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన భోదనా, సౌకర్యాలు**

**భీమారం, ప్రభాతవార్త:**



పీఎంశ్రీ వెంకట్రావు పేట ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు శనివారం రోజు రాగోజీపేట గ్రామము లో బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు ప్రైవేట్ పాఠశాలలకి వెళ్లే విద్యార్థుల ఇంటికి వెళ్లి వారి తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్న ప్రత్యేకతలను వివరిస్తూ కరపత్రం అందించారు. తమ పాఠశాలలో ఎక్కడా లేనివిదంగా విద్యార్థులకు కంప్యూటర్ విద్య, ల్యాబ్ ద్వారా సాంకేతిక పరిజ్ఞానం, సైన్స్ ల్యాబ్ ద్వారా ప్రయోగాలూ, మధ్యాహ్నం భోజనం, ఉచితంగా అన్ని వసతులు కల్పిస్తున్నాం అని ప్రధానోపాఫ్యాయులు రవీందర్ రెడ్డి వివరించారు. చుట్టూ ప్రక్కల గ్రామాల ప్రజలు ఈ విలువైన అవకాశాలను ఉపయోగించుకోవాలని, ప్రైవేట్ పాఠశాలలకు పంపి తమ యొక్క డబ్బులు కోల్పోవద్దని తెలిపారు. తమ వద్ద అనుభవం కలిగిన, నాణ్యమైన విద్యను అందించే ఉపాధ్యాయ బృందం ఉన్నారని వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాఫ్యాయులు రాజగోపాలరెడ్డి, రాజమల్లయ్య, గంగాధర్, కనకయ్య, రజిత, రమాదేవి, పావని పాల్గొన్నారు.

## పంటల నష్టాన్ని పరిశీలించిన కలెక్టర్

**ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :**



ఇబ్రహీంపట్నం మండలంలో అకాల వర్షాలకు పంట నష్టాలను శనివారం జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ పరిశీలించారు. శుక్రవారం అర్ధరాత్రి కురిసిన అకాల వర్షాలకు ఈదురు గాలులకు పంట నష్టం పరిశీలించిన జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ వరి. నువ్వు జొన్న .పంటలు వర్షానికి చాలా వరకు దెబ్బ తిన్నాయని కలెక్టర్ మాట్లాడారు ప్రభుత్వానికి నివేదిక పంపుతామని చెప్పారు ఈ కార్యక్రమంలో మెట్పల్లి రెవెన్యూ డివిజనల్ అధికారి శ్రీనివాస్, జిల్లా వ్యవసాయ అధికారి, ఇబ్రహీంపట్నం తాసిల్దార్ ప్రసాద్ తదితరులు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పోషణ పక్వాడ కార్యక్రమం

**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త:**

కోరుట్ల పట్టణంలోని బిలాల్పుర అంగన్వాడీ కేంద్రంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పోషణ పక్వాడ కార్యక్రమం శనివారం జరిగింది. ఈ కార్యక్రమం లో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు పాల్గొని మాట్లాడుతూ అందించే పోషకాహారాన్ని గర్భిణీలు పిల్లలు ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్, రియాజ్,మచ్చ కవిత, రంజిత్ గుప్తా, అంగన్వాడీ టీచర్ సాయి ఈశ్వరి, ఎఎన్ఎం, ఆశా వర్కర్స్ తదితరులు పాల్గొన్నారు.

## అకాల వర్షం బాధితులను ప్రభుత్వం ఆదుకుంటుంది

**కోరుట్ల, ప్రభాతవార్త:**



కోరుట్ల నియోజకవర్గం లో నిన్న కురిసిన అకాల వర్షం వల్ల సుమారు రెండు వేల ఎకరాల్లో వరి మొక్కజొన్న, మామిడి, నువ్వు తదితర పంటలు రైతులు నష్టపోయారని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నారు. కోరుట్ల పట్టణ అనుబంధ గ్రామమైన ఏకీన్ పూర్ లో ఈరోజు దెబ్బతిన్న మామిడి తోటలను వ్యవసాయ అధికారులతో కలిసి పరిశీలించిన అనంతరం సంబంధిత వ్యవసాయ ఉన్నతాధికారులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోరుట్ల నియోజకవర్గంలో రైతులకు అపార నష్టం జరిగిందని ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి రైతులను ఆదుకునేలా కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఉరుమడ్ల వెంకటి, కా సిరెడ్డి వెంకటరెడ్డి, ఎర్ర మురళి,ఎర్ర అరుణ్, మ్యాదరి అనిల్, దేవయ్య, జాగిలం భాస్కర్, శనిగరపు రాజేష్ పాల్గొన్నారు.

## మేడిపల్లి మండల కేంద్రంలో వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం

**మేడిపల్లి, ప్రభాతవార్త:**



మేడిపల్లి మండల కేంద్రంలో వరి కొనుగోలు కేంద్రాలను మార్కెట్ కమిటీ చెర్మైన్ మ్యాదం వినోద్ యాదవ్, ప్యాక్స్ చైర్మెన్ మిట్టపెల్లి రమేష్ రెడ్డి లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు పండించిన పంటలను దళారులకు అమ్ముకొని మొసపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించుకోవాలని సూచించారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు ఎదురైన తమ దృష్టికి తీసుకో వచ్చిన ఎడల పరిష్కరించే దిశగా మేము ముందుంటామన్నారు.ఈ కార్యక్రమంలో మేడిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి చేపూరి నాగరాజు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బలగం రాజేష్, ఎస్సి సెల్ మండల అధ్య క్షులు మేధారి లాజర్, సీనియర్ నాయకులు ధోనిపాల శంకర్, మార్గం నర్సా రెడ్డి, దామెర సల్మాన్, ప్యాక్స్ సిబ్బంది ఓల్పుల బొందయ్యా,రజిత, ప్యాక్స్ ఐకేపీ డైరెక్టర్లు గ్రామ రైతులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు..

## కొనసాగుతున్న పేకాట స్థావరంపై సీసీఎస్ పోలీసుల దాడులు

**-పోలీసుల అదుపులో ఐదుగురు**

**- రూ. 17వేల 060 నగదు,5మొబైల్స్ స్వాధీనం**

**కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:**



కోరుట్ల పరిధిలోని వెంకటాపూర్ గ్రామ శివారులో గుట్టు చప్పుడు కాకుండా నిర్వహిస్తున్న పేకాట స్థావరం పై సీసీఎస్ పోలీసులు దాడి చేసి 5 గురిని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి 17వేల 60, నగదు,5 మొబైల్స్ స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా సిసిఎస్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ గారి ఆదేశాలతో అక్రమ,అసాంఘిక కార్యక్రమాలపై నిఘా పటిష్టం చేసి,పక్క సమాచారంతో దాడులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు ...ఈ యొక్క తనిఖీలో కానిస్టేబుల్ లు రమేష్, వినోద్, ఆఫ్రోజ్ కమలాకర్ పాల్గొన్నారు

## కోరుట్ల మున్సిపాలిటీప్లాస్టిక్ వాడితే చట్టపరంగా చర్యలు

**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త:**

మున్సిపల్ కమీషనర్ మారుతి ప్రసాద్ ఆదేశాల మేరకు కోరుట్ల పట్టణంలోనీ కిరాణా దుకాణాలు, టిఫిన్ సెంటర్లు మరియు ఇతర దుకాణాలలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. దుకాణాల్లో వినియోగిస్తున్న సింగల్ యూస్ ప్లాస్టిక్ ను స్వాధీనం పరుచుకొని సుమారుగా రూ.6వేల 8వందలు జరిమానాలు విధించడంతో పాటు బట్ట సంచులు వాడాలని సూచించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమీషనర్ మారుతి ప్రసాద్ మాట్లాడుతూ సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను పూర్తిస్థాయిలో నిషేదించాలని లేనియెడల భారీ జరిమానాలు విధించడంతో పాటు దుకాణాలు సీజ్ చేయడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ బాలె అశోక్, జగదీష్ , మున్సిపల్ సిబ్బంది, జవాన్లు పాల్గొన్నారు.

# బీర్‌పూర్ మండలంలో జోరందుకున్న వరి కోతలు

**-కోత మిషన్లకు పెరిగిన డిమాండ్**
**-వాతావరణంలో చోటు చేసుకుంటున్న మార్పులతో ఆందోళనలో రైతులు**

బీర్‌పూర్-ప్రభాతవార్త:
జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండలంలోని అన్ని గ్రామాలలో వరి కోతలు జోరు అందుకున్నాయి. వరి కోతలు జోరు అందుకోవడంతో కోత మిషన్లకు భారీగా డిమాండ్ పెరిగింది. వాతావరణం లో చోటు చేసుకుంటున్న మార్పులతో ఎప్పుడు ఇలాంటి పరిస్థితి చూడాల్సి వస్తుందని రైతులు ఆందోళన చెందుతున్నారు. గత కొద్ది రోజులుగా వాతావరణం లో చోటుచేసుకున్న మార్పులతో అక్కడక్కడ చిరుజల్లులు కురవడంతో రైతులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. వాతావరణం లో హఠాత్తుగా ఏర్పడిన మార్పులతో వర్షాల సూచనతో చేతికందాల్సిన పంట నష్టపోవాల్సి వస్తుందేమోనని రైతులు ఆందోళన చెందుతున్నారు. వాతావరణ శాఖ సూచనలతో వర్షాల ఉన్నాయని హెచ్చరికలతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ప్రస్తుతం మండలంలో పొడి వాతావరణం నెలకొనడంతో రైతులు ఊపిరి పీల్చుకున్నారు. ఈ నేపథ్యంలో మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో వరి కోతలు ప్రారంభమయ్యాయి మండలంలో వ్యవసాయ బావుల వద్ద ముందస్తుగా వరి సాగు చేసిన రైతులు వరి కోతల పనుల్లో నిమగ్నమయ్యారు. పదివేల ఎకరాల్లో వరి సాగు..ఈ రవి సీజన్లో వ్యవసాయ అధికారుల గుణాంకాల ప్రకారం మండలంలోని 17 గ్రామాల్లో రైతులు 10వేల ఎకరాల్లో వరి సాగు చేసినట్టు వ్యవసాయ అధికారులు అంచనా వేశారు. సాగుచేసిన పంటలో కోతలు ప్రారంభమై ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తరలిస్తున్నారు. కొనుగోలు కేంద్రాలలో దాన్యం తూకం వేయడానికి ఎదురుచూస్తున్నారు. ఇటీవల గత రెండు రోజులుగా అన్ని గ్రామాలలో సహకార సంఘాల



ఆధ్వర్యంలో రైతుల సౌకర్యార్థం కొనుగోలు కేంద్రాలను ముందస్తుగానే ప్రారంభించారు. రైతులందరూ కొనుగోలు కేంద్రాల ద్వారానే అమ్మకాలు జరపాలని తెలియజేస్తున్నారు. వరుసగా వాతావరణం లో మార్పులు వల్ల కోతలకు డిమాండ్ పెరగడం తో ఒకేసారి రైతులు పొలం కోతలకు ముందుకు రావడంతో వరి కోత యంత్రాల డిమాండ్ పెరిగింది. ఏది ఏది ఏమైనా వాతావరణం అనుకూలించలని సకాలంలో వరి కోతగావించి ధాన్యాన్ని విక్రయించలని రైతులు కోరుకుంటున్నారు.

# శ్రీ సీతారామాలయం కళ్యాణ మండప నిర్మాణానికి దుబాయి వారధి సంఘం విరాళం

రాయికల్-ప్రభాతవార్త:



రాయికల్ మండలంలోని రామాజీపేట్ గ్రామ శ్రీ సీతా రామాలయం లోని కళ్యాణ మండపం నిర్మాణానికి దుబాయ్ వారధి సంఘం సభ్యులు అంత కలిసి రూ 45,500 రూపాయలని విరాళంగా ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఉపాధి నిమిత్తం గల్ఫ్ దేశమైన దుబాయ్‌కి వెళ్ళిన గ్రామానికి చెందిన యువకులు అంత కలిసి సంఘం గా ఏర్పడి గ్రామం లో పలు ఆద్యాత్మిక, సామాజిక సేవ కార్యక్రమాలు చేపడుతున్నారు. దీనిలో భాగంగానే గ్రామంలోని శ్రీ సీతా రామాలయం కళ్యాణ మండపం నిర్మాణానికి విరాళం అందజేశారు. ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచులు దాసమందం వెంకటేశ్వర్లు, వాసరీ రవి, బెజ్జంకి మోహన్, మాజీ ఎంపీటీసీ ఆకుల మహేష్, మాజీ ఉప సర్పంచ్లు ఆర్మూరు నరేందర్, జకీలేటి హరీష్ రావు, ఆలయ కమిటీ చైర్మన్ కోల రాజు, వారధి సంఘం సభ్యులు కోల శ్రీనివాస్, తొట్లే విష్ణు, అంబల్ల భూమరెడ్డి, న్యావ నంది రాజ్ కుమార్, రవి, గ్రామ నాయకులు అయిలేని భీమారెడ్డి, గుజ్జుల మోహన్ రెడ్డి, ఎనుగంటి పెద్ద లింబయ్య, దుగ్యాల రాంపతి రావు, ఎనుగంటి శంకర్, దొంగ గంగారెడ్డి, గుజ్జులా కిరణ్ రెడ్డి, ఇద్దం గంగారెడ్డి, దుబాయ్ సంఘం సభ్యులు పాల్గొన్నారు

# వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:
జగిత్యాల మండలం రూరల్ చలిగల్ వ్యవసాయ మార్కెట్లో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం జగిత్యాల వారి ఆధ్వర్యంలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని శనివారం రోజున జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ ప్రారంభించారు మార్కెట్ ల అభివృద్ధిలో చల్ గల్ వ్యవసాయ మార్కెట్ ఆదర్శం అని అన్నారు రైతులు అకాల వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ముందు జాగ్రత్తలు పాటించాలని కోరారు ధాన్యం తూకం లో అధికారులు కటింగ్ లు లేకుండా చూడాలి సూచించారుఏకకాలం లో రుణ మాఫీ సన్న వడ్లకు 500 బోనస్ రైతు కూలీలకు భరోసా రైతు భరోసా ఇలా అనేక సంక్షేమ పథకాలను ప్రభుత్వం అమలు చేస్తుంది అని26 తేదీ న జరిగే భూ భారతి సమీక్ష సమావేశంలో రైతులు పాల్గొనాలని అన్నారు ప్రజా ప్రభుత్వంలో రైతులు సలహాలు సూచనలు తీసుకొని భూ భారతి అమలు చేస్తాం అని రైతులకు అన్ని విధాలుగా అండగా ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో పాక్స్ చైర్మన్ మహిపాల్ రెడ్డి డి సి ఓ మనోజ్ మాజీ మున్సిపల్ చైర్మన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ ఎమ్మార్వో శ్రీనివాస్ మాజీ ఎ



ఎం సి ఛైర్మెన్ లు దామోదర్ రావు నక్కల రాధ రవీందర్ రెడ్డి సెక్రటరీ రాజశేఖర్ డైరెక్టర్ గంగరాజం నాయకులు బాల ముకుందం సురేందర్ రావు నారాయణ రెడ్డి రైతులు తదితరులు పాల్గొన్నారు.

# తల్లిని ఇంట్లోంచి గెంటేసిన కొడుకు

**-ఆశ్రయమిచ్చిన సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్**

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:
వెలుగటూర్ మండలం స్తంభంపల్లి గ్రామానికి చెందిన లవంగ చిన్నమ్మ అనే వృద్ధురాలిని కొడుకు గోవర్ధన్ ఆమె స్వంత ఇంటి నుంచి తిట్టి, కొట్టి గెంటి వేసి చంపుతానని బెదిరించడం తో శనివారం జిల్లా సీనియర్ సిటీజేన్స్ అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ ను ఆశ్రయించింది. ధీంతో ఆ వృద్ధురాలి తరపున హరి ఆశోక్ కుమార్ జగిత్యాల ఆర్డీవో మధుసూదన్ కు ఫిర్యాదు చేస్తూ గత 8 ఫిబ్రవరి 2025 న సీ/667/24 న వయౌ వృద్ధుల సంరక్షణ చట్టం కింద ఆర్డీవో జారీచేసిన ఉత్తర్వులు పాటించని కొడుకు లవంగ గోవర్ధన్ కు సంరక్షణ చట్టం సెక్షన్ 24 ప్రకారం 3 మాసాల జైలు శిక్ష తో పాటు జరిమానా విధించి వృద్ధురాలు లవంగ చిన్నమ్మకు ఆమె ఇంటిలోనే నివసించడానికి, ఆమెకు పోషణ, వైద్యఖర్చులు కొడుకు నుంచి ఇప్పించాలని, వ్యవసాయ పట్టా భూమి సాగు చేసుకునే విషయంలో ఎలాం టి ఇబ్బందులు లేకుండా చూడాలని వినతి పత్రం సమర్పించారు.



ఈ మేరకు తగు చర్యలు తీసుకుంటామని ఆర్డీఓ హామీ ఇచ్చారు. వృద్ధురాలి వెంట సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్, ఉపాధ్యక్షుడు పి.సి.హన్మంత్ రెడ్డి, సంయుక్త కార్యదర్శి దిండిగాల విఠల్, ఆర్గనైజింగ్ కార్యదర్శి కే.సత్యనారాయణ, డివిజన్ అధ్యక్షుడు బి.రాజేశ్వర్ తదితరులున్నారు.

## జగిత్యాల వార్త

# రన్ ఫర్ జీసస్

**-జగిత్యాలలో క్రైస్తవుల ర్యాలీ**


జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త:



గుడ్ ఫ్రైడే, ఈస్టర్ ను పురస్కరించుకొని శనివారం జగిత్యాల పట్టణంలో జగిత్యాల నియోజక వర్గం పాస్టర్స్, ఇవాంజలిస్ట్స్ అసోసియేషన్ ఆద్వర్యంలో రన్ ఫర్ జీసస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. అందులో భాగంగా మిషన్ కాంపౌండ్ లో ఉన్న సిఎస్ఐ చర్చి నుంచి కొత్త బస్టాండ్ వరకు శాంతియుతంగా ర్యాలిని నిర్వహించారు.. ర్యాలీని జగిత్యాల మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్‌జెండా ఊపి ప్రారంభించారు.. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యేసు క్రీస్తు చూపిన శాంతి మార్గంలో నడవలన్నారు.. క్రైస్తవులందరికి ఈస్టర్ శుభాకాంక్షలు తెలియజేశారు..అనంతరం జగిత్యాల నియోజక వర్గం పాస్టర్స్ అసోసియేషన్ బాధ్యులు మాట్లాడుతూ యేసు క్రీస్తు శరీరదరిగా, మానవ రూపం ధరించి ఈ భూలోకంలో కన్యక గర్భం నుంచి పుట్టరాన్నారు. యేసు క్రీస్తు ఈ లోకం వచ్చింది సర్వ మానవాళి పాపం నుంచి విడుదల కోసం వచ్చారన్నారు..అందుకే ఈ లోకంలో ముప్పది మూడున్నర సంవత్సరాలు జీవించి, అనంతరం మృతి పొంది తిరిగి లేచడాన్నారు..మరణాన్ని గెలిచి ఆయన మళ్ళీ రెండవ రాకడలో ఈ లోకానికి తీర్పు తీర్చడానికి వస్తడాన్నారు..ప్రతి పాపం కి విడుదల కోసం యేసు క్రీస్తు తన శరీరాన్ని పాప పరిహారార్ధ బలిగా అర్పించడని వివరించారు..పరలోకానికి(స్వర్గానికి) వెళ్ళాలంటే మార్గం తనే అని బోధించారన్నారు..మనిషిని మనిషిగా చూడటం, మానవత్వం కలిగి జీవించడమే యేసు క్రీస్తు చూపిన మార్గం అని తెలిపారు..క్రైస్తవ్యం మతం కాదు మానవుణ్ణి సృజించిన దేవుణ్ణి తెలుసుకొని, చేరుకునే మార్గం అని వారు వెల్లడించారు.. ఈ కార్యక్రమాల్లో జిల్లాలోని అసోసియేషన్ నాయకులు, పాస్టర్లు, సుమారు 500 మంది క్రైస్తవులు పాల్గొన్నారు.

# కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ మంత్రి

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ జాబితాపూర్ గ్రామానికి చెందిన అంబేద్కర్ యువజన సంఘం మాజీ మండల అధ్యక్షులు నక్క గంగారాం తండ్రి పోచయ్య( కామారెడ్డి) ఇటీవల అనారోగ్యంతో మరణించగా విషయం తెలుసుకున్న మాజీ మంత్రి టి జీవన్ రెడ్డి శనివారం వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు ఆయన వెంట మాజీ సర్పంచ్ నీలం లక్ష్మీ ్మ నరసయ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు మారిశెట్టి సతీష్ జంగిలి తిరుపతి యాగండ్ల మల్లేష్, పరమల్ల మల్లేష్, దికొండ ప్రేమ్ నాథ్ నక్క జలంధర్ సట్టా నరసయ్య బొమ్మగంటి లక్ష్మీ ్మనారాయణ అరిగేలా విజయ్ నరేందర్ తదితరులు ఉన్నారు

# నలంద డిగ్రీ కళాశాలలో ఘనంగా బిఎస్సీ విద్యార్థుల గ్రాడ్యుయేషన్ డే వేడుకలు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లా కేంద్రం లోని నలంద డిగ్రీ కళాశాలలో బీఎస్సీ పూర్తి చేసుకోబోతున్న విద్యార్థులు శనివారం ఘనంగా ఫేర్వెల్ డే, గ్రాడ్యుయేషన్ డే వేడుకలు నిర్వహించారు.. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండంట్ శ్రీపాద నరేష్ మాట్లాడుతూ డిగ్రీ పూర్తి చేసుకోబోతున్న విద్యార్థులను అభినందిస్తూ ఇప్పుడు మీరు సాధించబోయే డిగ్రీ తో ఐఏఎస్ ఐపీఎస్ లాంటి పరీక్షలు రాయడానికి అర్హత సాధించారని ఈ అర్హత తో భవిష్యత్తు లో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని కోరుతూ టాస్క్ ద్వారా విప్రో కంపెనీ లో ఉద్యోగాలు సాధించిన మరియు యూనివర్సిటీ ర్యాంకులు సాధించిన విద్యార్థులకు జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమం లో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# రైతులకు పంట నష్ట పరిహారం అందించాలి

**ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్**

**ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త:**



అకాల వర్షంతో పంట నష్టం వాటిల్లిందని వెంటనే రైతులకు నష్టపరిహారం అందించాలని కోరుట్ల నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అన్నారు. ఇబ్రహీంపట్నం, ఎర్దండి, కోజన్ కొత్తూర్, గ్రామాల్లో వడగండ్ల వానతో ఈదురు గాలులతో కూడిన వర్షానికి పంట నష్టం జరిగిన పొలాలను శనివారం ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ పంట నష్టపోయిన రైతులకు ఎకరానికి 25 వేల రూపాయల ఆర్థిక సహాయం చేసి రైతన్నలను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. నియోజకవర్గంలో వడగండ్ల వానకు తీవ్ర పంట నష్టం జరిగిందని, రైతులు చాలా ఆందోళన చెందుతున్నారని, ఇప్పటికి రైతులకు రైతు భరోసా రాలేదు, రుణమాఫీ కాలేదు కాబట్టి కనీసం నష్ట పరిహారమైన ఇచ్చి రైతన్నను ఆదుకోవాలని విజ్ఞప్తి చేసారు. జరిగిన నష్టాన్ని వ్యవసాయ శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ రఘునందన్ కు ఫోన్లో వివరించి రైతులను ఆదుకోవాలని కోరారు. పంట నష్ట వివరాలను సర్వే చేసి వెంటనే ఉన్నతాధికారులకు పంపాలని మండల వ్యవసాయ అధికారులకు విజ్ఞప్తి చేసారు. పంటల భీమా హామీ ఇచ్చి, బడ్జెట్ లో నిధులు కేటాయించి పంటల బీమా చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు తీవ్ర అన్యాయం చేసిందని, ప్రభుత్వ నిరక్ష్యాన్లికి ఇది నిదర్శనమని అన్నారు. రైతులకు రైతుబంధు పడలేదు, రుణమాఫీ కాలేదు పైగా వడగండ్ల వానకు పంట నష్టపోయిందని తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు కాబట్టి, రైతులకు ప్రభుత్వం అండగా ఉండాలని ప్రభుత్వాన్ని కోరారు. రైతులు నష్ట పోకుండ పోరాడుతునని రైతులు ధైర్యంగా ఉండాలని వారికీ భరోసానిచ్చారు. ఆయన వెంట మాజీ వైస్ ఎంపీపీ నోముల లక్ష్మారెడ్డి, సింగిల్ విండో చైర్మన్ బద్దం గోపి, జాజాల జగన్ రావు, నేమూరి సత్యనారాయణ, ఎలాల దశరథ్ రెడ్డి తదితరులు ఉన్నారు.

**పంటలను పరిశీలించిన కూన గోవర్ధన్**

ఇబ్రహీంపట్నం మండలం ఎర్దండి గ్రామంలో అకాల వర్షాలతో దెబ్బతిన్న పంటలను శనివారం మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ పరిశీలించి రైతులను వివరాలను అడిగి తెలుసుకున్నారు. అలాగే గ్రామంలోని వడ్డెర కాలనీలో గాలి బీభత్సానికి ఇండ్ల పైకప్పులు ఎగిరిపోవడంతో వారిని పరామర్శించి ఇందిరమ్మ ఇండ్ల మంజూరుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అకాల వర్షాలతో మామిడి, వరి ధాన్యం, సజ్జ, మొక్కజొన్న, నువ్వ పంటలు దెబ్బతిని, లక్షలాది రూపాయల నష్టం కలిగినది అని అన్నారు. ఆయనతో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు నల్లూరి సాగర్, మెట్ పల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఖుతుబ్ పాషా, కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అందె మారుతీ, జిల్లా యూత్ కాంగ్రెస్ యూత్ మీడియా కోఆర్డినేటర్ కూన రాకేష్, రమేష్, రెబ్బాస్ మల్లేష్, నీరేటి రవి, బైండ్ల శ్రీకాంత్, పరుశరామ్, వెంకటేష్, కనుక దినేష్, కోరే రాజ్ కుమార్, నల్లపోతురాజు శ్రీకాంత్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# భూభారతి చట్టం క్షేత్రస్థాయి అమలు కు అధికారులు సన్నద్ధం కావాలి

**కొమిరెడ్డి కరంచంద్**

**మెట్‌పల్లి అర్బన్ ప్రభాతవార్త:**



గత బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ధరణి పోర్టల్.. ప్రజలు, రైతులకు శాపంగా పరిణమిం చిందని, అప్పటి ప్రభుత్వ లోప భూయిష్టమైన విధానాలతో రైతులు కొత్త పాసు బుక్కులు పొందలేక.. పాసుబుక్కులు ఉన్న రైతులు రిజిస్ట్రేషన్లకు నోచుకోలేక అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని టీపీసీసీ సీనియర్ నాయకులు కొమిరెడ్డి కరంచంద్ ఆరోపించారు. ఈ మేరకు ఆయన శనివారం చరవాణి ద్వారా మెట్పల్లిలోని స్థానిక విలేకరులతో మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూభారతితో కొత్త శకం మొదలైందని, సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవతో తెలంగాణ యావత్ రైతాంగానికి ప్రధాన సమస్యగా మారిన ధరణి పోర్టల్ ను రద్దుచేసి, భూభారతి చట్టం అమల్లోకి తేవడం పై హర్షం వ్యక్తం చేస్తూ సీఎం రేవంత్ రెడ్డికి, ఇందుకు కృషి చేసిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. భూభారతి చట్టం అమలుపై జిల్లా అధికార యంత్రాంగం.. స్థానిక సంబంధిత అధికారుల తో రివ్యూ కార్యక్రమాలు నిర్వహిస్తూ అవగాహన పెంచాలని, అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని మండల కేంద్రాలలో స్థానిక ప్రజా ప్రతినిధులు.. రైతులు, ప్రజలతో కలసి సంయుక్తంగా వీలైనన్ని సమీకృత సమావేశాలు నిర్వహించడం ద్వారా ప్రజలలో విస్తృతంగా ప్రచారం కల్పించాలని కోరారు. భూభారతి చట్టంపై సంబంధిత రెవెన్యూ అధికారులు సంపూర్ణ అవగాహన కలిగి ఉన్నప్పుడే ఆయా చట్టం యొక్క గెజిట్ రూల్స్ ను ప్రజలకు వివరించడానికి ఆస్కారం ఉంటుందని పేర్కొన్నారు.

# అకాల వర్షాలతో పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

**బిజెపి మండల అధ్యక్షులు రాజు పాల్ రెడ్డి**

**మెట్ పల్లి, ప్రభాతవార్త:**

మండలంలో అనేక గ్రామాలలో శుక్రవారం ఈదురు గాలులతో కూడిన భారీ వ్నర్ష కురవడంతో, వాన బీభత్సం వలన చేతికి వచ్చిన వరి, నువ్వు, సజ్జ, మొక్కజొన్న పంటలు నేలకొరిగాయని, మామిడి కాయలు మొత్తం రాలిపోయాయి ,భారీ ఈదురు గాలుల మూలంగా ధాన్యం కుప్పలపై ఉన్న తాటి పాత్రలు చెల్లాచెదురు అవడం వల్ల కల్లాల్లో ఉన్న వరి ధాన్యం తడిసి ముద్దయింది , ప్రభుత్వం తక్షణం స్పందించి పంట నష్ట పోయిన రైతులందరికీ ప్రభుత్వం నష్ట పరిహారం చెల్లించి రైతులని ఆదుకోవాలనీ బీజేపీ మండల అధ్యక్షుడు కొమ్ముల రాజపాల్ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం తడిసిన ధాన్యాన్ని భేషరతుగా కొనుగోలు చేయాలని, ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకాన్ని తెలంగాణ రాష్ట్రంలో అమలుపరచాలని డిమాండ్ చేశారు. ఈ



కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చ మండల అధ్యక్షులు మారు జనార్ధన్, జంగిటి శ్రీధర్, పీసు రాజేందర్, డబ్బ రమేష్, ఏషాల శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

**కోరుట్ల, ప్రభాతవార్త:**

కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శనివారం పి ఏ సి ఎస్ ఛైర్మెన్ ఎలిశెట్టి భూంరెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి తో కలిసి ప్రారంభించిన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రైతు సంక్షేమ ప్రభుత్వమని గత ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రైతు రుణమాఫీ సన్న వడ్లకు 500 రూపాయలు బోనస్ ఇవ్వడం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు పేద ప్రజల అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా కృషి చేస్తుందన్నారు. గత ప్రభుత్వం వరి వేస్తే ఉరి అని చెప్పిన నేతలు ఇప్పుడు వరి ధాన్యం కొనుగోలు పై ఏ విధంగా మాట్లాడుతున్నారని ప్రశ్నించారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేపట్టాలని సూచించారు. అకాల వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రతి సెంటర్లో టాల్పరీన్ కవర్లను అందుబాటులో ఉంచాలని సూచించారు. ఈకార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్, బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు గడ్డం వెంకటేష్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆకుల లింగారెడ్డి, నాయకులు పుప్పాల ప్రభాకర్, ముత్యాల గంగాధర్, రాజోజి భూమయ్య బూరుగు రామస్వామి గౌడ్, అంకం ప్రకాష్, వోలేపు రాజేష్, గడ్డం గంగరాజం, పాతర్ల సత్యం, మహంకాళి రాజన్న, పిట్టల నరేష్, గ డే ల విజయ్, గూడ స్వామి, కుర్మా రాజారెడ్డి, అల్లం రాజమోళి, రాములు, సోగ్రాభి, మ్యాకల నర్సయ్య, ఎంబేరి సత్యనారాయణ, తుపాకుల బాజన్న, సదుల వెంకటస్వామి, కరుణాకర్, అయిండ్ల గణేష్, జీకురి కిషోర్, నజ్జు, దశరథం, సోహైల్, చిట్యాల లక్ష్మీనారాయణ, కాంగ్రెస్ పార్టీ లీడర్ హోదాల నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు

# మెట్‌పల్లి వార్త



## ఆరోగ్యకరమైన జీవనశైలికి పోషకాహారం ముఖ్యం

**మండల అధ్యక్షురాలు అల్లాడి శ్యామల**

**మల్లాపూర్ ప్రభాతవార్త:**



మహిళలు ,బాలింతలు, పిల్లలు ఆరోగ్యకరమైన జీవన శైలికి పోషకాహారం చాలా ఉపయోగకరమైనదని అంగన్వాడి మండల అధ్యక్షురాలు అల్లాడి శ్యామల అన్నారు. పోషణ్ పక్వాడ కార్యక్రమంలో భాగంగా మండలంలోని మొగిలిపేట గ్రామంలో అంగన్వాడి సెంటర్ ఆధ్వర్యంలో శనివారం పోషకాహారం ప్రాముఖ్యత చిరుధాన్యాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని గర్భిణి స్త్రీలకు సీమంతం కార్యక్రమం నిర్వహించారు. అనంతరం బరువు తక్కువ పిల్లలకు బాలామృతం ప్లస్సు గురించి తల్లులకు కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది. బాలామృతం ప్లస్ కొలతలు వివరించి పేరైటీ తోటల ప్రాముఖ్యత పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత, స్థానికంగా దొరికే పండ్లు, కూరగాయలు, ఆకుకూరలు, ఎక్కువ మోతాదులో తీసుకోవాలని గర్బిని బాలింతలకు అంగన్వాడి అంగన్వాడి ఉపాధ్యాయురాలు వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి ఉపాధ్యాయురాలు మదీనా, రజిత ,పుష్ప ,ఆశ కార్యకర్తలు లలిత, ప్రేమలత, విజయలక్ష్మి, నవ్య మహిళలు తల్లులు పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోండి

**మార్కెట్ కమిటీ చైర్మన్ పుష్పలత**

**మల్లాపూర్ ప్రభాతవార్త:**



మల్లాపూర్ మండలం చిట్టాపూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సంఘ అధ్యక్షులు నేరెళ్ల మోహన్ రెడ్డి మరియు మల్లాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ అంతడ్పుల పుష్పలత నర్సయ్య శనివారం శనివారంకలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లోనే అమ్మి మద్దతు ధర పొందగలరని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ పాలకవర్గ సభ్యులు, మరియు సహకార శాఖ మెట్పల్లి అధికారి శ్రీనివాస్ ,ఏఈఓ వంశీ, సంఘ కార్యదర్శి కొత్తపల్లి రవితేజ, సంఘ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## పంట నష్టం బాధితులకు న్యాయం

**కాంగ్రేస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి నర్సింగరావు**

**మెట్ పల్లి, ప్రభాతవార్త:**



నియోజకవర్గంలో అకాల వర్షాలతో పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం న్యాయం చేసి, ఆదుకుంటుందని కాంగ్రేస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు అన్నారు. మండలంలోని చౌలమద్ది గ్రామంలో అకాల వర్షం వలన దెబ్బ తిన్న పంటలను జువ్వాడి నర్సింగరావు శనివారం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రేస్ పట్టణ అధ్యక్షుడు జెట్టి లింగం, నాయకులు ఆకుల లింగారెడ్డి, కొమిరెడ్డి తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

# భూ సమస్యల పరిష్కారానికే భూ భారతి చట్టం

ఇల్లంతకుంట, ప్రభాతవార్త :

భారతి చట్టం ద్వారా ప్రతి భూ సమస్యకు పరిష్కారం ఉంటుందని స్థానిక ఎమ్మెల్యే కవ్వంపెల్లి సత్యనారాయణ, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పేర్కొన్నారు. మండల కేంద్రంలో శనివారం ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ధరణి స్థానంలో కొత్త భూమి హక్కుల రికార్డు భూ భారతిని రాష్ట్ర ప్రభుత్వం అమలులోకి తీసుకు వచ్చిందన్నారు.హక్కుల రికార్డులలో తప్పుల సవరణకు అవకాశం ఉందని సూచించారు.రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ చెయ్యడానికి ముందు భూముల సర్వే ఉంటుందని వివరించారు. పెండింగ్ లో ఉన్న సాదా బైనామా దరఖాస్తుల పరిష్కారం లభిస్తుందని వెల్లడించారు. వారసత్వంగా వచ్చిన భూములకు మ్యుటేషన్ చేసే ముందు నిర్ణీత కాలంలో విచారణ చేస్తారని,భూమి హక్కులు ఎలా సంక్రమించినా మ్యుటేషన్ చేసి రికార్డులలో నమోదు చేస్తారని వివరించారు. మ్యాప్ జియో ట్యాగింగ్ తో పాస్ బుక్కులు జారీ చేస్తామని తెలిపారు. భూ సమస్యల పరిష్కారానికి రెండు అంచెల అప్పీల్ వ్యవస్థ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిందని పేర్కొన్నారు. రిజిస్ట్రేషన్ అనంతరం భూధార్ కార్డుల జారీ చేస్తుందని తెలిపారు. ఇంటి స్థలాలకు, ఆబాది, వ్యవసాయేతర భూములకు హక్కుల రికార్డు ఉంటుందని వివరించారు. మోసపూరితంగా హక్కుల రికార్డులు మార్చి ప్రభుత్వం, భూదాన్, అసైన్డ్, ఎండోమెంట్ లాంటి భూములను పట్టాలు పొందితే రద్దు చేసే అధికారం ఉంటుందని కలెక్టర్ స్పష్టం చేశారు. ధరణి చట్టంలో లోపాలతో రైతులు, ప్రజలు ఏండ్ల తరబడి ఇబ్బందులు పడ్డారని గుర్తు చేశారు. వీటిని పరిష్కరించేందుకు సుదీర్ఘ సమీక్షలు, నిపుణుల సలహాలు, సూచనలతో రాష్ట్ర ప్రభుత్వం భూభారతి చట్టాన్ని తీసుకువచ్చిందని వెల్లడించారు.భూ సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం సరైన ప్రణాళికతో భూ భారతి చట్టాన్ని తీసుకువచ్చిందని తెలిపారు. భూ సమస్యలతో బాధపడే వారంతా చట్టాన్ని సద్వినియోగం చేసుకొని హక్కులు పొందాలని పిలుపునిచ్చారు. రైతులకు ఉచిత న్యాయ సహాయం అందజేస్తారని వివరించారు. గ్రామ రెవిన్యూ రికార్డుల నిర్వహణ ఉంటుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సిరిసిల్ల ఆర్డీవో రాధాబాయి, తహసిల్దార్ ఫారూక్, అధికారులు, సిబ్బంది, రైతులు, ప్రజలు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఎస్సీ కార్పొరేషన్, జిల్లా ఇండస్ట్రియల్ శాఖ లను ప్రక్షాళన చేయాలి

వీర్నపల్లి ప్రభాత వార్త :



ఎన్నో ఏళ్లుగా ఎస్సీ కార్పొరేషన్ లో,జిల్లా ఇండస్ట్రియల్ శాఖ లలో జరుగుతున్న అవినీతి ఒక్కొక్కటిగా బయటికి వస్తున్నాయని బి ఎస్పీ మండల అధ్యక్షులు శనివారం రోజు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు గతంలో జిల్లా ఇండస్ట్రియల్ అధికారి కూడా అనిషాకు దొరికిన దాఖలాలు ఉన్నాయని అన్నారు. ఈ దళారి వ్యవస్థ వల్ల అసలైన, అర్హులైన లబ్ధిదారులకు అన్యాయం జరగటమే కాకుండా వారికి డబ్బులు ఇచ్చి మోసపోతున్నారని వాపోయారు. పేరుకే ఎస్సీ ల కోసమని చెపుతున్న ప్రభుత్వాలు భారీగా నిధులు కేటాయిస్తున్నామని ప్రగల్భాలు పలుకుతూన్న తీరుకు ప్రస్తుత ప్రభుత్వమైన చరమ గీతం పాడాలని కోరారు. దాదాపు 202021 వ ఆర్థిక సంవత్సరం నుంచి ఇప్పటి వరకు గత ప్రభుత్వంలో జరిగిన అవినీతి మీద విచారణ జరిపి బాధ్యులపై క్రిమినల్ కేసులు పెట్టలని డిమాండ్ చేశారు. ఎస్సీ లకు కేటాయించిన నిధులు ఎటువైపు దారి మళ్లించారో తెలుపాలని ప్రభుత్వాన్ని కోరారు. ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకంలోనైన పారదర్శకంగా వ్యవహరించి అర్హులైన వారికే ఋణాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. ఉద్యోగ ప్రకటనల మాదిరిగా ప్రతి సంవత్సరం ఇచ్చిన వారి జాబితాను ప్రజలకు తెలిసే విధంగా పెట్టాలన్నారు. ఒకవేళ అర్హత లేకపోతే ఎందుకు ఋణం మంజూరు కాలేదో కారణాలతో లబ్దిదారునికి వివరణ ఇవ్వాలని కోరారు. ఇప్పటికైనా జిల్లా ప్రభుత్వ యంత్రాంగం ప్రత్యేక చొరవ తీసుకొని ప్రక్షాళన చేయాలని కోరారు.

## గోదామును పరిశీలించిన జిల్లా గ్రామీణభివృద్ధి అధికారి

ఇల్లంతకుంట, ప్రభాత వార్త :

రహీంఖాన్ పేటలో ఉన్న గోదామును జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శేషాద్రి శనివారం పరిశీలించారు. కొనుగోలు కేంద్రాల నుండి రహీంఖాన్ పేట గోదాంకు వస్తున్న వరి ధాన్యం లారీల అన్లోడ్ ప్రక్రియ గూర్చి అడిగి తెలుసుకున్నారు.లారీలు వేగవంతంగా అన్లోడ్ చేసే విధంగా చూడాలని సంబంధిత అధికారులకు సూచించారు. దీనివల్ల కొనుగోలు సజావుగా జరగడానికి మరియు ఎప్పటికప్పుడు ధాన్యం గోదాంకు తరలిస్తూ ధాన్యం రవాణాకి ఇబ్బందులు తలెత్తకుండా ఉంటుందని తెలిపారు.ఆయన వెంట ఇన్చార్జ్ డిపిఎం శ్రీనివాస్, ఏపీఎం వాణిశ్రీ ఉన్నారు.

## రైతు మహోత్సవంను విజయవంతం చేయాలి

వీర్నపల్లి ప్రభాత వార్త :

ఈనెల 21 తేది సోమవారం నుండి 23 తేది బుధవారం రోజు వరకు నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని స్థానిక జి జి కాలేజ్ గ్రౌండ్ లో తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు ప్రారంభిస్తున్న రైతు మహోత్సవనికి తెలంగాణ రాష్ట్రంతో పాటు ఇతర రాష్ట్రాల రైతులు పాల్గొంటున్న సందర్భంగా మన మండలం నుండి మూడు రోజులు జరిగే వర్కుషాప్లో వ్యవసాయ ప్రదర్శనలో ప్రదర్శించే వ్యవసాయ ఉత్పత్తులను అదునాతన పనిముట్లను, వ్యవసాయ అనుబంధ రంగాల ఉత్పత్తులను అనుబంధ విభాగాలను,150 ప్రయివేట్ కంపెనీల స్టాల్స్ ను వీక్షి ంచుటకు ఇట్టి రైతు మహోత్సవం నాకు మండలం నుండి అధిక సంఖ్యలో రైతులు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళ సంఘాలు ప్రజలు పాల్గొని వ్యవసాయ రైతు మహోత్సవం సభను ను విజయవంతం చేయాలనీ మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ లెంకల లక్ష్మన్

## ముగిసిన మైనార్టీ ఇ బి సి రాజీవ్ యువవికాసం ఇంటర్వ్యూలు

,వీర్నపల్లి ప్రభాత వార్త:



రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిరుద్యోగ యువతకోసం ప్రవేశపెట్టిన రాజీవ్ యువవికాసం పథకంలో భాగంగా శనివారం రోజు మండల ఎంపిడిఓ కార్యాలయంలో మైనార్టీ, ఇ బి సి కేటగిరి కి చెందిన దరఖాస్తు దారులకు వారు ఇ పథకంలో చేపట్టే పథకాలకు సంబందించిన సర్టిఫికెట్ల పరిశీలన చేసి లబ్ధిదారులతో ముఖాముఖీ ఇంటర్వ్యూలు ఎంపిడిఓ అబ్దుల్ వాజీద్, ఎమ్మార్వో ముక్తర్ పాషా,ఏ పి ఎం కే నర్సయ్య గొల్లపల్లి యూనియన్ బ్యాంక్ అధికారులు ఎల్ డి ఎం మల్లికార్జున్, బ్రాంచ్ మేనేజర్ విజయ్ లతో కలిసి దరఖాస్తు దారులతో ఇంటర్వ్యూలు నిర్వహించడం జరిగింది

## సబ్సిడీ లోను ఇప్పిస్తానని మోసం చేసిన వ్యక్తి రిమాండ్

ఇల్లంతకుంట, ప్రభాతవార్త

ఎస్సీ కార్పొరేషన్ ద్వారా సబ్సిడీ లోను మంజూరి చేయిస్తానని మోసం చేసిన వ్యక్తిని శనివారం రిమాండ్ చేసినట్లు స్థానిక ఎస్ ఐ శ్రీకాంత్ గౌడ్ పేర్కొన్నారు.పెద్దలింగాపూర్ గ్రామానికి చెందిన జాతీయ పార్టీ నాయకుడైన అమ్ముల అశోక్ 2021 లో వల్లంపట్ల గ్రామానికి చెందిన పెంటల మల్లయ్యను ఆశ్రయించాడు. మల్లయ్య స్నేహితుడు ఎస్సీ వ్యక్తి ఐన పర్శరామ్ పేరు మీద ట్రాక్టర్ లోను మంజూరి చేయిస్తానని ఖర్చుల కింద 50 వేల రూపాయలు తీసుకున్నాడని పేర్కొన్నారు. రెండు నెలల అనంతరం అమ్ముల అశోక్ సబ్సిడీ మంజూరు అయినట్టు నకిలీ ప్రొసీడింగ్ కాపీ ఇచ్చాడన్నారు. అంతే కాకుండా వంతడుపుల గ్రామానికి చెందిన బోయిని పరుశరామ్ అను అతనికి కూడా ఎస్సీ కార్పొరేషన్ ద్వారా లోన్ సబ్సిడీ ఇప్పిస్తాను అని 50 వేలు తీసుకొని నకిలీ ప్రొసీడింగ్ కాపీ ఇచ్చినట్లు సమాచారం. తీరా ప్రొసీడింగ్స్ కాపీలు నకిలీ అని తేలడముతో బాధితులు అశోక్ దగ్గరికి వెళ్లి ఇచ్చిన డబ్బులు అడుగగా బుకాయించినట్లు తెలిపారు. పెంటల మల్లయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి రిమాండ్ చెయ్యడం జరిగిందని ఎస్ ఐ తెలిపారు. మోసాలు చేసే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.



# సిరిసిల్ల వార్త

## అకాల వర్షాల వల్ల భారీగా నష్టపోయిన రైతులు

ముస్తాబాద్,ప్రభాతవార్త :



పలు గ్రామాల్లో శుక్రవారం ఎదురుగాళ్లతో కూడిన వడగండ్ల వాన బీభత్సం సృష్టించింది. ఈదురు గాలులతో కురిసిన వానకు వరి పంట నేలరాలింది. మామిడి తోటల్లో కాయలు పూర్తిగా రాలిపోవడంతో తీవ్ర నష్టం వాటిల్లింది. అలాగే పలుచోట్ల పంటలు దెబ్బతిన్నాయి. మండల కేంద్రంలోని మొఱ్ఱయిపల్లి నుండి మద్దికుంట శివారు మధ్య ప్రాంతాల్లో ఉన్న బత్తుల రాజ్యం వ్యవసాయ క్షేత్రంలోని రెండు ఎకరాల పొలం మరియు 120 మామిడి చెట్లకు గాను 60 చెట్లు వేర్లతో సహా మామిడి పండ్లు నేల పాలయ్యాయి, కౌలు రైతు దొనుకుల కొండయ్య 5 ఎకరాల వరి పంట, కౌలు రైతు బద్ధిపడిగే రవి 5 ఎకరాల వరి పంట నేలకు ర్యాలీ నష్టం వాటిలింది. గుండం సత్యనారాయణ కోళ్ల ఫారం రేకుల షెడ్డు పూర్తిగా ధ్వసం అయింది. ఎకరాల కొద్ది సాగు చేసి చేతికొచ్చిన పంట నేలపాలు అయిందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.అకాల వర్షానికి పంట పాడైనందున ప్రభుత్వం ఆదుకోవాలన్నారు.

## కలెక్టర్ కు పదవి విరమణ పొందిన అంగన్ వాడీల వినతి

ఇల్లంతకుంట, ప్రభాతవార్త

మండలములో గత సంవత్సరం క్రితం పదవీ విరమణ పొందిన అంగన్ వాడి ఉపాధ్యాయులు శనివారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా కు వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రకటించినట్లు ఉపాధ్యాయులకు 2లక్షలు, ఆయాలకు ఒక లక్ష రూపాయలను వెంటనే విడుదల చేయాలనీ వినతిలో కోరారు. ప్రభుత్వం జీవో విడుదల చేసి నిధుల విడుదలకు పూనుకోవాలని కోరారు. గత ప్రభుత్వాలు అంగన్ వాడి ఉపాధ్యాయులతో వెట్టి చాకిరీ చేయించి, ఎలాంటి సదుపాయాలు కల్పించలేదని విమర్శించారు. చాలీ చాలని గౌరవ వేతనముతో విధులు నిర్వర్తించి కుటుంబాన్ని పోషించుకున్నామని ఆవేదన వ్యక్తం చేశారు.పెండింగ్ లో ఉన్న బకాయిలు వెంటనే చెల్లించి పెన్షన్ సౌకర్యం కల్పించాలని పదవీ విరమణ పొందిన అంగన్ వాడి ఉపాధ్యాయులు కోరారు.

## గొల్లపల్లిలో పోషణ పక్వాడా

ఇల్లంతకుంట, ప్రభాతవార్త :

గొల్లపల్లి అంగన్వాడీ కేంద్రములో గర్భిణీ స్త్రీలకు శ్రీమంతాలు ఆరు నెలలు నిండిన పిల్లలకు శనివారం అన్నప్రాసన కార్యక్రమం ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి సూపర్ వైజర్ చంద్రకళ ముఖ్య అతిథులుగా హాజయ్యారు. ఆమె మాట్లాడుతూ బాలింతలు, పిల్లలు సరైన పోషకాహారం తీసుకోవాలన్నారు. సీజన్లో దొరికే అన్ని రకాల పండ్లు కూరగాయలు మరియు పప్పులు, తృణ ధాన్యాలు తీసుకోవాలన్నారు. వేసవికాలంలో నీరు ఎక్కువగా తీసుకోవాలని, బయట దొరికే జంక్ ఫుడ్ మరియు శీతల పానీయాలు తీసుకోకూడదన్నారు. కొబ్బరి నీళ్లు, చెరుకు రసం దాహం తీరడానికి ఉపయోగపడతాయన్నారు. అంగన్ వాడి కేంద్రములో ఇచ్చే బాలామృతం, కోడి గుడ్డు తప్పకుండా తీసుకోవాలని కోరారు.గర్భిణీ స్త్రీలు, బాలింతలు ప్రతి రోజు అంగన్వాడీ కి వచ్చి భోజనం స్వీకరించాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలోఅంగన్ వాడి ఉపాధ్యాయులు వాణి, సుగుణ, ఏఎన్ఎం దేవకి, స్వరూప, సంధ్య, ఆశావర్కర్ సొల్లు శాంత , శిరీష, గర్భిణీ స్త్రీ లు, బాలింతలు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలి

### -- మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్

*బోయినిపల్లి, ప్రభాత వార్త:*

ఈ నెల 27న ఎల్కతుర్తిలో జరుగనున్న బిఆర్ఎస్ రజతోత్సవ సభకు జనాన్ని తరలించేందుకు నాయకులు అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవి శంకర్ కోరారు. శనివారం బోయినిపల్లి మండల ముఖ్య నాయకులతో మండల పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సన్నాహక సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.... సభకు జనాన్ని తరలించేందుకు వాహనాలను అందుబాటులో సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. తెలంగాణ సాధనే ధ్యేయంగా ఆవిర్భవించిన బిఆర్ఎస్ పార్టీ 25 సంవత్సరాలు పూర్తి చేసుకుందని, ఈ సందర్భంగా తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో జరిగే సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. పదేళ్ల కేసీఆర్ పాలనలో రాష్ట్రం సుభిక్షంగా ఉండగా నేడు రేవంత్ పాలనలో దుర్భిక్షం తాండవిస్తుందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో బోయినిపల్లి మండల బిఆర్ఎస్ మాజీ ప్రజా ప్రతినిధులు, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## మే డే కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

*బోయినిపల్లి, ప్రభాత వార్త:*

బోయినిపల్లి మండలం రత్నంపేట గ్రామంలో పత్రిక సమావేశం సందర్భంగా మే ఒకటో తేదీన జరుపుకునే మేడే దినోత్సవం మండల కేంద్రంలో కష్టజీవుల ఎర్రజెండాను ఎగరవేయడం జరుగుతుందని, కాబట్టి ఆ రోజు మండలంలో ఉన్న గ్రామాల అన్ని రంగాల కార్మికులు హమాలీ, భవన నిర్మాణ కార్మికులు, మహిళా బీడీ కార్మికులు, గ్రామపంచాయతీ కార్మికులు, సన్న కారు, చిన్న కారు రైతులు, ఉపాధి హామీ కూలీలు, ఆశా వర్కర్లు, మధ్యాహ్న భోజన కార్మికులు తదితర రంగాల కష్టజీవులు అందరూ ఈ కార్యక్రమానికి పాల్గొని విజయవంతం చేయాలని మండల సిఐటియు కన్వీనర్ గురజాల శ్రీధర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రత్నంపేట గ్రామ హమాలీ కార్మికులు గడ్డి మహిపాల్, గడ్డి శ్రీధర్, చిలువేని రాజు, హరి కిషన్, గడ్డి అనిల్, ర్యాగాల కనకయ్య, ర్యాగాల లచ్చయ్య, కుంభం రవి తదితరులు పాల్గొన్నారు.



## స్వచ్ఛ ఎగ్జిబిషన్ లో కృష్ణవేణికి ప్రథమ బహుమతి

*హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:*

హుజురాబాద్ మున్సిపాలిటి ఆధ్వర్యంలో శనివారం హుజురాబాద్ పట్టణంలోని సాయి రూప గార్డెన్ లో జరిగిన స్వచ్ఛ ఎగ్జిబిషన్ లో హుజురాబాద్ పట్టణానికి చెందిన కృష్ణవేణి హైస్కూల్ విద్యార్థులు తయారు చేసిన ఎగ్జిబిట్ కు ప్రథమ బహుమతి లభించింది. ఈ ఎగ్జిబిషన్ లో తడి చెత్త, పొడి చెత్త సేకరణ, పర్యావరణ పరిరక్షణ పై సుమారు 150 పైగా ఎగ్జిబిట్లు విద్యార్థులు ప్రదర్శించారు. ద్వితీయ బహుమతి ఎంజెపి పాఠశాల సైదాపూర్ విద్యార్థులకు, తృతీయ బహుమతి జెడ్పిపిఎస్ పెద్ద పాపయ్యపల్లి, నాలుగవ బహుమతి శ్రీ కాకతీయ హైస్కూల్ విద్యార్థులకు, ఐదవ బహుమతి జెడ్పిపిఎస్ బాలికల పాఠశాల విద్యార్థినీలకు, ఆరవ బహుమతి హుజురాబాద్ విజ్ఞాన్ నెక్స్ జెన్ పాఠశాల విద్యార్థులకు, ఏడవ బహుమతి మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల హుజురాబాద్ విద్యార్థులకు లభించిందని మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య తెలిపారు. పారిశుద్ధ్య విధులలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ఆర్. లక్ష్మి, బొరగాల రేణుక, మోరె అంజయ్య, కె. కుమార్, పారిశుద్ధ్య కార్మికులను సన్మానించినట్లు ఆయన తెలిపారు.



## రైతులకు అదనపు రుణాలు అవసరం

*జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:*

రైతులకు అదనపు రుణాలు అవసరమని రైతు రక్షణ సమితి జిల్లా అధ్యక్షులు హింగె భాస్కర్ అన్నారు. శనివారం హుజురాబాద్ కోర్టు ఆవరణలో మండల న్యాయ సేవ కమిటి ఆధ్వర్యంలో రైతు రక్షణ సమితి వ్యవసాయ అధికారులు అవగాహన సమావేశం జరిగింది. ఈ సమావేశంలో రైతులకు పంట రుణాలకు ఆధారంగా దీర్ఘకాలిక రుణాలు అవసరం ఉన్న నేపథ్యంలో వారి పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని తెలంగాణ హైకోర్టు లో తెలంగాణ రైతు రక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు పాకాల శ్రీహరి రావు ప్రజా ప్రయోజన వాజ్యం వేశారు. దానికి సంబంధించి మండల న్యాయ సేవ కమిటి, హుజురాబాద్ కోర్టు ఆవరణలో సమావేశం నిర్వహించడం జరిగింది. మండల న్యాయ సేవ కమిటి, చైర్మన్ పిబి కిరణ్ కుమార్ మాట్లాడుతూ బ్యాంకుల నుంచి పంట రుణాలకు ఆధారంగా దీర్ఘకాలిక రుణాలు అవసరం ఉన్నటువంటి రైతులు రుణ దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. అర్హులైన రైతులందరూ ప్రైవేటు సంస్థల్లో అప్పులు తీర్చుకోవడానికి రుణాలు మంజూరు చేయడానికి బ్యాంకర్లు సైతం ఒప్పుకున్నారని తెలిపారు. తెలంగాణ రైతు రక్షణ సమితి జిల్లా అధ్యక్షులు హింగే భాస్కర్ ప్రైవేటు అప్పుల బాధతో ఉన్న రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ ఏడిఏ గుండా సునీత, మానకొండూర్ రేడియే శ్రీధర్, వివిధ బ్యాంకు మేనేజర్లు, వ్యవసాయ అధికారులు, రైతులు పాల్గొన్నారు.




## నేడు యువ కార్మికుల సదస్సు

*గోదావరిఖని, ప్రభాతవార్త.*

సింగరేణి సంస్థ పరిరక్షణ కోసం, కార్మికుల సంక్షేమం కోసం యువ కార్మికులకు అవగాహన కల్పించేందుకు సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి ఆర్జీ 1 ఆధ్వర్యంలో నేడు గోదావరిఖనిలో యువ కార్మికుల సదస్సును ఏర్పాటు చేయడం జరిగిందని యూనియన్ ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్, కేంద్ర కార్యదర్శి కవ్వంపల్లి స్వామి, ఆర్జీ 1 బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం పిలుపునిచ్చారు. శనివారం గోదావరిఖని భాస్కర్ రావు భవన్‌లో జరిగిన ఎఐటియుసి ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ కార్మికుల సంక్షేమం కోసం యువ కార్మికులకు అవగాహన కల్పించేందుకు ఎఐటియుసి ఆర్జీ 1 ఆధ్వర్యంలో సదస్సును ఏర్పాటు చేయడం జరిగిందని, యువ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు.



## బిఆర్ఎస్ బహిరంగ సభ పోస్టర్ ఆవిష్కరణ

*కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:*

ఈ నెల 27వ తారీఖున వరంగల్ లో నిర్వహించబోయే భారత రాష్ట్ర సమితి (బిఆర్ఎస్) రజతోత్సవ బహిరంగ సభ వేడుకలకు సంబంధించిన గోడ ప్రతులను కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ఆవిష్కరించారు..శనివారం నగరంలోని ప్రధాన రహదారి వెంటగల గోడలకు బిఆర్ఎస్ శ్రేణులతో కలిసి పోస్టర్లను ఆయన అతికించారు.



## యశోద హాస్పిటల్ లో ఉచిత వైద్య శిబిరం

*కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:*

యశోద హాస్పిటల్స్ సోమాజిగూడ వారి ఆధ్వర్యంలో శుక్రవారంకరీంనగర్ యశోద మెడికల్ సెంటర్ లో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం విజయవంతమైంది. ఈ వైద్య శిబిరంలో 150 మంది పేషెంట్స్ పాల్గొని న్యూరో సర్జరీ , గ్యాస్ట్రోఎంట్రాలజీ వైద్యాన్ని ఉచితంగా పొందారు. ఈ వైద్య శిబిరంలో డాక్టర్ జయంత్ మూడే, డాక్టర్ అనంత్ (న్యూరో సర్జన్) పాల్గొని రోగుల అందరినీ పరీక్షి ంచి వివిధ రకాల వైద్యాన్ని ఉచితంగా అందించడమే కాకుండా తదుపరి శస్త్ర చికిత్సల కొరకు సలహాలు సూచనలు చేశారు. వైద్య శిబిరంలో యశోద హాస్పిటల్ సోమాజిగూడ వైద్యులు, యశోద కరీంనగర్ సిబ్బంది, నర్సింగ్ సిబ్బంది పాల్గొన్నారు.



## ఈ నెల 30లోపు ఆన్కలెన్‌లో రిజిస్ట్రేషన్ చేయాలి

### జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి వినోద్ కుమార్

*పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.*

202526 సంవత్సరానికి రెప్యూటెడ్ (కార్పొరేట్) జూనియర్ కళాశాల స్కీం క్రింద నమోదు చేసుకొనుటకు జూనియర్ కళాశాలలు ఆన్ లైన్ లో ఈ నెల 30లోపు రిజిస్టర్ చేసుకోవాలని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి వినోద్ కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 202526 విద్యా సంవత్సరమునకు కార్పొరేట్ జూనియర్ కళాశాలల స్కీం క్రింద ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, దివ్యాంగులు, ఈబీసీ విద్యార్థిని, విద్యార్థులకు ప్రైవేట్ జూనియర్ కళాశాలలో అడ్మిషన్లు కల్పించుటకు గాను, పెద్దపల్లి జిల్లాలోని ప్రైవేట్ జూనియర్ కళాశాలల నుండి రెప్యూటెడ్ జూనియర్ కళాశాలలను నూతనంగా ఎంపిక చేయుటకు రెసిడెన్సియల్ వసతి కలిగిన, విద్యా బోధనలో ఉన్నత ప్రమాణాలు కలిగి, కాంపిటెటివ్ పరిక్షలలో ఎక్కువ సంఖ్య ఉత్తీర్ణతా శాతము కల్గినటువంటి జూనియర్ కళాశాలల నుండి దరఖాస్తులు ఆహ్వానించడం జరిగిందన్నారు. ఆసక్తి గల కళాశాలలు తమ కళాశాలల యొక్క 5 సంవత్సరాలకు సంబంధించిన అకాడమిక్ ప్రొఫైల్ తో పాటుగా ఈపాస్ వెబ్ సైట్ ద్వారా తమ కళాశాలల యొక్క ఈపాస్ యూజర్ ఐడి, పాస్ వర్డ్‌తో లాగిన్ అయి ఏప్రిల్ 30లోగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, సదరు కళాశాలలు ఆన్కలెన్‌లో రిజిస్టర్ చేసుకున్న తరువాత తమ దరఖాస్తులకు కళాశాల యొక్క బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ అనుబంధ ధృవీకరణ పత్రం, భవనము, హాస్టల్ వసతి వివరాలు, క్లాసు రూమ్స్ , డార్మిటరీ వివరాలు, అకాడమిక్ రికార్డు, కాంపిటేటివ్ పరీక్షలో సాధించిన ఫలితాల వివరాలు, ఫ్యాకల్టి వివరాలు, కళాశాల యొక్క ల్యాబ్, లైబ్రరీ వివరాలను జతచేసి మే 1 సాయంత్రం 5 గంటలలోగా పెద్దపల్లి సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో ఉన్న షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ కార్యాలయంలో సమర్పించాలని అన్నారు. ఎంపిక కాబడిన కళాశాలలో చదువుచున్న విద్యార్థులకు ట్యూషన్ ఫీజు క్రింద ప్రతి విద్యార్థికి 35 వేల రూపాయలు, ప్రతి విద్యార్థికి పాకెట్ మనీ క్రింద 3 వేల రూపాయలు ప్రతి సంవత్సరం మంజూరు చేయబడుతుందని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి ఆ ప్రకటనలో తెలిపారు.

# జే ఈ ఈ మెయిన్స్ లో ఎస్ ఆర్ విద్యార్థుల టాలెంట్.....

**తిమ్మాపూర్, ప్రభాత వార్త:**

అత్యంత ప్రతిష్టాత్మకమైన జేఈఈ మెయిన్స్ 25 ద్వారా ఎన్ఐటీలో ప్రవేశానికి ఎస్ఆర్ కళాశాలకు చెందిన 12 మంది విద్యార్థులు అర్హత సాధించారని కళాశాలల జోనల్ ఇన్చార్జ్ నేదురు తిరుపతి తెలిపారు.



శనివారం అలుగునూర్ లోని ఎస్సార్ కళాశాల ఆవరణలో ఆయన మీడియా సమావేశం ఏర్పాటు చేసి, మాట్లాడారు. కళాశాలకు చెందిన దాదాపు 185 మందికి పైగా విద్యార్థులు జేఈఈ అడ్వాన్స్ లో విజయ పతాకాన్ని ఎగరవేసినట్లు చెప్పారు. దేశవ్యాప్తంగా 12లక్షల 50వేల మంది విద్యార్థులు పరీక్ష రాయగా, 2లక్షల 20వేల మంది అర్హత సాధించారని తెలిపారు. ఇందులో ఎస్ఆర్ కళాశాలకు చెందిన 600మంది విద్యార్థులు పరీక్ష రాయగా, 185 మందికిపైగా అర్హత సాధించినట్లు హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థులు వై భరణి శంకర్ జాతీయస్థాయిలో 88వ ర్యాంకు, బీ సురేష్ 98వ ర్యాంకు, ఏ కార్తిక్ 584వ ర్యాంకు, లకావత్ మాధవ్ చరన్ 707వ ర్యాంకు, లునావత్ రామ్ చరణ్ 777వ ర్యాంకు, పత్తెం హృషికేష్ 796వ ర్యాంకు సాధించగా వారితోపాటు మరో ఏడుగురు విద్యార్థులు 6వేలలోపు ర్యాంకులు సాధించినట్లు వెల్లడించారు. ఇంతటి విజయాన్ని అందించి, కళాశాలకు జాతీయస్థాయిలో పేరు తీసుకొచ్చిన విద్యార్థులు వారి తల్లిదండ్రులకు విద్యాసంస్థల అధినేత వరదారెడ్డి, డైరెక్టర్లు మధుకర్ రెడ్డి, సంతోష్ రెడ్డి, కరీంనగర్ డీజీఎం వాసుదేవ రెడ్డి, జోనల్ ఇన్చార్జ్ నేదురు తిరుపతి, ప్రిన్సిపాల్స్ ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు.

# కోర విద్యాసంస్థలో గ్రాడ్యుయేషన్ వేడుకలు

**కరీంనగర్ టౌన్, ప్రభాత వార్త:**

కరీంనగర్ పట్టణంలోని కోర పాఠశాలలో యూకేజీ విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా ఎస్వీజేసి విద్యాసంస్థల చైర్మన్ ఊట్కూరు మహిపాల్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు చేసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా చిన్నారులు చేసిన స్వాగతం నృత్యం చూపరులను ఆకట్టుకుంది. అదేవిధంగా యూకేజీ చిన్నారులు. వారి విద్యా సంవత్సరంలో వారి అనుభవాలను వివరిస్తూ చేసిన ప్రసంగం అందరినీ ఆకట్టుకుంది. కార్యక్రమం అనంతరం చిన్నారులకు సర్టిఫికెట్లతోపాటు తరగతి గ్రూపు చిత్రాన్ని వారికి బహుమతిగా అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ లు మాట్లాడుతూ..కోర విద్యాసంస్థలో యూకేజీ చిన్నారులకు గ్రాడ్యుయేట్ డే వేడుకల కార్యక్రమాన్ని నిర్వహించామని తెలిపారు. పాఠశాలలో చేరి, మూడు సంవత్సరాల తర్వాత వారు ఎంతో నేర్చుకున్నారని అన్నారు. ఇలాంటి వేడుకలకు వారే వాక్యతలుగా ఉంటున్నారని, సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని, వారిని తీర్చిదిద్దిన ఎస్ వి జె సి విద్యాసంస్థల ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు అభినందనలు చెప్పారు.. అదేవిధంగా ఇలాంటి కార్యక్రమాలకు సహకరిస్తున్న ప్రతి విద్యార్థి తల్లిదండ్రులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఇలాంటి వేడుకలు ద్వారా పిల్లల్లో సృజనాత్మకత అలవడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో విద్యా సంస్థల చైర్మన్ ఊట్కూరు మహిపాల్ రెడ్డి తోపాటు, విద్యా సంస్థల డైరెక్టర్లు వరప్రసాద్, సింహాచలం హరికృష్ణ, రామ్ రెడ్డి, వంగల సంతోష్ రెడ్డి, సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.



# ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటులో మహిళలకు ప్రాధాన్యం.

## !మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి..

**తిమ్మాపూర్, ప్రభాత వార్త :**

ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటులో మహిళా సంఘాలకు ప్రాధాన్యం ఇస్తున్నామని మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. తిమ్మాపూర్ మండలంలోని అల్గునూరు, మహాత్మానగర్, రామకృష్ణ కాలనీ, తిమ్మాపూర్, ఇందిరానగర్ గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను శనివారం ఆయన ప్రారంభిస్తారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ



అన్ని రంగాల్లో మహిళకు అధిక ప్రాధాన్యం ఇస్తున్న ప్రభుత్వం ఆ క్రమంలోనే వ్యవసాయ రంగానికి సంబంధించి ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటులోనూ మహిళా సంఘాలకు పెద్దపీట వేస్తున్నదన్నారు. మహిళలు కోటీశ్వరులను చేయాలన్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆశయం మేరకు మహిళా సంఘాలకు 50 శాతం మేరకు ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణా బాధ్యతలు అప్పగిస్తున్నామని ఎమ్మెల్యే వివరించారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుధగోని లక్షి ్మనారాయణ గౌడ్, తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి రమేశ్, జిల్లా సహకేంద్ర కేంద్ర బ్యాంక్ డైరెక్టర్ అలువాల కోటి, కాంగ్రెస్ పార్టీ నాయకులు గోపు మల్లారెడ్డి, తుమ్మనపల్లి శ్రీనివాసరావు, కుంట రాజేందర్ రెడ్డి, గంకిడి లక్ష్మారెడ్డి, కొత్త తిరుపతిరెడ్డి, చింతల లక్ష్మారెడ్డి, పోలు రాము, రమేశ్, తమ్మనవేణి రమేశ్ యాదవ్, గుంటి భూమయ్య, నగునూరి శ్రీనివాస్, ఎం.రవి, రెడ్డిగాని రాజు, కాత కొమురయ్య, కొమ్ము శ్రీనివాస్, కంది రవీందర్ రెడ్డి, వీణవంక రవి తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన జర్నలిస్టులకు రాజీవ్ యువ వికాస్ పథకము వర్తింప చేయాలి

## టీయూడబ్ల్యూజే ఐజేయు కార్యవర్గ సభ్యులకు ఎంపీడీవో సన్మానం

**శంకరపట్నం, ప్రభాతవార్త:**

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకం రాజీవ్ యువ వికాస్ పథకంను అర్హులైన జర్నలిస్టులకు ఉపాధి అవకాశాము కల్పించాలని




మండల టీయూడబ్ల్యూజే (ఐజేయు) సంఘం అధ్యక్షుడు జక్కోజు రమేష్ ఆధ్వర్యంలో ఎంపీడీవో కృష్ణ ప్రసాద్ కు సంఘం సభ్యులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ అర్హులైన జర్నలిస్టులకు రాజీవ్ యువ వికాస్ పథకంలో అవకాశం కల్పిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం నూతనంగా ఎన్నికైన టి యు డబ్ల్యూ జే (ఐజేయు) కార్యవర్గ సభ్యులకు ఎంపీడీవో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో సూపరిండెంట్ రాఘవేంద్రరావు టి యు డబ్ల్యూ జే ఐజేయు ఉపాధ్యక్షులు బుర్ర సత్యనారాయణ, గొట్టి అర్జున్ ప్రధాన కార్యదర్శి మాతంగి శ్రీనివాస్ సలహాదారు మేడిశెట్టి భూమయ్య సభ్యులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి పరామర్శ...

**తిమ్మాపూర్, ప్రభాత వార్త:**

తిమ్మాపూర్ మండలం మన్నెంపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఉపసర్పంచ్ పొన్నం అనిల్ గౌడ్, పొన్నం వెంకటేష్ అమ్మమ్మ పొన్నం బాలవ్వ ఇటీవల అనారోగ్యం తో మృతిచెందగా శనివారం మృతుని కుటుంబాన్ని పరామర్శించి చిత్రపటానికి నివాళులు అర్పించి సంతాపం వ్యక్తం చేసిన రావుల రమేశ్ ఆయనతో పాటు నాయకులు మాజీ ఉపసర్పంచ్ బేతి శ్రీనివాస్ రెడ్డి, మార్కొండ భూమయ్య, నార్ల అశోక్, గుంటి వెంకటేష్, కొలిపాక కిరణ్, దరిపల్లి వేణుకుమార్, సుదగోని సదయ్య, గీకురు రమేశ్, కందుకూరి శ్రీనివాస్, కామేర బొందయ్య, అహ్మద్ హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు



# కరీంనగర్ వార్త

# టెట్ అభ్యర్థులకు ఉచిత ఆన్లైన్ యాప్ ఆవిష్కరణ

**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:**

కరీంనగర్ లో డాక్టర్ ప్రసన్న హరికృష్ణ ఆధ్వర్యంలో తెలంగాణలో టెట్ పరీక్ష కోసం స్టేట్ ఫేమ్ ఫ్యాకల్టీ చే రూపొందించిన ఆన్లైన్ క్లాసెస్ కు సంబంధించిన విన్నర్స్ ఆన్లైన్ ఆప్ ను టెట్ అభ్యర్థుల కోసం ఉచితంగా



శనివారం ప్రారంభించడం జరిగింది.... ఈ విన్నర్స్ ఆన్లైన్ ఆప్ రాష్ట్ర స్థాయిలో టీచింగ్ చేసే నిపుణుల చేత క్లాసులు చెప్పించడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ ప్రసన్న హరికృష్ణ మీడియా సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణలో 33 జిల్లాల్లో గల టెట్ అభ్యర్థులు ఈ ఆప్ ద్వారా 80 లక్షల విలువ చేసే క్లాసులు ఉచితంగా విని సద్వినియోగపరచుకోవాలని తెలిపారు. అదేవిధంగా అభ్యర్థుల సందేహాలకు సబ్జెక్టు నిపుణులు ఆన్లైన్లో అందుబాటులో ఉంటారని తెలియజేశారు. ఈ యాప్ ను గూగుల్ ప్లే స్టోర్ నుండి డౌన్లోడ్ చేసుకొని ఎన్నిసార్లయినా, ఎక్కడినుండయినా క్లాసులు వినొచ్చని తెలిపారు .తాను ఎమ్మెల్సీ ఎన్నికలలో ఓడిపోయినప్పటికీ నిరుద్యోగుల కోసం నిరంతరం పోరాడుతానని, నిరుద్యోగులకు అండగా ఉంటానన్నారు.

# అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా మాక్ డ్రిల్

**కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:**

జిల్లా కేంద్రంలోని తెలంగాణ చౌక్ లో జిల్లా అగ్నిమాపక అధికారి ఎం. శ్రీనివాస్ రెడ్డి పర్యవేక్షణలో శనివారం వెట్ డ్రిల్ (మాక్‌డ్రిల్) విజయవంతంగా నిర్వహించారు. 2025 అగ్నిమాపక సేవా వారోత్సవంలో భాగంగా అగ్ని ప్రమాదాల నివారణ, జీవన భద్రతకు సంబంధించిన అవగాహన కరపత్రాలు, పోస్టర్లను పంపిణీ చేశారు. ప్రజల్లో అగ్ని ప్రమాదాల నివారణ, భద్రతపై అవగాహన పెంచేందుకు ఇటువంటి కార్యక్రమాలు కీలకమని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ స్టేషన్ ఫైర్ ఆఫీసర్ రాజ్‌కుమార్, చొప్పదండి స్టేషన్ ఫైర్ ఆఫీసర్ పవన్, మానకొండూరు స్టేషన్ ఫైర్ ఆఫీసర్ భూదయ్య తో పాటు కరీంనగర్, మానకొండూరు అగ్నిమాపక కేంద్రాల నుంచి ఫైర్ వాహనాలు, సిబ్బంది పాల్గొన్నారు.



## పర్యావరణ పరిరక్షణ.. ప్రతి ఒక్కరి బాధ్యత ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:**

సృష్టిలోని పర్యావరణాన్ని ప్రతి ఒక్కరు పరిరక్షించినప్పుడే 84లక్షల జీవరాసులు భూమిపై మనుగుడ కొనసాగిస్తాయని స్వచ్ఛత మనందరి జీవన విధానంలో నిత్యం ఒక భాగం కావాలని, పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, అప్పుడే సహాకారం అవుతుందని హుజురాబాద్ శాసనసభ్యుడు పాడి కౌశిక్‌రెడ్డి అన్నారు. శనివారం హుజురాబాద్‌లో స్థానిక మున్సిపాలిటీ కమీషనర్ కెంసారపు సమ్మయ్య, సిబ్బంది ఆధ్వర్యంలో నిర్వహించిన స్వచ్ఛ్ హుజురాబాద్ ఎక్స్‌బిషన్ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా ఆశేశంగా తరలివచ్చిన ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు, కెవికె శాస్త్రవేత్తలు, మెప్మాలోని సమాఖ్యల సభ్యులు హాజరైయ్యారు. పర్యావరణ పరిరక్షణపై, తడిచెత్త, పొడి చెత్త సేకరణ ఇతర అంశాలపై ఎక్సిబిట్లను మున్సిపాలిటీ సిబ్బంది ప్రదర్శించారు. ఈ ప్రదర్శనను తిలకించిన ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి మున్సిపాలిటీ సిబ్బందిని అభినందించారు. ఈ సందర్బంగా ఆశేశంగా తరలవచ్చిన పట్టణ వాసులను ఉద్దేశించి ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి మాట్లాడుతూ పరిశుభ్రత పట్ల, పర్యావరణ పట్ల ప్రతి ఒక్క వ్యక్తి బాధ్యతగా తమ వంతు కర్తవ్యంగా ప్రతినిత్యం వహించాలని ఎమ్మెల్యే సూచించారు. మన చుట్ట ఉండే మన పరిసర ప్రాంతాలను వివిధ రకాల చెత్తను ఎవరో వచ్చి తీసివేయాలని.. తీస్తారని ఎదురుచూడకుండా స్వచ్ఛందంగా, పరిసరాల పరిశుభ్రంగా ఉండేందుకు బాల్యం నుండే మన పిల్లలకు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు అలవాటు చేయాలని ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి విజ్ఞప్తి చేసారు. పిల్లలకు చిన్ననప్పుడు నీతి కథలు బోదించినట్లుగానే పర్యావరణంపై, పరిశుభ్రతపై పిల్లలకు మంచి పద్దతులు, విధానాలు చెబితే రాబోయే కాలంలో పర్యావరణం పరిరక్షించబడుతుందని ఎమ్మెల్యే అన్నారు. హుజురాబాద్ మున్సిపల్ కమీషనర్ సమ్మయ్య మాట్లాడుతూ చెత్త సేకరణపై పట్టణ పరిధిలో ప్రత్యేక శ్రద్ద వహించి, హుజురాబాద్‌ను స్వచ్ఛ హుజురాబాద్‌గా మార్చాడానికి ప్రతినిత్యం తాను, తన సిబ్బంది కృషి చేస్తున్నామని సమ్మయ్య అన్నారు. ప్రతి వ్యక్తి ఇలాంటి కార్యక్రమాలను స్పూర్తిగా తీసుకుని, తమ ప్రాంతాలలో అమలు చేయాలని సమ్మయ్య అన్నారు. జిల్లా విద్యాశాఖధికారి జనార్ధన్‌రావు మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే పిల్లలకు ఇటు ఇండ్ల వద్ద, అటు పాఠశాలలో పర్యావరణ పరిరక్షణ కల్పించడం ఇలాంటి ఎక్సిబిషన్ ద్వారా విలవుతుందని డిఈవో అన్నారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు స్వచ్ఛత యొక్క ప్రాముఖ్యతను పిల్లలకు వివరిస్తే, ప్రాముఖ్యత ఉంటుందన్నారు. ఒక మంచి పనిని సాదించడానికి ఒక అడుగు అవసరం అని, పర్యావరణాన్ని రక్షించే మహాయజ్ఞంలో హుజురాబాద్ మున్సిపాలిటీ ప్రజలు ఉద్యోగులు ఉద్యమంగా తీసుకున్నామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఎంఏ సాహెద్ హుస్సేన్, మెప్మా పిడి వేణుమాదవ్, ఈసిఈ ఎక్‌పర్ట్ ఫణీ, ఎస్సి కార్పోరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, డిఎంసి శ్రీవాణి, ఎడిఎంసి మల్లీశ్వరి, నాయకులు తోట రాజేంద్రప్రసాద్, మున్సిపల్ తాజా మాజీ చైర్మన్ గందె రాధిక, ఎంఈవో భూపతి శ్రీనివాస్‌లతో పాటు ఇతర ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.




# హుజూరాబాద వార్త

## అదనపు కట్నం కోసం వేధించిన అత్తింటి వారిపై కేసు నమోదు

**జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:**

అదనపు కట్నం తేవాలని వేధించిన అత్తింటి వారిపై కేసు నమోదు చేసినట్లు జమ్మికుంట సిఐ వరంగంటి రవి తెలిపారు. సిఐ తెలిపిన వివరాల ప్రకారం.... జమ్మికుంట మున్సిపాలిటి పరిధిలోని కొత్తపల్లికి చెందిన కన్నమాల స్వర్ణలత కు 2023లో భూపాలపల్లికి చెందిన కన్నమాల సాయిరాం తో వివాహం జరిగిందని, కట్నంగా రూ. 25 లక్షలు, రెండు తులాల బంగారం పెట్టి ఇతర లాంచనాలతో పెళ్లి జరిపించాలని, పెళ్లి జరిగిన రెండు నెలల తర్వాత నుండి తనని అదనపు కట్నం తేవాలంటూ తన భర్త సాయిరాం రోజు తాగి వచ్చి తిడుతూ, కొడుతూ ఉండేవాడని, తన అత్త అయిన కన్నమాల ఆది లక్ష్మి నువ్వు కట్నం తక్కువ తీసుకొచ్చావని మామ అయిన కన్నమాల అనంత రాములు, తన బావ అయినా కన్నమాల రాము, తోటి ఆరాలు అయిన మౌనిక, తన ఆడపడుచు అయిన మేక శరణ్య, అశోక్ అందరూ కలిసి తనని అదనంగా ఐదు లక్షలు కట్నం తేవాలంటూ మానసికంగా, శారీరకంగా హింసిస్తున్నారని దరఖాస్తు ఇవ్వగా కన్నమాల సాయిరాం, కన్నమాల ఆదిలక్ష్మి, కన్నమాల అనంత రాములు, రాము, మౌనిక, మేక శరణ్య, మేక అశోక్ లపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ వరంగంటి రవి తెలిపారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కుల గోల్‌మాల్ లో జమ్మికుంట సప్తగిరి ఆసుపత్రిని సీజ్ చేసిన అధికారులు

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బడగు, బలహీన వర్గాల ప్రజలు అనారోగ్యంతో ఆసుపత్రుల పాలై ఆర్ధికంగా చితికిపోయిన కుటుంబాలను ఆదుకోవడానికి ముఖ్యమంత్రి సహాయ నిధి (సిఎంఆర్ఎఫ్) రూపంలో దరఖాస్తు పెట్టుకున్న వారికి ఆర్ధిక సహకారం అందిస్తుంది. ఈ అవకాశాన్ని ఆసరాగా చేసుకున్న రాష్ట్రంలోని 28 ప్రైవేట్, కార్పొరేట్ ఆసుపత్రులు రోగులకు వైద్యం చేయకుండానే, ఆపరేషన్లు చేయకుండానే నకిలీ కే షీట్లు, నకిలీ బిల్లులు సృష్టించి రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 500 కోట్ల రూపాయలు అవినీతి పాల్పడడంతో ఈ స్కాం 2023-24 లో వెలుగు చూసింది. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో జమ్మికుంట పట్టణంలోని సప్తగిరి ఆసుపత్రిలో జరిగిన సిఎంఆర్ఎఫ్ కుంభకోణాలపై వార్త దిన పత్రిక వరుస కథనాలు రాయడంతో విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సిఐడి అధికారులు పలుమార్లు ఆసుపత్రి పై రైడ్ చేసి తనిఖీలు నిర్వహించారు. అనేక ఆధారాలు, సాక్ష్యాదారాలు దొరకడంతో నిజానిర్ధారణ చేసిన సిఐడి అధికారులు రాష్ట్ర ప్రభుత్వానికి, రాష్ట్ర పబ్లిక్ హెల్త్ డైరెక్టర్ కు ఆధారాలతో నివేదికలు సమర్పించడంతో రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాల మేరకు 4 రోజుల క్రితమే జమ్మికుంట లోని సప్తగిరి ఆసుపత్రి కి జిల్లా వైద్యాధికారులు నోటిసులు జారీ చేసినప్పటికి ఈ విషయాన్ని గోప్యంగా ఉంచారు. శనివారం ఆసుపత్రి యధావిధిగా నడుస్తుండడంతో వైద్యశాఖ అధికారులు ఫిర్యాదులు పోవడంతో హుజురాబాద్ డిప్యూటి డిఎంహెచ్‌వో డాక్టర్ చందు పలువురు అధికారులు ప్రతాప రాజులు ఆసుపత్రి ని ఆకస్మికంగా తనిఖీ చేసి ఆసుపత్రిని సీజ్ చేశారు. ఈ ఆసుపత్రితో పాటు రాష్ట్రంలోని 28 చోట్ల 28 ప్రైవేట్ ఆసుపత్రులను ప్రభుత్వం సీజ్ చేసింది. సప్తగిరి ఆసుపత్రితో పాటు పెద్దపల్లి పట్టణంలోని శ్రీసాయి ఆసుపత్రి అవకతవకలకు పాల్పడంతో ఈ ఆసుపత్రిని ఎత్తివేసి కొత్తగా పేరుమార్చుకున్నారు. సప్తగిరి ఆసుపత్రిలో జరిగిన కోట్లాడి రూపాయల సిఎంఆర్ఎఫ్ చెక్కుల కుంభకోణంలో ఆసుపత్రి యాజమాన్యం నుండి ప్రభుత్వం తిరిగి డబ్బులు రాబట్టడానికి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అధికారులు వెల్లడించారు. కాగా ఈ సంఘటన పట్టణంలో సంచలనం రేపింది.






## సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**వీణవంక, ప్రభాత వార్త:**

వీణవంక మండలం రెడ్డిపల్లి గ్రామానికి చెందిన పూరెళ్ళ రాజు గత కొద్ది నెలల క్రితం అనారోగ్యానికి గురై చికిత్స ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయం కోసం ముఖ్యమంత్రి సహాయ నిధి కోసం ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ ద్వారా



దరఖాస్తు చేసుకోగా రూ. 44 వేలు మంజూరు కాగా శనివారం అదే గ్రామానికి చెందిన గ్రామ కాంగ్రెస్ నేతలు ఉయ్యాల నాగరాజు, ఒడ్డేపల్లి కొమురయ్య, వెంకన్న, తిరుపతి, సదయ్య, అనిల్ రెడ్డి, సంపత్ తో పాటు తదితరులు బాధితునికి అందజేశారు. అదే విధంగా మండలంలోని బొంతుపల్లి గ్రామానికి చెందిన పొన్నాల పోచయ్యకు సిఎంఆర్ఎఫ్ చెక్కు మంజూరీ కాగా అదే గ్రామానికి చెందిన గ్రామశాఖ అధ్యక్షుడు కోమల్ రెడ్డి, గ్రామ సీనియర్ నేత జయపాల్ రెడ్డి లు బాధితునికి అందజేశారు.

## ఉప్పల్ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో వార్షికోత్సవ వేడుకలు

**కమలాపూర్, ప్రభాత వార్త:**

కమలాపూర్ మండలం ఉప్పల్ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో మనబడి పిల్లలు ప్రతిభోత్సవం పేరిట వార్షికోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల వార్షిక ప్రగతి నివేదిక పాఠశాల విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు సబ్జెక్టుల వారిగా వినూత్న కార్యక్రమాలు ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి కాంప్లెక్స్ పరిధిలోని దేశరాజు పల్లి, ఉప్పల్, పిట్టలపల్లి, ప్రైమరీ స్కూల్ విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వాణి మాట్లాడుతూ... విద్యార్థులు బాల్యంలోనే వారి యొక్క ప్రతిభ సామర్థ్యాలను గుర్తించబడాలని, దానికై ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు కృషి చేయాలన్నారు. అలాగే ప్రభుత్వ బడులలోనే గుణాత్మక విద్యా లభిస్తుందని, దానికై తల్లిదండ్రులు సహకరించి విద్యార్థులను పెద్ద ఎత్తున ప్రభుత్వ బడుల్లోనే చేర్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, ఏఏపిసి చైర్ పర్సన్ రాధ, ప్రసాద్, శ్రీనివాస్, మధు, సత్యపాల్, రాము, శోభ, విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



## జీవితం పై విరక్తి చెంది పురుగుల మందు తాగి వ్యక్తి మృతి

**బోయినిపల్లి, ప్రభాత వార్త:**

అనారోగ్య సమస్యలతో జీవితం పై విరక్తి చెంది పురుగుల మందు తాగి ఓ వ్యక్తి మరణించిన సంఘటన బోయినిపల్లి మండల కేంద్రంలో చోటుచేసుకుంది. వివరాల ప్రకారం.... బోయినిపల్లి మండలం దేశాయిపల్లి గ్రామానికి చెందిన సంధి దుర్గారెడ్డి తండ్రి నారాయణ రెడ్డి గత కొంతకాలంగా నరాలకు సంబంధించిన వ్యాధితో బాధపడుతూ ఎన్ని మందులు వాడిన తగ్గడం లేదని జీవితంపై విరక్తి చెంది ఇంట్లో పురుగుల మందు తాగాడు. ఇది గమనించిన భార్య లక్ష్మి వెంటనే తన చిన్న బిడ్డ ఇందిరా తన అల్లుడు బాపురెడ్డి ల సహాయంతో కరీంనగర్ లోని ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్ళారు. చికిత్స పొందుతూ శుక్రవారం రాత్రి మృతి చెందాడని మృతుని భార్య సంధి లక్ష్మి ఫిర్యాదు పై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించడం జరిగిందని ఎస్ఐ పృథ్వీధర్ గౌడ్ తెలిపారు.

# సన్న బియ్యం పంపిణీకి ప్రజల నుంచి మంచి స్పందన

**-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**-6వ డివిజన్‌లో రేషన్ కార్డు లబ్ధిదారు నివాసంలో స్థానిక ఎమ్మెల్యేతో కలిసి భోజనం చేసిన కలెక్టర్**

గోదావరిఖని, ప్రభాతవార్త:



ప్రభుత్వం అందిస్తున్న సన్న బియ్యం పంపిణీ కార్యక్రమానికి ప్రజల నుంచి మంచి స్పందన లభించిందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. శనివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రామగుండం కార్పొరేషన్ 46వ డివిజన్ అడ్డగుంటపల్లి ఎస్సీ కాలనీలో పి.ఎల్లయ్య, లక్ష్మి ౹ ఆధ్వర్యంలో తెల్ల రేషన్ కార్డు లబ్ధిదారులు ఆర్.అమృత, శారద, బి.గౌరవమణి, ఎ.స్వరూప కలిసి అమృత నివాసంలో ప్రభుత్వం ఇటీవలే పంపిణీ చేసిన సన్న బియ్యంతో స్థానిక ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్‌తో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,!!! ప్రభుత్వ ఆదేశాలతో తెల్ల రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామని, ఇక నుంచి రేషన్‌లో సన్న బియ్యం మాత్రమే పంపిణీ చేయడం జరుగుతుందని, ఈ సంతోష సమయంలో లబ్ధిదారులతో కలిసి భోజనం చేశామని అన్నారు. సన్న బియ్యం పంపిణీకి ప్రజల నుంచి మంచి స్పందన ఉందని, ప్రజలకు ప్రతి నెలా నాణ్యమైన సన్నబియ్యం రేషన్ ద్వారా అందించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్‌ఠాకూర్ మాట్లాడుతూ, పి.ఎల్లయ్య, లక్ష్మి ౹ ఇంట్లో కలెక్టర్‌తో కలిసి మధ్యాహ్న భోజనం సన్న బియ్యంతో చేయడం సంతోషంగా ఉందని, గతంలో ఉమ్మడి రాష్ట్రంలో లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు లభించిందని, నేడు సన్న బియ్యం సరఫరా చేసి మంచి భోజనం చేసే అవకాశం కల్పించిందని లబ్ధిదారులు సంతోషంగా ఉన్నారని అన్నారు. ప్రజా ప్రభుత్వంలో పేదల కలలు నిజం అవుతున్నాయని, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించామని, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, 500 గ్యాస్ సిలిండర్ సరఫరా, రైతు భరోసా, రైతు రుణమాఫీ వంటి కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. రాష్ట్రంలో 60 వేల మంది యువతకు ప్రభుత్వ ఉద్యోగాల అపాయింట్మెంట్ ఆర్డర్స్ అందించామని, బిసి కుల గణన చేసి వారికి రాజ్యాధికారం అందాలని 42శాతం రిజర్వేషన్ కల్పించామని అన్నారు. దళిత వర్గీకరణ చేసిన మొదటి రాష్ట్రంగా తెలంగాణ ప్రజా ప్రభుత్వంలో ఆవిర్భవించిందని అన్నారు. కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటం చేస్తూ సంక్షేమ కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తుందని, దేశానికి మార్గదర్శకంగా తెలంగాణలో పాలన నడుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రామగుండం తహశీల్దార్ శ్రీపాద ఈశ్వర్,

# బీజేపీ, బీఆర్ఎస్ ఓర్వలేక అసత్య ఆరోపణలు



పెద్దపల్లి ఎమ్మెల్యే

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త:

బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు చేసే పనులు ఓర్వలేకనే ప్రభుత్వంపై బురద చల్లుతున్నారని పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు అన్నారు శనివారం మండల కేంద్రంతో పాటు గంగారం పందిళ్ళ ఇప్పలపల్లి మల్యాల కూనారం పెగడపల్లి మంగపేట వెన్నంపల్లి ఐకెపి సింగల్ విండో ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు అనంతరం ఆయన మాట్లాడుతూ 11ఏళ్ళ కాలం కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ, 10 ఏళ్ల రాష్ట్రంలో ఉన్న బీఆర్ఎస్ రైతులకు ఏం చేశారని ప్రశ్నించారు. రైతులకు మేలు చేస్తుంటే ఓర్వలేకనే ప్రతిపక్షాలు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వంపై బురదజల్లే కుట్రలకు తెరలేపారని ఆరోపించారు. రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో మార్కెట్ తాసిల్దార్ జగదీశ్వరరావు డిప్యూటీ తాసిల్దార్ శంకర్ గౌడ్ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి సింగిల్ విండో చైర్మన్లు చదువు రామచంద్రారెడ్డి గజ్వేల్ పురుషోత్తం వైస్ చైర్మన్ సబ్బని రాయమలు మండల మాజీ జెడ్పిటిసి గోపగాని సారయ్య గౌడ్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గాజన్నమైన సదయ్య సీఈవోలు కోలేటి శ్రీనివాస్ విజేందర్ ముస్కు మధు నేదురు రమేష్ నోముల కిరణ్ ఆయా గ్రామాల మాజీ సర్పంచులు ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు, హమాలీలు మరియు తదితరులు పాల్గొన్నారు.

# రైతులను నట్టేట ముంచుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం

**బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు**

**అమరగాని ప్రదీప్ కుమార్**

జూలపల్లి,ప్రభాతవార్త:

రైతులు పండించుకునే పంటలన్నిటికీ సరిపడా సాగునీరందించి రైతులను ఆదుకుంటామని ప్రగల్భాలు పలికిన కాంగ్రెస్ ప్రభుత్వం తీరా పంట చేతికొచ్చే దశలో నీళ్ళివ్వకుండా రైతులను నట్టేట ముంచుతోందని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు అమరగాని ప్రదీప్ కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ మేరకు శనివారం జూలపల్లి మండల కేంద్రంలో తహసిల్దార్ కార్యాలయం ఎదుట బిజెపి ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించిన అనంతరం తహాశీల్దార్ కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా అమరగాని ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ అధికారంలోకి రాకముందు రైతులకు పెద్దపీట వేస్తామని గత ఎన్నికల ముందు బీరాలు పలికిన కాంగ్రెస్ ప్రభుత్వం తీరా అధికారంలోకి వచ్చాక రైతులను విస్మరించిందని ఆరోపించారు.రైతులందరికీ రెండు లక్షల రుణమాఫీ చేస్తామని ప్రకటించి,కొందరికే మాఫీ చేసి చాలా మంది రైతులకు అన్యాయం చేస్తుందని ఆరోపించారు.రుణమాఫీ కాని రైతుల ఆవేదన అరణ్య రోదనగా మారిందని వాపోయారు.రైతు భరోసా పెంచుతామని చెప్పి గతంలో ఇచ్చే రైతు బంధును కూడా ఎగ్గొట్టి రైతులకు తెడ్డు చూపిందని ధ్వజమేత్తారు.స్థానిక ఎమ్మెల్యే విజయరమణా రావు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు రైతులకు నీళ్లు ఇవ్వాలని ఆందోళన చేశారని మరి ఇప్పుడు తాను అధికారంలో ఉండగా ఇక్కడి రైతుల పంట పొలాలు ఎండిపోయే దశకు చేరుకుంటే ఏం చేస్తున్నారని ప్రశ్నించారు.ఇక్కడి నుండి మంత్రుల జిల్లాలకు నీళ్లు తరలించకపోతుంటే స్థానిక ఎమ్మెల్యే చోద్యం చూస్తున్నారని, రైతుల పట్ల ఎమ్మెల్యేకు చిత్తశుద్ధి లేదని ఆరోపించారు.ఇప్పటికైనా రైతులు వేసుకున్న పంటలు ఎండిపోకుండా నీళ్లు అందించేలా చర్యలు చేపట్టాలని,గత ఎన్నికల్లో



రైతులకు ఇచ్చిన హామీలు అన్నిటిని వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు.రైతాంగ సమస్యలను పరిష్కరించకపోతే వారం రోజుల్లో తహాశీల్దార్ కార్యాలయం ఎదుట నిరవధిక దీక్షలకు దిగుతామని,వంటావార్పు కార్యక్రమాలను చేపడతామని, పెద్దఎత్తున రైతుల పక్షాన బిజెపి ఉద్యమిస్తుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ కొమ్మ ఐలయ్య,పెద్దల్ల ఐలయ్య, వేల్పుల ఓదెలు,దొడ్ల రాజయ్య, మేరుగు కనుకయ్య,బోడిగే లక్ష్మణ్, గడ్డం తిరుపతిరెడ్డి,సతీష్,నవీన్ పాల్గొ న్నారు.

# కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలి

- సింగల్ విండో చైర్మన్ అల్లాడి యాదగిరి రావు
- ఖమ్మంపల్లి, జిల్లలపల్లి గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

**ముత్తారం, ప్రభాతవార్త:**

రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటను కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి, ప్రభుత్వం అందించే మద్దతు ధర పొందాలని సింగల్ విండో చైర్మన్ అల్లాడి యాదగిరి రావు అన్నారు. ముత్తారం మండలం ఖమ్మంపల్లి, జిల్లలపల్లి గ్రామాల్లో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను శనివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తుందని, దేశ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా రైతులకు ఏక కాలంలో 2లక్షల రుణ మాఫీ చేసిందని, రైతును రాజుగా మార్చడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎపిఎం పద్మ, సిసిలు రాధిక, గ్రామ శాఖ అధ్యక్షులు బగ్గని మొగిని, కాంగ్రెస్ నాయకులు గడ్డం రాజేశం, మాజీ ఉప సర్పంచ్ జన్నె శ్రీకాంత్, చొప్పరి రవి, సిద్దె నాగరాజు తదితరులున్నారు.



# పెద్దపల్లి వార్త



## ఎన్‌హెచ్ఆర్‌సి జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీగా తాటిపాముల రాజలక్ష్మి

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:



నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిటీ (ఎన్‌హెచ్ఆర్‌సి) జిల్లా ప్రచార కార్యదర్శిగా తాటిపాముల రాజ్యలక్ష్మి ౹ నియమితులయ్యారు. ఈ మేరకు శనివారం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య ఆమెకు శనివారం నియామక పత్రం అందించినట్లు పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు బూర్ల వంశీ, ప్రధాన కార్యదర్శి కొత్త కమలాకర్ తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉంటూ బలమైన లీగల్ ప్రొసీజర్‌తో ముందుకు పోతున్న జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్‌హెచ్ఆర్‌సి) రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు పనిచేయాలని ఆదేశించినట్లు తెలిపారు. నియామకానికి సహకరించిన రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాముల నారాయణ, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఇంజన్ సాంబశివరావు, ఓడేటి చంద్రశేఖర్ పూసాల కృష్ణ, పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు బూర్ల వంశీలకు ఈ సందర్భంగా ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

## దూళికట్ట పాఠశాలను సందర్శించిన డైట్ విద్యార్థులు



ప్రభాతవార్త-ఎలిగేడు:

ప్రభుత్వ పాఠశాలల్లో కల్పిస్తున్న మౌలిక సదుపాయాలపై జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కరీంనగర్ డైట్ పాఠశాల విద్యార్థులు శనివారం ఎలిగేడు మండలం దూళికట్ట జడ్పీహెచ్ఎస్ పాఠశాలను సందర్శించి పాఠశాలలు హాజరవుతున్న విద్యార్థుల సంఖ్య విద్యార్థుల ఎన్రోల్మెంట్ ఉపాధ్యాయుల బోధన తీరు ప్రభుత్వ పాఠశాలల్లో స్వచ్ఛత మౌలిక సదుపాయాలను పరిశీలించారు ఈ కార్యక్రమంలో డైట్ ప్రతినిధి కోలా శ్రీనిత దూళికట్ట జెడ్పిహెచ్ఎస్ ఇన్చార్జి ప్రధానోపాధ్యాయుడు పి చంద్రశేఖర్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మిట్టపల్లి యుగంధర్ ఉపాధ్యాయుడు వెంకటరెడ్డి సిఆర్పి లక్షీ ౹ నారాయణ పాల్గొన్నారు.

## సేవ నీరతిని ప్రపంచానికి చాటి చెప్పిన జీసస్

**-రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్ ఠాకూర్**



**-గోదావరిఖనిలో రన్ ఫర్ జీసస్**

గోదావరిఖని, ప్రభాతవార్త:

జీసస్ ప్రవచనాలు చాలా పవిత్రమైనవని, సేవ నిరతిని, త్యాగాన్ని ప్రపంచానికి జీసెస్ చాటి చెప్పారని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ అన్నారు. ఇంటర్ డి నామినేషన్ పోస్టల్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో గోదావరిఖనిలో రన్ ఫర్ జీసెస్ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ హాజరయ్యారు. గోదావరిఖని ప్రధాన చౌరస్తా నుండి రామగుండం కార్పొరేషన్ కార్యాలయం వరకు ఈ ర్యాలీ కొనసాగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సమాజంలో సేవా దృక్పథం పెంపొందించడమే

# బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలి

### మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్

చొప్పదండి ప్రభాతవార్త:

ఈనెల 27 న హనుమకొండ జిల్లాలోని ఎల్కతుర్తిలో నిర్వహించే బీఆర్ఎస్ రజతోత్సవ సభకు మండలంలోని బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలివెళ్లి విజయవంతం చేయాలనిమాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ పిలుపునిచ్చారు. ఈ మేరకు శనివారం పట్టణంలోని వరలక్షి ్మ ఫంక్షన్ హాల్లో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. .ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు వెల్మ శ్రీనివాస్ రెడ్డి, పట్టణాధ్యక్షుడు లోక రాజేశ్వర్రెడ్డి, మాజీ ఎంపీపీ చిలుక రవీందర్, మాజీ జెడ్పిటీసీలు ఇప్పనపల్లి సాంబయ్య, మాచర్ల సౌజన్య వినయ్ కుమార్, మాజీ సర్పంచులు వెల్మ నాగిరెడ్డి, గన్ను శ్రీనివాసరెడ్డి, యువజన సంఘాల సమితి అధ్యక్షులు బంధారపు అజయ్ కుమార్ నాయకులు నలుమాచు రామకృష్ణ, మహేష్ ని



మల్లేశం, గొల్లపల్లి శ్రవణ్ కుమార్, బత్తిని సంపత్, గాండ్ల లక్ష ్మన్,బిసవేణి రాజశేఖర్, సీపెల్లి గంగయ్య, ఎండి జహీర్, పెద్దిల్లి అనిల్, ముద్దంకుమార్, సుద్దాల శ్రీనివాస్, నరేష్ రావణ్ నాయకులు పాల్గొన్నారు.

# చొప్పదండి వార్త



## పేకాట స్థావరం పై పోలీసులు దాడి

గంగాధర.. ప్రభాతవార్త:



గంగాధర మండలం హిమ్మత్ నగర్ గ్రామం లో శనివారం రోజున సాయంత్రం గ్రామ శివారులో ఒక చెట్టు కింద కొంతమంది వ్యక్తులు పేకాట ఆడుతున్న సమాచారం తెలుసుకున్న గంగాధర ఎస్సై వంశీకృష్ణ పోలీస్ సిబ్బందితో కలిసి వెళ్లి వారిని పట్టుకోగా వారి దగ్గర నుండి 9600 రూపాయలు పేకాట ముక్కలు స్వాధీనం చేసుకున్నారు వారిని విచారించగా హిమ్మత్ నగర్ గ్రామానికి చెందిన పోత్తూరి రాజేందర్. బొంగాని సత్యనారాయణ. జంగాపల్లి రాజేశం గట్టుబత్కూరుకు చెందిన ఒరుగంటి రాజు గా పోలీసులు గుర్తించారు

## పాఠశాల ప్రహరీ, వాకింగ్ ట్రాక్ నిర్మాణానికి 18 లక్షల నిధులు మంజూరు

చొప్పదండి ప్రభాతవార్త:



చొప్పదండి పట్టణంలోని హరికిషన్ ఇప్పనపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణానికి వాకింగ్ ట్రాక్ నిర్మాణానికి చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం 18 లక్షల నిధులను మంజూరు చేశారు ఈ మేరకు చొప్పదండి పట్టణానికి చెందిన 11వ వార్డు మాజీ కౌన్సిలర్ పెరుమాండ్ల మానస గంగయ్య గౌడ్ కు వాకర్స్ అసోసియేషన్ సభ్యులు వాకింగ్ ట్రాక్ ప్రహరీ గోడ నిర్మాణానికి నిధులను మంజూరు చేయాలని సంబంధిత విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లాలని కోరారు వారు ఈ విషయాన్ని చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం కు తెలపడంతో ఆయన సానుకూలంగా స్పందించి ప్రహరీ కూడా నిర్మాణానికి 15 లక్షలు వాకింగ్ ట్రాక్ నిర్మాణానికి మూడు లక్షల నిధులను మంజూరు చేసినట్లు మాజీ వార్డు కౌన్సిలర్ పెరుమండ్ల మానస గంగయ్య గౌడ్, మండల కాంగ్రెస్ నాయకుల కు తెలిపారు ఈ సందర్భంగా వాకర్స్ అసోసియేషన్ సభ్యులు శాసనసభ్యులు మేడిపల్లి సత్యం కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు మండల కాంగ్రెస్ నాయకుల కృషి వలన అభివృద్ధికి నిధులు మంజూరు కావడంతో వాకర్స్ అసోసియేషన్ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య

### కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు వైద్యుల రాజిరెడ్డి

చొప్పదండి - ప్రభాతవార్త:



ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందిస్తున్నామని చొప్పదండి పట్టణంలోని హరికిషన్ ఇప్పనపల్లి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు వైద్యుల రాజు రెడ్డి అన్నారు ఈ మేరకు విద్యార్థులు నిర్వహించిన సైకిల్ ర్యాలీని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ప్రభుత్వపాఠశాలలో విద్యార్థులను చేర్పించాలని తల్లిదం డ్రులను ప్రభుత్వం విద్యార్థులకు ఉచిత భోజన వసతి తో పాటు ఉచితంగా పాఠ్యపుస్తకాలను అందిస్తుందని అన్నారు ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు విశాలమైన తరగతి గదులలో విద్యాబోధన ఉంటుందని విద్యార్థులు తల్లిదండ్రులు గమనించి తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని విజ్ఞప్తి చేశారు. ఉమెన్స్ డెవలప్మెంట్ వెల్ఫేర్ సొసైటీ కరీంనగర్ జిల్లా సెక్రెటరీ జమున ఆధ్వర్యంలో ఈ పాఠశాల విద్యార్థినిలకు 36 సైకిలను, విద్యార్థినిలకు స్పోర్ట్స్ డ్రెస్ లు కుట్టు మిషన్స్ అందజేశారని తెలిపారు. అదేవిధంగా వచ్చే విద్యా సంవత్సరం ఆరో తరగతిలో చేరిన విద్యార్థినిలకు సైకిల్స్ అందజేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కే శ్రీధర్ రెడ్డి, యు జలపతి, ఎండి జలీల్, ఈ సత్యనారాయణ. ఎండి షరీఫ్,టి వీరేందర్,కే కృష్ణ, కే చంద్రశేఖర్ కే వేణుమాధవ్, సిఆర్పిలుబీ శ్రీనివాస్, ఎన్ అశోక్ ఎం పద్మా, జి పుష్పలత,కే శారద బి సుధారాణి కే సమత ఎస్ శారద కే లక్షి ్మ సంతోషమ్మ తదితరులు పాల్గొన్నారు

## అన్నదాతల అండగా రాష్ట్ర ప్రభుత్వం

### మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తరీ మహేష్

చొప్పదండి ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వం అన్నదాతలకు అండగా నిలుస్తుందని మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్ అన్నారు ఈ మేరకు మండల పరిధిలోని గుమ్మలాపూర్ గ్రామంలో ఐకెపి డీసీఎంఎస్ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను చొప్పదండిశాసనసభ్యులు మెడిపల్లి సత్యం ఆదేశాల మేరకు ఆయన ప్రారంభించి మాట్లాడారుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోనుగోలు కేంద్రాలలోనే ధాన్యాన్ని విక్రయించాలని, దళారు లను నమ్మి మోసపోవద్దు అని రైతులకు గిట్టుబాటు ధర కలిపించడమే కాకుండా మన ప్రజా ప్రభుత్వం క్వింటాల్ కు సన్న వరి ధాన్యానికి 500 రూపాయలు బోనస్ ఇస్తున్న ప్రజా ప్రభుత్వం లో అన్నదాతలకు అన్ని విధాలుగా మేలు జరుగుతుందని అన్నారు. మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మునిగాల రాజేందర్,నియోజక వర్గ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కొలపూరి శ్రీకాంత్,మాజీ ఎంపీటీసీ బత్తుల లక్షి ్మ నారాయణ, బి .ఓదెలు, గుమ్లాపూర్ ఎఫ్ పి ఓ ఛైర్మెన్ సత్యనారాయణ రెడ్డి, ఐకేపీ సెంటర్ ఇన్చార్జి లక్ష ్మణ్ రఘుపతి రెడ్డి,వి.కర్ణకర్ పలువురు రైతులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర

### రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు

### మార్కెట్ కమిటీ చైర్మన్ జాగీరపు రజిత శ్రీనివాస్ రెడ్డి

గంగాధర-ప్రభాతవార్త:



ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాల్లోనే రైతులు ధాన్యము అమ్మి మద్దతు ధర పొందాలని మార్కెట్ కమిటీ చైర్మన్ జాగిరపు రజిత శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆదేశాల మేరకు మండలం లోని ముప్పిడిపల్లి, కోట్లనరసింహులపల్లి గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను మండల కాంగ్రెస్ నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ కొనుగోలు కేంద్రా లకు ధాన్యం తీసుకువచ్చే రైతులు ఇబ్బంది పడకుండా నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. ధాన్యం కొనుగోలులో సమస్యలు ఏర్పడితే ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. తప్ప తాలు లేకుండా రైతులు నాణ్యమైన ధాన్యాన్ని తీసుకు వచ్చి మద్దతు ధర పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గంగాధర మండల అధ్యక్షుడు పురుమల్ల మనోహర్, దుబ్బాసి బుచ్చయ్య, దోర్నాల శ్రీనివాసరెడ్డి, తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలో విద్యా బోధన కార్యక్రమాలపై విద్యార్థులకు అవగాహన

మల్యాల, ప్రభాతవార్త:

మల్యాల మండలంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోచదువుతున్న 286 మంది విద్యార్థులను శనివారం పాఠశాల విద్యా బోధన కార్యక్రమాలపై తక్కలపల్లి, తాటిపల్లి ,పోత్నార లోని పాఠశాలకు సందర్శన జరిపి అక్కడ పాఠశాలలో జరుగుతున్న విద్యాబోధన, విద్యా కార్యక్రమాలపై అవగాహన కల్పించారు,ఈ సందర్భంగా పాఠశాలలో గ్రంథాలయం, సైన్స్ ల్యాబ్ వసతులు, ఐఎఫ్ వి ద్వారా విద్య బోధనపై వివరించారు, కార్యక్రమంలో మండల విద్యాధికారి జయసింహారావు,స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం ఖరీం, శ్రీనివాస్, రవీందర్, సత్తయ్య, నర్సింగరావు, రమేష్ తో పాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే చిత్రపటానికి పాలాభిషేకం

చొప్పదండి- ప్రభాతవార్త:



చొప్పదండి శాసన సభ్యులు మేడిపల్లి సత్యం చిత్రపటానికి పలువురు కాంగ్రెస్ శ్రేణులు పాలా భిషేకం చేశారు చొప్ప దండి పట్టణం తోపాటు మండల పరిధిలోని పలు గ్రామాలలో అభివృద్ధి నిధులు కేటాయిం చినందుకు కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరు మహేష్ కాంగ్రెస్ పార్టీ పట్టణ శాఖ అధ్యక్షులు నిజానపురం చందు ఆధ్వర్యంలో పాలాభిషేకాన్ని నిర్వహించగా మండలంలోని పలువురు కాంగ్రెస్ నాయకులు హాజరై హర్షం వెలిబుచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ చైర్మన్ కొత్తూరు మహేష్, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ గుర్రం నీరజ, పట్టణ అధ్యక్షుడు నిజానపురం చందు, వైస్ చైర్మన్ మునిగాల రాజేందర్, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు పురం రాజేశం, మాజీ ఎంపిపి వల్లాల కృష్ణహరి, మాజీ కౌన్సిలర్లు కొట్టె అశోక్, పెరుమాండ్ల గంగయ్య గౌడ్, నాయకులు ముద్దం తిరుపతి, గుర్రం రమేష్ గౌడ్, కడారి శంకర్, మావురపు రాములు, ఈర్ల స్వామి, పత్తిపాక నరేశ్, పెరుమాండ్ల రవీందర్, గుంటి స్వరూప, పెద్ది రాజేందర్, తోడేటి డేవిడ్, సోమిడి శ్రీనివాస్, పాలూరి ప్రసాద్, కనుమల్ల రాజశేఖర్, చాంద్ పాషా, యామ తిరుపతి, నూనె చందు, బండారి రాజేష్, జహంగీర్, చీకట్ల గంగరాజు, గుర్రం రాజేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు .

## వేసవి లో తగు జాగ్రత్తలతో ఉపాధి కూలీలు లబ్ధి పొందాలి

మల్యాల, ప్రభాతవార్త:

జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా కూలీలు లబ్ధి పొందాలని మల్యాల ఉపాధి హామీ ఏపీవో శ్రీనివాస్ అన్నారు, శనివారం మల్యాల మండలం మానాలలోని కొండల చెరువు గుట్ట ప్రాంతంలో ఉపాధి కూలీల ఆధ్వర్యంలో చేపట్టిన కందకాల పనులను పరిశీలించారు, రోజువారి కూలి రూ, 307 కు తగ్గకుండా కూలీలు పనులు చేయాలని, చేపట్టిన పనుల కొలతల ప్రకారం పని చేయాలని, అంతేకాకుండా పొలం బాటలో భాగంగా రోడ్లు పశువుల పాక వంటి పనులను చేపట్టి ఉపాధి పొందాలని ఆయన కోరారు, వేసవి ఎండల దృష్ట్యా కూలీలు తగు జాగ్రత్తలు వహించాలని ఆయన పేర్కొన్నారు, అంతేకాకుండా పని ప్రదేశానికి స్థానిక యూనియన్ బ్యాంక్ అధికారులు వచ్చి కూలీలు ప్రమాద బీమా సౌకర్యాన్ని వినియోగిం చుకోవాలన్నారు, ఉపాధి హామీ టెక్నికల్ అసిస్టెంట్ లావణ్య పాల్గొన్నారు,

# ప్రజలు బీఆర్ఎస్ పాలన కోసం ఎదురుచూస్తున్నారు

**వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ**

చందుర్తి,ఏప్రిల్ 19: ప్రభాతవార్త:



తెలంగాణ ప్రజలు బిఆర్ఎస్ పాలన కోసం ఎదురుచూస్తున్నారని, ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీకగా పుట్టినదే బీఆర్ఎస్ పార్టీ అని బీఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జ్ చల్మెడ లక్ష్మీ ్మ నరసింహారావు అన్నారు,బీఆర్ఎస్ రజతో త్సవం అంటే కేవలం గులాబీ జెండా పార్టీది కాదని, బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం అంటే తెలంగాణ పండగ అని చెప్పారు.ఈనెల 27న హనుమకొండ జిల్లా ఎల్కతుర్తిలో నిర్వహించనున్న బీఆర్ఎస్ రజతోత్సవ మహాసభ నేపథ్యంలో శనివారం మండల కేంద్రంలోని పేరుక కళ్యాణ మండపంలో సన్నాక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ రజతోత్సవ సభకు మండల వ్యాప్తంగా ప్రజలు పెద్ద ఎత్తున తరలి రావాలని పిలుపునిచ్చారు. కార్యకర్తలు, నాయకులు, ప్రజల కోసం ఆర్టీసీ బస్సులు ఏర్పాటు చేశామని తెలిపారు,సభలో కేసీఆర్ చెప్పే మాటలను గ్రామాల్లో వివరించాలని కోరారు, కాంగ్రెస్ పార్టీ ప్రజా సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించిందన్నారు, కెసిఆర్ పాలన కోసం తెలంగాణ ప్రజలు ఎదురుచూస్తున్నారన్నారు, వచ్చే ఎన్నికల్లో రాష్ట్రంలో కెసిఆర్ పాలన వస్తుందన్నారు, ఈ సందర్భంగా బహిరంగ సభ పోస్టర్ ను ఆవిష్కరించారు, ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు మ్యాకల ఎల్లయ్య,ప్యాక్స్ చైర్మన్ తిప్పని శ్రీనివాస్,మాజీ ఎంపీపీ చిలుక పెంటయ్య,సెస్ డైరెక్టర్ పొన్నాల శ్రీనివాసరావు,మాజీ ఏఎంసీ చైర్మన్ దప్పుల అశోక్, మాజీ వైస్ ఎంపీపీ అబ్రహం, యువజన విభాగం నియోజకవర్గం అధ్యక్షులు ఈర్లపల్లి రాజు, మాజీ సర్పంచులు సంటి బాబురావు,దమ్మ అంజయ్య, మరాటి మల్లిక్,లింగంపల్లి కరుణాకర్, నాయకులు బైరగోని రమేష్ ,బత్తుల కమలాకర్, ఇస్మాయిల్,గబ్బర్ సింగ్, శత్రులాల్, మల్లయ్య, కమలాకర్ రావు,నరేష్, పర్శారాములు బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# శాంతిభద్రతల పరిరక్షణలో ప్రజల సహకారం అవసరం

**- చందుర్తి సిఐ జి.వెంకటేశ్వర్లు**

**- మర్తన్నపేటలో పోలీస్ మీ కోసం**

కొనరావుపేట, ప్రభాతవార్త:

శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసులకు ప్రజల సహకారం అవసరమని చందుర్తి సిఐ జి.వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం రాత్రి కొనరావుపేట మండలం మర్తన్నపేట గ్రామంలో పోలీస్ మీ కోసం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ గ్రామాల్లో ఎలాంటి అసాంఘిక కార్యకలపాలు, అక్రమ దందాలపై సమాచారం ఉన్న పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. అపరచితుల ద్వారా వచ్చే ఎస్ఎంఎస్, ఈమెయిల్స్, వాట్సప్ ద్వారా వచ్చే బ్లూకలర్ లింకులను క్లిక్ చేస్తే మీ మొబైల్లోని డాటా మొత్తం సైబర్ నేరగాళ్ల చేతుల్లోకి పోతుందని సూచించారు. ఎవరైనా సైబర్ నేరాలకు గురైతే వెంటనే 1930కి కాల్ చేయాలని అన్నారు. యువత గంజాయి వంటి మత్తు పదార్థాలకు బానిసై భవిష్యత్ నాశనం చేసుకోవద్దని



సూచించారు. సిసి కెమరాల ఏర్పాటు, రోడ్డు నిబంధనలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ ప్రశాంత్ రెడ్డి, పోలీస్ సిబ్బంది తదితరులున్నారు.

# తూకం వేసిన ధాన్యం వెంటనే మిల్లులకు తరలించాలి

**మల్యాల మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ జీవన్ రెడ్డి**

కొడిమ్యాల, ప్రభాతవార్త:



రైతన్నలు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి ప్రభుత్వం కల్పిస్తున్న మద్దతు ధర పొందాలని మల్యాల మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గడ్డం జీవన్ రెడ్డి అన్నారు. శనివారం రోజున కొడిమ్యాల మండలంలోని రామ్ సాగర్, డబ్బు తిమ్మాయపల్లి, హిమ్మత్రావుపేట, చింతలపల్లి, కోనాపూర్, సూరంపేట, గంగారం తండా గ్రామాలలో సెర్ప్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరధాన్యం కొనుగోలు కేంద్రాలను జీవన్ రెడ్డి, ప్యాక్స్ చైర్మన్ కొడిమ్యాల రాజనర్సింగరావులు ప్రారంభించారు. అనంతరం జీవన్ రెడ్డి మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల్లో ప్రభుత్వం ఆదేశాల మేరకు అన్ని వసతులు కల్పిస్తున్నామని రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి ప్రభుత్వం అందించే మద్దతు ధర పొందాలని అన్నారు. అదేవిధంగా తూకం వేసిన ధాన్యం వెంటనే మిల్లులకు తరలించాలని ఆయన అన్నారు. ఈ ప్రారంభ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెలివేరి నారాయణ గౌడ్, మాజీ ఎంపీటీసీ జగన్ మోహన్ రెడ్డి, కొడిమ్యాల సింగిల్ విండో డైరెక్టర్ పాదం శ్రీనివాస్, తిర్మలాపూర్ సింగిల్ విండో మాజీ చైర్మన్ పోలు రాజేందర్, కోనాపూర్ మాజీ సర్పంచ్ స్వామి రెడ్డి, ఆర్ ఐ కరుణాకర్, ఇన్చార్జ్ ఏపిఎం పద్మ, సీసీలు వీరకుమార్, స్వరూప, మంగ, ఆయా కొనుగోలు కేంద్రాల కమిటీ సభ్యులు, ఇన్చార్జిలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు నాగార్జున, వినోద్, రెడ్డి, సాయి, ముత్యం రెడ్డి, నరసయ్య, తదితరులు పాల్గొన్నారు.

# కొనరావుపేట అంగన్వాడీ సెంటర్లలో పోషణ్ అభియాన్

కొనరావుపేట, ప్రభాతవార్త:



కొనరావుపేట మండల కేంద్రంలోని అంగన్వాడీ సెంటర్లలో పోషణ్ అభియాన్ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. వేములవాడ ప్రాజెక్ట్ సిడిపిఓ సౌందర్య మాట్లాడుతూ గర్భవతి నుంచి మొదలుకొని రెండు సంవత్సరాల పిల్లల వరకు వ్యక్తిగత జీవితం ఎంతో ముఖ్యమైందని, గర్భవతులు, బాలింతలు తీసుకునే పోషకాహారం, జాగ్రత్తల గురించి, రక్తహీన ఉంటే ఎదుర్కొనే సమస్యల గురించి, ముర్రుపాల ఆవశ్యకత గురించి తదితర అంశాలపై అవగాహన కల్పించారు. అనంతరం గర్భిణులకు శ్రీమంతాలు, ఆరు నెలల నుంచి పిల్లలకు అన్నప్రాసన, ప్రీస్కూల్ పిల్లలకు గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ వరలక్ష్మి, ఎంపిడిఓ శంకర్ రెడ్డి, ఐసిడిఎస్ సూపర్ వైజర్స్ గంగ లక్ష్మి, కనకమ్మ, వైద్య సిబ్బంది సిహెచ్ఓ, హెల్త్ సూపర్ వైజర్స్ మేర్సి, సువర్ణ, అంగన్వాడీ టీచర్లు నర్మద, అరుణ, మణెమ్మ, హసీనా, లక్ష్మి, ఆయాలు, గర్భిణులు, బాలింతలు తదితరులున్నారు.

# గోదాం రోడ్డును బాగు చేయించిన ప్రభుత్వ విప్

కొనరావుపేట, ప్రభాతవార్త.



కొనరావుపేట మండల కేంద్రంలోని గోదాం రోడ్డు శిథిలావస్థకు చేరుకోగా రైతులు ధాన్యాన్ని గోదాంకు తీసుకెళ్లడానికి పడుతున్న ఇబ్బందులను ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ దృష్టికి తీసుకెళ్లగా, స్పందించి, తాత్కలికంగా బాగు చేయించారు. ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న ప్రభుత్వ విప్‌కు ఈ సందర్భంగా మండల రైతులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఫిరోజ్ పాషా, వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షులు కచ్చకాయల ఎల్లయ్య, వైస్ చైర్మన్ తాళ్లపల్లి ప్రభాకర్, మార్కెట్ డైరెక్టర్లు మాందాల లింబయ్య, ప్రభాకర్ రెడ్డి, ప్రభాకర్, మాజీ ఎంపిటిసి దేవరకొండ నరసింహ చారి, ఎపిఓ రాకేష్, సిసి జనార్ధన్ రెడ్డి తదితరులున్నారు.

# వేములవాడ వార్త

## రాజన్నను దర్శించుకున్న న్యాయమూర్తులు

వేములవాడ, ప్రభాతవార్త.



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారిని శనివారం రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎన్.ప్రేమలత, కరీంనగర్ జిల్లా ఫస్ట్ అడిషనల్ డిస్ట్రిక్ట్ జడ్జి డి.వెంకటేష్ వేర్వేరుగా దర్శించారు. సిరిసిల్ల జిల్లా నుంచి బదిలీపై గద్వాల్ జిల్లాకు ప్రధాన న్యాయమూర్తిగా వెళ్తున్న సందర్భంగా ఎన్.ప్రేమలత రాజన్నను దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. రాజన్న సిరిసిల్ల జిల్లాకు బదిలీపై వచ్చిన సందర్భంగా జడ్జి డి.వెంకటేష్ స్వామివారిని దర్శించుకొని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వారిని ఆశీర్వదించి, తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## గాన లహరిలో పాల్గొన్న ప్రభుత్వ విప్



వేములవాడ, ప్రభాతవార్త.

స్వయం కృషి ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో ముంబైలోని ప్రభదేవి ప్రాంతంలోని రవీంద్ర నాట్య మందిర్‌లో ఏర్పాటు చేసిన పల్లె పాటలు గానలహరి కార్యక్రమంలో ప్రముఖ బాలీవుడ్ కమెడియన్ జానీ లివర్, ఎమ్మెల్సీ గోరేటి వెంకన్న, సింగర్ మధు ప్రియతో కలిసి ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌ను స్వయం కృషి ఫౌండేషన్ సభ్యులు ఘనంగా సత్కరించారు.

## శివంగలపల్లెలో పోషణ్ అభియాన్

కొనరావుపేట, ప్రభాతవార్త.



కొనరావుపేట మండలంలోని శివంగలపల్లెలోని అంగన్వాడీ కేంద్రంలో పోషణ్ అభియాన్ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా వేములవాడ ప్రాజెక్ట్ సిడిపిఓ సౌందర్య మాట్లాడుతూ గర్భవతి నుంచి మొదలుకొని 100 రోజుల ప్రాముఖ్యత పిల్లలకు రెండు సంవత్సరాల వరకు ఈ దశ వ్యక్తిగత జీవితంలో అతిముఖ్యమైందని తెలిపారు. అనంతరం గర్భిణులకు శ్రీమంతాలు, ఆరు నెలలు పిల్లలకు అన్నప్రాసన, ప్రీస్కూల్ పిల్లలకు గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ పి.రేణుక తదితరులున్నారు.

# రైతు పండించిన చివరి గింజ వరకు కొనుగోలు

**ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు**

పెద్దపల్లి, ప్రభాతవార్త:



కాంగ్రెస్ ప్రభుత్వం రైతు పండించిన చివరి గింజ వరకు కొనుగోలు చేస్తుందని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు అన్నారు. పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ ఆవరణలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని, పెద్దపల్లి మండలం నిమ్మనపల్లి, నిట్టూర్, తుర్కలమద్దికుంట, కాసులపల్లి, పాలితం, గోపయ్యపల్లి, కాపులపల్లి, కనగర్తి, మేరపల్లి, బొంపల్లి, రాగినేడు, బ్రాహ్మణపల్లి, అప్పన్నపేట, చందపల్లి, గౌరెడ్డిపేట, ముత్తారం గ్రామాల్లో సింగిల్ విండో, ఐకెపి వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను శనివారం స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గింజ తరుగు లేకుండా కాంగ్రెస్ సర్కార్ వడ్లను కొనుగోలు చేస్తోందని, గత వానాకాలంలో పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్లో 147 మంది రైతులకు సన్నవడ్లకు రూ. 42,36,800 బోనస్ చెల్లించామని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సన్నవడ్లకు రూ. 1234 కోట్లు బోనస్ చెల్లిస్తే పెద్దపల్లి నియోజకవర్గంలో రూ.59.62కోట్లు చెల్లించామని పేర్కొన్నారు. రాష్ట్రంలో అత్యధికంగా సన్నవడ్లు పండిరచి ఎక్కువ బోనస్ పెద్దపల్లి నియోజకవర్గ రైతులకు దక్కిందన్నారు. ప్రస్తుత యాసంగిలో కూడా సన్నవడ్లకు రూ.500 బోనస్ చెల్లిస్తామని పెద్దపల్లి పర్యటనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పిన విధంగా బోనస్ ఇస్తామన్నారు. సీఎం చొరవతో సీడ్ కంపెనీల యాజమాన్యాలు రైతులు చెప్పినట్లు నడుచుకునే స్థాయికి వచ్చారని, గతంలో కంటే క్వింటాల్ సీడ్ ధాన్యానికి రూ. 2వేల నుండి 5 వేలవరకు ఎక్కువ ధర సీడ్ యాజమాన్యాలు చెల్లిస్తున్నారని అన్నారు. సీడ్ సాగు చేసిన రైతుల పంటలు ప్రకృతి వైపరీత్యాలకు దెబ్బతింటే ఎకరాకు రూ.20 వేలు నష్టపరిహారం చెల్లిస్తామని సీడ్ కంపెనీల యాజమాన్యాలు రైతులకు బాండ్ పేపర్లు వ్రాసిచ్చారని, అది కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరు, చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కోతలకు తావులేదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్ పర్సన్ ఈర్ల స్వరూప, వైస్ చైర్మన్ కూర మల్లారెడ్డి, పెద్దపల్లి, అప్పన్నపేట సింగిల్ విండో చైర్మన్లు మాదిరెడ్డి నర్సింహ రెడ్డి, చింతపండు సంపత్, విండో కార్యదర్శులు మధు, గడ్డి తిరుపతి, మార్కెట్, విండో డైరెక్టర్లు, అధికారులు, మాజీ జడ్పీటీసీ బండారి రామ్మూర్తి, నందనవేన రాజేందర్, నూగిల్ల మల్లయ్య, అరే సంతోష్, ఎనగందుల ప్రదీప్, ఆళ్ల సుమన్ రెడ్డి, భూతగడ్డ సంపత్, సయ్యద్ మస్రత్, బొడ్డుపల్లి శ్రీనివాస్, ఏడెల్లి శంకర్, అంజన్ రావు, కలబోయిన మహేందర్, మండల సత్యనారాయణ రెడ్డి, కొమ్ము శ్రీనివాస్, కొమ్ము అభిలాష్, జడల రాజు, సుధాకర్ రెడ్డి, నేతెట్ల కుమార్, తూముల సుభాష్, మహేష్, నదీమ్, నల్లగొండ కుమార్ తదితరులున్నారు.

# రైతులకు భరోసానిచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే

**సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్**

మంథని రూరల్ ప్రభాతవార్త:

రైతు సంక్షేమ పథకాలను అమలు చేస్తూ రైతులకు భరోసానిచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ అన్నారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం మంథని ఆధ్వర్యంలో మండలంలోని అక్కేపల్లి, మహాబూబ్ పల్లి, నగరంపల్లి, పుట్టపాక, శ్రీరాంనగర్, లక్కేపూర్ గ్రామాల్లో శనివారం ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, మైదుపల్లి కేంద్రాన్ని డైరెక్టర్ కొత్త శ్రీనివాస్, గుమ్నూరు కేంద్రాన్ని సంఘ డైరెక్టర్ రావికంటి సతీష్ కుమార్, గాజులపల్లి కేంద్రాన్ని ఆర్జీవి మెంబర్ మంథని సురేష్ లు ప్రారంభించారు. ఈ సందర్భంగా సింగిల్విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ మాట్లాడుతూ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అనేక విదేశీ పర్యటనలు చేస్తూ మన రాష్ట్రానికి అనేక కంపెనీలు, పెట్టుబడులు తీసుకువస్తూ ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నారని అన్నారు. రైతులకు రైతు భరోసా, రూ. 2లక్షల రుణమాఫీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ.500లకే గ్యాస్ సిలిండర్లు. ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు మంజూరు చేస్తుందని అన్నారు. ఆరుగాలం శ్రమించి పంట పండించిన రైతులు దళారుల బారినపడి మోసపోకుండా ఉండేందుకు, ధాన్యం అమ్ముకోవడానికి వెళ్లే దూర భారాన్ని తగ్గించేందుకు వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలోనే మంత్రి శ్రీధర్ బాబు ఊరూర వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ డైరెక్టర్లు మాచిడి రాజుగౌడ్, ఆకుల రాజబాబు, లెక్కల కిషన్ రెడ్డి, దేవళ్ల విజయ్ కుమార్, మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు నక్క నాగేంద్ర, నాయకులు మేదరబోయిన పర్వతాలు,



బూడిద శంకర్, మంథని రాకేష్, పోరెడ్డి తిరుపతి రెడ్డి, గద్దల శ్రీనివాస్, ఎరుకల ప్రవీణ్, రమేష్ బాబు, సాదుల శ్రీకాంత్, తోగరి ఒడెలు, వేల్పుల రాజు, దాది క్రాంతి, పెంటరి రాజు, నరిగె శ్రీను, చాట్లపల్లి సంతోష్, పోయిల గట్టయ్య, పెయ్యల సురేష్, శంకర్, శీలం ప్రభాకర్, సవాయి గట్టయ్య, హుస్సేన్ భీ, మాదాసి పద్మ, సంఘ కార్యదర్శి మామిడాల అశోక్ కుమార్, సంఘ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఫీల్డ్ అసిస్టెంట్ల సమస్యల పరిష్కారానికై వినతి పత్రాలు

మంథని-ప్రభాతవార్త:



ఫీల్డ్ అసిస్టెంట్ల సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా శనివారం ఫీల్డ్ అసిస్టెంట్లు యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి వేల్పుల దేవేందర్ ఆధ్వర్యంలో మంథని ఫీల్డ్ అసిస్టెంట్లు రెవెన్యూ డివిజనల్ అధికారి తహసిల్దార్ ఎంపీడీవో కు డిమాండ్లతో కూడిన వినతి పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా వేల్పుల దేవేందర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో గత 20 సంవత్సరాలుగా ఉపాధి హామీ పథకంలో ఫీల్డ్ అసిస్టెంట్లు చాలీ చాలని వేతనాలతో జీవితాలను గడుపుతున్నామని మా యొక్క సేవలను గత ప్రభుత్వాలు పట్టించుకోకపోవడం బాధాకరమని అన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఫీల్డ్ అసిస్టెంట్లకు పే స్కేల్ వర్తింపజేస్తూ వేతనాలు పెంచి ఉద్యోగ భద్రత కల్పిస్తామని పేర్కొనడం జరిగింది.కావున ప్రభుత్వ హామీని అమలు చేయాలని కోరారు.అలాగే జనవరి మాసం నుండి మూడు నెలలు వేతనాలు పెండింగ్లో ఉన్నాయని వెంటనే విడుదల చేయాలని కోరారు.ఉపాధి హామీలో పనిచేస్తున్న మిగతా అన్ని స్థాయిల ఉద్యోగుల మాదిరిగానే ఫీల్డ్ అసిస్టెంట్లను కూడా ఎఫ్ టి ఈ లుగా కన్వర్ట్ చేసి కనీస వేతనం 25వేల రూపాయలు ఇవ్వాలని విధి నిర్వహణలో మరణించిన ఫీల్డ్ అసిస్టెంట్ల కుటుంబాలకి పది లక్షల ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని తొలగించిన ఫీల్డ్ అసిస్టెంట్లను తిరిగి విధులలోకి తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమానికి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్ మద్దతు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మంథని మండల ఫీల్డ్ అసిస్టెంట్ల యూనియన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జెట్టి అర్జున్, తూండ్ల రాజమల్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, రమేష్,మొగిలి, ప్రవీణ్ దేవేందర్ రెడ్డి,రమాదేవి,పోచయ్య, వెంకటేష్ మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## పండ్లు, కూరగాయల గురించి అవగాహన

కొడిమ్యాల ప్రభాతవార్త:

పోషణ పక్షం కార్యక్రమంలో భాగంగా కొడిమ్యాల మండలం చెప్యాల గ్రామంలోని అంగన్వాడి కేంద్రాల్లో ఐసిడిఎస్ మల్యాల ప్రాజెక్టు వారి ఆధ్వర్యంలో పండ్లు, కూరగాయలు గురించి అదే విధంగా రోజు వారి వ్యాయామం యొక్క ప్రాముఖ్యతను గురించి తల్లి పిల్లలకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ సుధారాణి, అంగన్వాడీ టీచర్లు ఉమా, జ్యోతి, సుజాత, అంజలి, ఆశా కార్యకర్తలు సునీత, తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.



# మంథని వార్త

## శ్రీపాద ట్రస్టు ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

మంథని రూరల్ ప్రభాతవార్త:



మంథని మండలం పుట్టపాక గ్రామంలో శ్రీ వైద్య ఫౌండేషన్ సహకారంతో శ్రీపాద ట్రస్టు ఆధ్వర్యంలో శనివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరాన్ని మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ సందర్శించి రోగులకు అందిస్తున్న సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. పేద ప్రజల ఆరోగ్య అవసరాలను తీర్చేందుకు గ్రామాల్లో శ్రీపాద ట్రస్టు ఆధ్వర్యంలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు చాట్లపల్లి సంతోష్, సవాయి గట్టయ్య, ఎడ్ల శ్రావణ్, కన్నూరి రాజబాబు, సుదర్శన్, మారిశెట్టి కుమార్, రేపాక లక్ష్మణ్, హుస్సేని, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## పోస్టర్ ఆవిష్కరణ

మంథని ప్రభాతవార్త:



మంథని విద్యార్థి యువత కార్యాలయంలో వ్యవస్థాపక అధ్యక్షుడు కొండేల మారుతి అధ్యక్షతన భగవద్గీత ప్రవచనకారిని కొంజర్ల ఉషారాణి శ్రీకాంత్ దంపతులు హిందుత్వానికి సంబంధించిన పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 11 లక్షల 11 వేల 11 వందల 11 అక్షరాలు లెక్కించే కార్యక్రమం ప్రారంభించడం చాలా గొప్ప విషయమని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ సభ్యులు కొత్త శ్రీనివాస్ గుప్తా, మేడగోని రాజమోళి గౌడ్, గట్టు నాగన్న, తాటి బుచ్చయ్య గౌడ్, నాలమల్ల కృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

## జేఎన్టీయూ కాంట్రాక్ట్ అధ్యాపకుల సమ్మె

రామగిరి ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్రం లోని 12 విశ్వ విద్యాలయాలల్లో పని చేస్తున్న కాంట్రాక్టు అధ్యాపకుల్ని రెగ్యులరైజ్ చేయాలని కోరుతూ జేఎన్టీ యూ మంథని యంత్ర కళాశాలకు చెందిన కాం ట్రాక్టు అధ్యాపకులు, స్టేట్ కో ఆర్డినేటర్స్ పిలుపు మేరకు శనివారం నుండి నిరవధిక సమ్మెను చేపట్టారు. ఇందులో భాగంగా వారు మాట్లాడుతూ గత బీఆరెస్ ప్రభుత్వ హయాంలో లో అసెంబ్లీ సాక్షి గా కాంగ్రెస్లో ఉన్న మంత్రులైనటువంటి శ్రీధర్ బాబు , భట్టి విక్రమార్క,సీతక్క తమ డిమాండ్లు న్యాయబద్ధమైనవని చెప్పడం జరిగిందన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మా న్యాయబద్దమైన డిమాండ్లను విస్మరించడం జరిగిందని తెలిపారు. గత 16 నెలలుగా మేము అందరి మంత్రులకు,ప్రజా ప్రతినిధులకు, అధికారులకు వినతి పత్రాలు ఇవ్వడం జరిగిందని, కాని మాకు ఏలాంటి స్పందన రానందున గత వారం రోజులుగా వివిధ నిరసనలని తెలుపుతూ నేటి నుండి నిరవధిక సమ్మెను చేపట్టామని వారు పేర్కొన్నారు.

# ధర్మపురి వార్త

## హత్యకు గురైన శ్రీనివాస్ కుటుంబాన్ని ఆదుకుంటాం

**ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

ధర్మపురి, ప్రభాతవార్త:



ఉపాధి కోసం దుబాయ్ వెళ్లి కొద్దిరోజుల క్రితం హత్యకు గురైన స్వర్గం శ్రీనివాస్ కుటుంబాన్ని ప్రభుత్వ పక్షాన ఆదుకుంటామని ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. ధర్మపురి మండలం దమ్మన్నపేట గ్రామానికి చెందిన స్వర్గం శ్రీనివాస్ కొద్ది రోజుల క్రితం దుబాయిలో పాకిస్తాన్ కు చెందిన ఓ ఉన్మాది చేతిలో హత్యకు గురికాగా



మృతదేహం శనివారం స్వగ్రామానికి చేరుకుంది. లక్ష్మణ్ కుమార్ మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి అంత్యక్రియల్లో పాల్గొని స్వయంగా పాడెను మోశారు. అలాగే దహన సంస్కరణల కోసం జిల్లా కలెక్టర్ పక్షాన రూ.15 వేలతో పాటు తన వంతుగా రూ.10 వేలు కలిపి రూ.25 వేలు మృతుడి కుటుంబ సభ్యులకు అందించారు. అనంతరం లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ శ్రీనివాస్ హత్యకు గురవడం చాలా బాధాకరమని, ఇట్టి విషయం తెలిసిన వెంటనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు సంబంధిత అధికారులతో మాట్లాడి మృతదేహాన్ని తొందరగా వచ్చేలా కృషి చేయడం జరిగిందని పేర్కొన్నారు. మృతుడి కుటుంబ సభ్యులకు ప్రభుత్వం పక్షాన అన్ని విధాలుగా ఆదుకుంటామని, ఎన్నారై పాలసీ ద్వారా రూ. 5 లక్షలు ఎక్స్ గ్రేషియా తో పాటు కుటుంబ సభ్యులలో ఒకరికి ఔట్సోర్సింగ్ ఉద్యోగం ఇప్పిస్తామని హామీ ఇచ్చారు. అలాగే ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు సంగనభట్ల దినేష్, వేముల రాజేష్, చీపిరిశెట్టి రాజేష్ తదితరులున్నారు.

## విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో నిరసన



ధర్మపురి, ప్రభాతవార్త:

పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో హిందువులపై రోహింగ్యాలు దాడులకు పాల్పడుతున్నారని పేర్కొంటూ విశ్వవిందు పరిషత్ ఆధ్వర్యంలో శనివారం స్థానిక తహసిల్దార్ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విశ్వహిందూ పరిషత్ సభ్యులు మాట్లాడుతూ పశ్చిమ బెంగాల్లోని పలు ప్రాంతాల్లో జిహాదీలు హిందువులపై దాడులకు పాల్పడగా 12 మంది మరణించారని, 500 మంది గాయాల పాలయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. హిందువులపై దాడులు జరుగుతున్నప్పటికీ అక్కడి ప్రభుత్వం శాంతి భద్రతలు కాపాడడంలో పూర్తిగా విఫలమైందని వెంటనే రాష్ట్రపతి పాలన విధించాలని డిమాండ్ చేశారు. అనంతరం తహసిల్దార్ కృష్ణ చైతన్యకు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ బాధ్యులు కస్తూరి రాజన్న, వెలగందుల రవి, కలికోటి రాజేష్, ఆసం సురేష్, నలుమాసు శంకరయ్య, గాజు భాస్కర్, బెజ్జారపు లవన్, తిరమందాసు సత్యనారాయణ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ గూటికి బిఆర్ఎస్ నేత ఏలేటి చంద్రారెడ్డి

**కండువా కప్పి ఆహ్వానించిన ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

ఎండపల్లి, ప్రభాతవార్త:



మండలంలో రాజారాంపల్లికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు జగిత్యాల జిల్లా ఉపాధ్యక్షులు ఏలేటి చంద్రారెడ్డి శనివారం రోజున రాష్ట్ర ప్రభుత్వ విప్ ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆధ్వర్యం లో కండువా కప్పి కాంగ్రెస్ పార్టీ లోకి ఆహ్వానించడం జరిగింది, ఈ సందర్భంగా. వారు మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం లో చేపడుతున్న సంక్షేమ పథకాలు అభివృద్ధి పట్ల ,ఆకర్షితులై అభివృద్ధిలో భాగస్వామ్యం కావడం కోసం కాంగ్రెస్ లోకి రావడం జరిగిందని తెలిపారు,కాగా మరో వారంలో జరిగే బిఆర్ ఎస్ రజతోత్సవ వేడుకలకు సిద్ద మవుతున్న ఈ తరుణంలో బిఆర్ఎస్ సీనియర్ నేత పార్టీని వీడడం బిఆర్ఎస్ కు కొంత ఇబ్బంది కర పరిణామం అని విశ్లేషకులు అభిప్రాయ పడుతున్నారు, ఈ కార్యక్రమం లో పీసీసీ కార్యవర్గ సభ్యులు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాటిపర్తి శైలేందర్ రెడ్డి,వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ గుండాటి గోపిక జితేందర్ రెడ్డి,సోమిశెట్టి రమేష్,గాండ్ల చంద్రమోళి, గాజుల విజయ్, గెల్లు శ్రీనివాస్, మేకల సంతోష్ కుమార్,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలి

**-జిల్లా పశువైద్యాధికారి వేణుగోపాలరావు**

గొల్లపల్లి ప్రభాతవార్త :



పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను రైతులు విధిగా వేయించాలని జిల్లా పశు వైద్య, పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ వేణుగోపాలరావు అన్నారు. గొల్లపల్లి పశు వైద్యశాల ఆధ్వర్యం లో మండలంలోని రాఘవపట్నంలో శనివారం ఏర్పాటు చేసిన గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని జిల్లా పశుసంవర్ధక శాఖాధికారి ఆకస్మికంగా తనిఖీ చేశారు. వాక్సినేషన్కు సంబంధించిన రికార్డులను పరిశీలించారు నియమాలను పాటించాలని వ్యాక్సిన్ కోల్డ్ చైన్ మెయింటైన్ చేయాలని సిబ్బందికి సూచించారు అనంతరం వారు మాట్లాడుతూ మే నెల 15వ తేదీ వరకు పశువులకు గాలి కుంటు నివారణ టీకాలు మండల వ్యాప్తంగా వేయటం జరుగుతుందని రైతులు అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు. వెటర్నరీ డాక్టర్ రవీందర్ గ్రామంలోని పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు. ఈ కార్యక్రమం లో డైరీ ఫార్మ్ నిర్వాహకులు వెంగలదాసు మల్లేశం,కాసారపు అరవింద్ గౌడ్, పశువైద్యధికారి డాక్టర్ రవీందర్ ,లైవ్ స్టాక్ అసిస్టెంట్ సంధ్య , స్టాఫ్ నర్సయ్య, రవీందర్, శ్రీకాంత్ ,నిశాంత్ ,రమేష్ పాల్గొన్నారు.

## భూభారతి చట్టంపై అవగాహన సదస్సు

గొల్లపల్లి, ప్రభాతవార్త :

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన ఆర్వోఆర్ చట్టం, భూ భారతి పై గొల్లపల్లి మండల కేంద్రం లో సోమవారం ఏర్పాటు చేసిన అవగాహన సదస్సు కు రైతులు హాజరు అయ్యేలా కృషి చేయాలని తహశీల్దార్ వరందన్ పంచాయతీ కార్యదర్శుల ను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గొల్లపల్లి మండల పరిషత్ ఆఫీసులో పంచాయతీ కార్యదర్శుల తో శనివారం తహశీల్దార్ వరందన్ సమావేశం నిర్వహించారు. భూ భారతి చట్టం పై అవగాహన కల్పించేలా ముద్రించిన కరపత్రాలను పంచాయతీ కార్యదర్శులకు అందజేశారు రైతులందరికీ కరపత్రాలను అందజేసి గ్రామాలలోని రైతులందరినీ మండల కేంద్రం లో సోమవారం నిర్వహించే అవగాహన సదస్సులో పాల్గొనేలా గ్రామాలలో దప్పు చాటింపు చెయ్యాలని కార్యదర్శులను తహశీల్దార్ ఆదేశించారు

## సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

పెగడపల్లి , ప్రభాతవార్త:



ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులకు శనివారం నాయకులు పంపిణీ చేశారు. 97 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పెగడపల్లి మండల కేంద్రంలో ఏఎంసి చైర్మన్ బుర్ర రాములు గౌడ్, మండల నాయకులతో కలిసి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏం సి వైస్ చైర్మన్ సురకాంటి సత్తిరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు ఓరగల శ్రీనివాస్, మండల నాయకులు చాట్ల విజయభాస్కర్ ,సందీ మల్లారెడ్డి, తడగొండ రాజు పూసాల తిరుపతి, కడారి తిరుపతి ,చెట్ల కిషన్ చాట్ల ప్రశాంత్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

పెగడపల్లి, ప్రభాతవార్త:

మండలంలోని మద్దులపల్లి, బతికపల్లి, ఐతుపల్లి, ల్యాగలమర్రి , పెగడపల్లి, రాము బద్రుని పల్లి గ్రామాలలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రాములు గౌడ్ ,వైస్ ఛైర్మన్ సత్తిరెడ్డి, కమిటీ సభ్యులు కేంద్రాలను శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యపు కొనుగోలు కేంద్రాలలో ధాన్యాన్ని విక్రయించి మద్దతు ధర పొందాలన్నారు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని సూచించారు. కార్యక్రమంలో ఏపీఎం సమత ,కాంగ్రెస్ నాయకులు తిరుపతి, బలరాం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## మిత్రుల జ్ఞాపకార్థం పాఠశాలకు వాటర్ కూలర్ అందించిన మిత్ర బృందం

ఎండపల్లి, ప్రభాతవార్త:

మిత్రుల జ్ఞాపకార్థం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు 19,000



విలువగల వాటర్ కూలర్ ను మిత్ర బృందం,పాఠశాల ప్రధానోపాధ్యాయులు మండల విద్యాధికారి రామచంద్రం కు అందించారు,మండలంలోని గుల్లకోటలో 2016-17 పదవ తరగతి బ్యాచ్ విద్యార్థులు,వారి మిత్రుల జ్ఞాపకార్థం ఏదైనా చేయాలని గొప్ప సంకల్పంతోస్నేహానికి గుర్తుగా స్వర్గీయ చుంచు అజయ్, లక్కం సాహిత్ కుమార్ ల జ్ఞాపకార్ధం, వారి మిత్రులు వాళ్ళు చదువుకున్న పాఠశాలలో విద్యార్థులకు త్రాగు నీరు సౌకర్యం సరిగా లేదని గ్రహించిన మిత్ర బృందం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు ఒక వాటర్ కూలర్ వితరణ చేశారు, కాగా ప్రస్తుత సమాజంలో బంధాల మధ్య దూరం పెరుగుతున్న ఈ రోజుల్లో,స్వర్గీయ మిత్రుల జ్ఞాపకార్థం మిత్ర బృందం పాఠశాలకు వాటర్ కూలర్ ను వితరణ చేయడంతో అటు గ్రామస్తులు,ఇటు ప్రముఖులు,సామాజిక సేవ పరుల నుండి అభినందనలు వెలువెత్తుతున్నాయి,ఈ కార్యక్రమంలో ఉపాద్యాయ బృందం,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

ముత్తారం, ప్రభాతవార్త.

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందుకు ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యమాలు చేసిన ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షుడు బండారి సుధాకర్ డిమాండ్ చేశారు. శనివారం ముత్తారం తహశీల్దార్కు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో శనివారం వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి వస్తే 250 గజాల ఇంటి స్థలంతోపాటు 25వేల పెన్షన్ అందిస్తామని, హెల్త్కార్డులు, బస్సు పాస్లు, రైతు పాస్లు ఇస్తామని హామీ ఇచ్చారని, ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శులు మల్యాల శంకర్, ఇందారం లక్ష్మి, తూటి లక్ష్మయ్య, ఇట్టం గట్టయ్య, రాజయ్య తదితరులున్నారు.

# రైతులకు భూ భారతి.. సంపూర్ణ భరోసాను కల్పిస్తుంది

-జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

-సదస్సుకు అనూహ్య స్పందన..

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా భూ రెవెన్యూ శాఖ నిపుణులచే శాస్త్రీయ కోణంలో, భూ భారతి చట్టం (భూమి హక్కుల రికార్డు చట్టం 2025) రైతాంగానికి ఇంచు భూమి ఎక్కడ నష్టపోకుండా ప్రతి ఒక్క రైతుకు సంపూర్ణ భరోసాను కల్పిస్తుందని కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. శనివారం కరీంనగర్ జిల్లా హుజురాబాద్ పట్టణంలో ఏర్పాటు చేసిన రైతులు, విద్యావంతులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు అధిక సంఖ్యలో హాజరైయ్యారు. భూ భారతి అవగాహన సదస్సుకు జిల్లా కలెక్టర్‌తో పాటు అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, లక్ష్మి కిరణ్‌లు హాజరైయ్యారు. ఆశేశంగా తరలివచ్చిన రైతాంగాన్ని ఉద్దేశించి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ ప్రజల కోసం ప్రత్యేకించి రైతాంగం కోసం భూములపై పటిష్టమైన భరోసా కల్పించేందుకు ఈ చట్టాన్ని తీసుకురావడం జరిగిందన్నారు. ధరణీ పోర్టల్ లేని అనేక సమస్యలకు భూ భారతి చట్టం ద్వారా రైతులకు పరిష్కారం లభిస్తుందని కలెక్టర్ వివరించారు. రాష్ట్రంలోని నాలుగు మండలాల్లో పైలెట్ ప్రాజెక్టు కింద ఈ చట్టం అమలు చేస్తున్నారని, తదుపరి భూములకు సంబంధించిన సమస్యలపై రైతులు దరఖాస్తు



చేసుకోవచ్చని కలెక్టర్ సూచించారు. గతంలో ధరణీ వ్యవస్థ ఉన్నప్పుడు ఏదైన అభ్యంతరాలు ఉంటే.. భూ చట్టం ప్రకారంగా సివిల్ కోర్టుకు మాత్రమే వెళ్లవల్సి వచ్చేదని కలెక్టర్ గుర్తు చేసారు. ఈ భూ సమస్యలు పరిష్కరిస్తూ, అధికారులు జారీ చేసిన ఉత్తర్వులపై ఏవైన అభ్యంతరాలు ఉంటే భూ భారతి చట్టం ప్రకారం రైతులు అప్పీల్ చేసే అవకావం ఉంటుందని ఆమె అన్నారు. గతంలో తహసిల్దార్‌లు పరిష్కరించే చిన్న సమస్యలు సైతం కలెక్టర్ దగ్గరికి వచ్చేవని, ఆ విధానం వల్ల వేల సంఖ్యలో దరఖాస్తులు రావడం వాటిని పరిష్కరించడంలో జాప్యం జరిగేదని కలెక్టర్ అన్నారు. భూ భారతి చట్టం ద్వారా కింది స్థాయి అధికారులకు సైతం బాధ్యతలు అప్పగించడం జరిగిందని, దీని వల్ల రైతులకు భూమికి సంబంధించిన చిన్న చిన్న సమస్యలు మండల స్థాయిలో సత్వరం పరిష్కారం అవుతాయని కలెక్టర్ వివరించారు. నాడు ధరణీలో పరిష్కారం చేసుకుంటే 33మాడ్యుల్స్ పొందు పర్చాలని దీని వల్ల ఏ సమస్యకు, ఏ మాడ్యుల్‌లో దరఖాస్తు చేసుకోవాలో..? విషయం అర్ధంకాకుండా గతంలో ఉండేదని ఆమె అన్నారు. భూ భారతిలో నాలుగు మాడ్యుల్స్ మాత్రమే ఉండి, సులభమైన రీతిలో దరఖాస్తు ప్రక్రియ ఉంటుందని కలెక్టర్ పమేలా సత్పతి వెల్లడించారు. గతంలో భూ సమస్యల పరిష్కారానికి కింది స్థాయి అధికారులకు ఎటువంటి అధికారాలు లేనందుకు వేల సంఖ్యలో పెండింగ్‌లో ఉండేవని, ఆరు నెలల క్రితం అధికారాలను విభజించడం ద్వారా భూ సమస్యల పరిష్కారం ఇప్పుడు త్వరగా అవుతుందన్నారు. భూములకు సంబందించిన అనేక సమస్యలకు భూ భారతి చట్టం ఇప్పుడు ఒక శాస్త్రీయ కోణంలో దర్పణంలో చూపిస్తుందని, రైతుల సమస్యలకు పరిష్కారం దొరికిందన్నారు. నాడు ధరణిలో ఇలాంటి అవకాశాలు లేవని అన్నారు. ఈ భూభారతి చట్టం పేదలకు ఎంతో మేలు చేస్తుందని కలెక్టర్ తెలిపారు. రాష్ట్రంలో ఎంతో మంది మేధావులు అధికారులు, భూ భారతి చట్టానికి రూపకల్పన చేయడం జరిగిందన్నారు. హుజురాబాద్ రెవెన్యూ డివిజనల్ అధికారి రమేష్, తహసిల్దార్ కనకయ్యలు మాట్లాడుతూ భూ భారతి చట్టంలోని సెక్షన్‌లు, వాటి వివరాలపై రైతులకు అవగాహన సమగ్రంగా కల్పించారు. హుజురాబాద్ డివిజన్ పరిధిలో రైతులకు భూ సమస్యలపై ఏమైన సమస్యలు ఉంటే.. భూ భారతి చట్టానికి లోబడి పరిష్కారం చేస్తామని, భూ భారతిలో మూడంచల అప్పీల్ వ్యవస్థ ఉందని ఆర్డీవో రమేష్, తహసిల్దార్ కనకయ్యలు తెలిపారు. హుజురాబాద్ డివిజన్ పరిధిలోని రైతులకు ఏర్పాటు చేసిన సదస్సుకు అనుహ్య స్పందన లభించిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సంచాలకులు సునీత, వ్యవసాయ అధికారిని సునీత, పంచాయితీ శాఖ అధికారులు, రెవెన్యూ అధికారులు, వందలాది మంది పాల్గొన్నారు.

# అకాల నష్టం..

- ఈదురుగాలులు వర్షంతో ఇబ్బందులు
- రాలిపోయిన...తడిసిన దాన్యపు రాశులు
- మామిడి తోటలకు నష్టం
- ఆందోళన చెందుతున్న రైతన్నలు

సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త ః

జిల్లాలో వాతవరణం మారింది. శుక్రవారం సాయంత్రం జిల్లాలో పలుచోట్ల ఈదురుగాలులతో కూడిన వర్షం పంటలను దెబ్బతీసింది. యాసంగి వరి కోతలు జోరందుకుంటున్న తరుణంలో అకాల వర్షాలు అన్నదాతలను కుదిపేస్తున్నాయి. రెండు రోజుల పాటు వర్షాలు కురుస్తాయని వాతవరణ శాఖ ప్రకటించడంతో రైతులు కలవర పడుతున్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో యాసంగి వరి కోతలు ఇప్పుడిప్పుడే ఊపందుకుం టున్నాయి. కొద్దిగా ముందు సాగు చేసిన రైతులు తమ వరి కోతలను కోసి కొనుగోలు కేంద్రాలకు దాన్యాన్ని తరలిస్తున్నారు. ఇంకా కల్లాల్లోనే దాన్యపు రాశులు ఉండగా పలు చోట్ల కొనుగోలు కేంద్రాలలో ఉన్న దాన్యం అకాల వర్షానికి తడిసి పోయింది. చాల చోట్ల మామిడి తోటలకు నష్టం జరిగింది. ఈదురు గాలులకు చెట్లకు చెట్లు కూలిపోవడంతో రైతులు ఆవేదన చెందుతు న్నారు. ఈ యాసంగి సీజన్‌లో జిల్లాలో 3 లక్షల మెట్రిక్ టన్నులకు పైగా దాన్యం సేకరణ లక్ష్యంగా అధికారులు పెట్టుకున్నారు. జిల్లాలో ఒక లక్షా 78 వేల ఎకరాల్లో రైతులు వరి పంటను సాగు చేశారు. మండుతున్న ఎండలకు భూగర్భ జలాలు సిరిసిల్ల ప్రాంతంలో అడుగంటి పంటలు ఎండిపోతున్నాయని రైతులు ఆందోళనకు గురవుతుండగా పలు ప్రాంతాలలో సాగునీటిని అధికారులు విడుదల చేశారు. పంట కోసే సమయంలో అకాల వర్షం, ఈదురుగాలులు రైతులను ఆగమాగం చేస్తున్నాయి. గంభీరావుపేట మండలం కొత్తపేట, రాజుపేట గ్రామాలలో ఈదురుగాలులతో కూడిన రాళ్లవాన భీభత్సం సృష్టించింది. వడగళ్ల వానకు వందల ఎకరాల్లో పంట నష్టం వాటిల్లింది. అలాగే ముస్తాబాద్ మండలం పోత్గల్, గూడెం, నామాపూర్ దాన్యం కొనుగోలు కేంద్రాలలో ఉన్న దాన్యం తడిసిపోయింది. ఈదురుగాలులకు మామిడి తోటలు చెట్లతో సహ కూలిపోయాయి. రుద్రంగి, ఇల్లంతకుంట మండలాల్లో కూడ అకాల వర్షంతో రైతులు ఇబ్బందులకు గురయ్యారు. వడగళ్ల



వర్షానికి జరిగిన పంట నష్టాన్ని జిల్లా వ్యవసాయ శాఖ అధికారులు శనివారం పరిశీలించారు. ముస్తాబాద్ మండలం మద్దికుంట, మొర్రాయిపల్లిలో పంట నష్టాన్ని పరిశీలించారు. మామిడి తోటలకు జరిగిన నష్టాన్ని కూడ పరిశీలించారు. ముస్తాబాద్, గంభీరావుపేట మండలాల్లో 23 మంది రైతులకు చెందిన 44 ఎకరాల్లో మామిడి తోటలకు నష్టం జరిగిందని ఉద్యాన వన అధికారులు తెలిపారు. పంట నష్టాన్ని వ్యవసాయ శాఖ అధికారి, విస్తరణ అధికారులు అంచాన వేసి నివేదికను ప్రభుత్వానికి పంపించనున్నారు. అకాల వర్షానికి పంటలు నష్టపోయిన రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని రైతులు కోరుతున్నారు.

# రాజన్నను దర్శించుకున్న జిల్లా ఎస్పీ

వేములవాడ, ప్రభాతవార్త.

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారిని శనివారం జిల్లా ఎస్పీ మహేష్ బి గితే కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. స్వామివారికి కోడె మొక్కులు చెల్లించుకొని గర్భాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. దర్శనం అనంతరం అద్దాల మండపంలో ఆలయ అర్చకులు వేదోక్త ఆశీర్వచనం చేయగా, ఆలయ ఈవో వినోద్ రెడ్డి స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ సిఐ వీర ప్రసాద్, ఎస్‌పిఎఫ్ పోలీసులు ఉన్నారు.



యాసంగి పంట కొనుగోలుకు

# ప్రణాళిక బద్ధంగా చర్యలు

రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి

సన్న బియ్యం సరఫరా, ధాన్యం కొనుగోలుపై వీడియో కాన్ఫరెన్స్

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:







యాసంగి పంట కొనుగోలుకు ప్రణాళికబద్ధంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. శనివారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, సన్న బియ్యం సరఫరా, ధాన్యం కొనుగోలుపై పౌరసరఫరాల శాఖ కమిషనర్ డిఎస్.చౌహాన్‌తో కలిసి జిల్లా కలెక్టర్‌లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, అదనపు కలెక్టర్ డి.వేణుతో కలిసి సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి పాల్గొన్నారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ అకాల వర్షాలు కారణంగా రైతులు నష్టపోకుండా నాణ్యమైన ధాన్యాన్ని వేగవంతంగా కొనుగోలు చేయాలని మంత్రి సూచించారు. దేశంలో అత్యధికంగా వరి పంట పండిస్తున్న రాష్ట్రంగా తెలంగాణ ఆవిర్భవించిందని, వానాకాలంలో 153 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం, యాసంగిలో 127.5 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం పంట పండిరదని అన్నారు. వానాకాలం పంట కొనుగోలు సజావుగా ఎటువంటి ఇబ్బందులు లేకుండా నిర్వహించినందుకు కలెక్టర్లకు, అదనపు కలెక్టర్ లు, పౌర సరఫరాల అధికారులకు, ఇతర సిబ్బందికి మంత్రి అభినందనలు తెలిపారు. వాన కాలం కంటే అదనంగా యాసంగి సీజన్ లో 70 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయాల్సి ఉంటుందని మంత్రి తెలిపారు. ధాన్యం కొనుగోలు అంశంపై జిల్లా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించి ప్రత్యేకంగా మానిటర్ చేయాలని అన్నారు.!! రైస్ మిల్లర్లు తాళ్ళు, తరుగు పేరు మీద ఎటువంటి కోతలు లేకుండా జాగ్రత్తలు పాటించాలని అన్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా జరిగేందుకు అధిక ప్రాధాన్యత అందించాలని , దీనికి అనుగుణంగా జిల్లాలలో ఐకెపి, ప్యాక్స్ కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలలో అవసరమైన మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లాలలో ఎక్కడైనా కొనుగోలు కేంద్రాలలో మౌలిక వస్తువుల కొరత ఉంటే కలెక్టర్లు వాటిని కొనుగోలు చేయవచ్చని మంత్రి తెలిపారు. భారత ఆహార సంస్థ మార్గదర్శకాలు ప్రకారం నూకల శాతం 25 దాటకుండా చూడాలని అన్నారు. ప్రభుత్వం అందించే ధర కంటే అధికంగా అందిస్తే మాత్రమే రైతులు ప్రైవేట్ గా బియ్యం అమ్ముకోవాలని, తక్కువ ధరకు ఎట్టి పరిస్థితుల్లో అమ్మడానికి వీలు లేదని అన్నారు. మన రాష్ట్రంలో అత్యధిక జనాభా దొడ్డు బియ్యం తినడం ఆపేసారని, దీనిని గమనించి రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం 84 శాతం జనాభాకు ఉచితంగా సరఫరా చేసే కార్యక్రమం చేపట్టామని అన్నారు. సన్న బియ్యం సరఫరా పంపిణీ విజయవంతం అవుతుందని, పేదలు, ప్రజలు సన్న బియ్యం సంతోషంతో స్వీకరిస్తున్నారని, 84 శాతం జనాభా ఆహార భద్రతను సుస్థిరత ఏర్పడిరదని అన్నారు. 13 వేల కోట్లు ఖర్చు చేసి 30 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని రేషన్ కార్డుదారులకు ఉచితంగా పంపిణీ చేస్తున్నామని, ప్రభుత్వానికి మంచి పేరు వచ్చేలా చూడాలని అన్నారు. నీటిపారుదల ప్రాజెక్టుల పరిధిలో ఎక్కడైనా త్రాగు నీటి సరఫరా ఇబ్బందులు, కొరత ఎక్కడైనా ఉంటే సమాచారం అందించాలని, వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తామని మంత్రి పేర్కొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, పెద్దపల్లి జిల్లాలో యాసంగి పంట సీజన్ లో 4.5 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యంగా పెట్టుకున్నామని, వీటిలో సన్న రకం ధాన్యం 1.5 లక్షల మెట్రిక్ టన్నులు ఉంటుందని కలెక్టర్ తెలిపారు. పెద్దపల్లి జిల్లాలో రైస్ మిల్లర్లతో కూడా ఎటువంటి సమస్యలు లేవని 100 మంది రైస్ మిల్లర్లు బ్యాంక్ గ్యారంటీ లతో సిద్దంగా ఉన్నారని, రైస్ స్టోరేజీ, మిల్లింగ్ కు ఎటువంటి సమస్య లేదని అన్నారు. కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు అవసరమైన శిక్షణ అందించామని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి రాజేందర్, జిల్లా సహకార అధికారి శ్రీమాల, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గండి వేంకటేశ్వర స్వామి ఉత్సవాలు.

పుణ్యహవచన అంకురార్పణ తో ప్రారంభం

సారంగాపూర్ ప్రభాత వార్త :

మండలం లో నీ రేచపల్లి. గ్రామ శివారు లో స్వయంభూ గా వెలసిన గండి వేంకటేశ్వర స్వామి ఉత్సవాలు. శనివారం అంగరంగ వైభవంగా ఉదయంవిశ్వక్సేన ఆరాధన,పుణ్యాహవాచనము, రక్షాబంధనము, అంకురార్పణ, అగ్నిప్రతిష్ఠ, యాగశాల ప్రవేశము, చతుఃస్థానార్చన, జల క్షీ ర దధ్యాధివాసము, పూర్ణాహుతి పూజ కార్యక్రమాలు చేపట్టారు తేది 1842025 శుక్రవారము నుండితేది 20.4.2025 ఆదివారము వరకు అత్యంత వైభవముగా నిర్వహిస్తున్నట్లు అర్చకులు తెలిపారు తేది 18.04 .2025 శుక్రవారం రోజున : ఆలయ శిఖరము, శ్రీ అభయాంజనేయస్వామి వారి విగ్రహ శోభాయాత్ర నిర్వహించారు తేది 19.04.2025 శనివారం ఉదయం 900 గరౌలకు:విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచనము, రక్షాబంధనము, అంకురార్పణ, అగ్నిప్రతిష్ఠ, యాగశాల ప్రవేశము, చతుఃస్థానార్చన, జల క్షీ ర దధ్యాధివాసము, పూర్ణాహుతిసాయంత్రం 500 గం.లకు : నిత్యహోమము, ప్రతిష్ఠామూర్తులకు ఫల, పుష్ప, ధాన్య, శయ్యాధివాసము, పూర్ణాహుతి, తీర్థప్రసాద వితరణ పూజ కార్యక్రమాలు చేపట్టారు తేది 2004-2025 ఆదివారం ఉౌ 700 గరౌలకు : ప్రతిష్ఠాంగన్యాస హోమములుఉౌ గరౌ 945 నౌలకు : ఉత్తరాషాఢ నక్షత్రయుక్త మిధునలగ్న సుముహూర్తమున యంత్ర ప్రతిష్ఠ, మహాపూర్ణాహుతి, కుంభప్రోక్షణ, మహదాశీర్వచనము, పండిత సన్మానము, తీర్థప్రసాద వితరణ పూజ కార్యక్రమాలు ఉంటాయని అర్చకులు తెలిపారు. గండి వేంకటేశ్వర స్వామి ఆలయం శిధిలావస్థలో ఉంటే దానిని గ్రామస్తులు భక్తులు అందరి సహకారాల తో నూతనంగా గుడి ఏర్పాటు చేశారు, గుడి పక్కన దాతల సహకారంతో అభయ ఆంజనేయ స్వామి విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నారు. ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు, భక్తులు తెలిపారు

## నేడు పలు గ్రామాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం

మల్యాల, ప్రభాతవార్త:

మల్యాల మండలం పోతారం విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో ఈనెల 20 న ఆదివారం విద్యుత్ ఫీడర్ల మరమ్మతు పనులు చేపడుతున్నట్లు , దీని మూలంగా సబ్ స్టేషన్ పరిధిలోని పోతారం, రాజారం గ్రామాలలో ఉదయం 8 గంటల నుండి 11 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని రామన్నపేట విద్యుత్ అసిస్టెంట్ ఇంజనీర్ ఆకునూరి శ్రీనివాస్ తెలిపారు, మరమ్మతు పనుల దృష్ట్యా ఏర్పడ్డ అంతరాయానికి వినియోగదారులు సహకరించాలని ఏఈ శ్రీనివాస్ కోరారు,

## రెండు మండలాల కార్యకర్తలతో సమావేశం

గోదావరిఖని, ప్రభాతవార్త:

గోదావరిఖనిలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో పాలకుర్తి, అంతర్గాం మండలాల కార్యకర్తలతో రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్!! శనివారం సమావేశాన్ని నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అనేక సంక్షేమ పథకాలను ప్రతి కుటుంబానికి చేరవేయడం ప్రతి కార్యకర్త బాధ్యతని తెలిపారు. ముఖ్యంగా పేదల కోసం అందుబాటులో ఉంచిన సన్న బియ్యం పథకం గురించి ప్రజలకు వివరించి, లబ్ధిదారులకు ఏదైనా సమస్యలు ఉంటే వెంటనే దృష్టికి తీసుకురావాలని సూచించారు. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు, పథకాలు గ్రామ స్థాయిలో ప్రతి ఒక్కరికీ అందేలా చర్యలు తీసుకోవాలని, కార్యకర్తలు, ప్రజలతో సన్నిహితంగా ఉండి, వారి సమస్యలను పరిష్కరించేందుకు ముందుండాలని సూచించారు.

## అంగన్‌వాడీ కేంద్రాల్లో పోషణ్ పక్వాడా

గోదావరిఖని, ప్రభాతవార్త:

రామగుండం ప్రాజెక్ట్ జనగామ సెక్టార్ జనగామ 2, 3, తారకామనగర్ 2, ఐబి కాలనీ అంగన్‌వాడీ కేంద్రాలలో పోషణ్ పక్వాడా కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణులకు శ్రీమంతాలు, పిల్లలకు అన్నప్రాసన నిర్వహించారు. ఈసిసిఇలో భాగంగా పిల్లలకు గ్రాడ్యుయేషన్ డే నిర్వహించి, అసైన్మెంట్ కార్డులను అందజేశారు. సెక్టార్ సూపర్వైజర్ సరస్వతి పాల్గొని గర్భిణీలకు, పిల్లలకు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు, బి.రాజ్యలక్ష్మి ౖ, కె.అరుణ, బి.మంజుల, బి.సరోజ తదితరులున్నారు.

## సింగరేణి సిఅండ్ఎండికి అభినందనలు తెలిపిన ఎఐటియుసి

గోదావరిఖని, ప్రభాతవార్త:

సింగరేణి సిఅండ్ఎండి ఎన్.బలరాం నాయక్‌ను శనివారం హైదరాబాద్‌లోని సింగరేణి భవన్‌లో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి అభినందనలు తెలిపారు. ఒడిశాలో నైనీ బగ్గు బ్లాక్ ప్రారంభం సింగరేణి చరిత్రలో ఒక ముఖ్య ఘట్టమని అన్నారు. ఇదొక దేశవ్యాప్త విస్తరణకు నాందని అన్నారు.

## ఘనంగా శాటిలైట్ టెక్నాలజీ డే వేడుకలు

గోదావరిఖని, ప్రభాతవార్త:



సింగరేణి హైస్కూల్ సెక్టార్ 2 నందు ఘనంగా శాటలైట్ టెక్నాలజీ డే 2025 ఆర్యభట్ట కృత్రిమ ఉపగ్రహం ప్రవేశపెట్టి నేటితో సరిగ్గా 50 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఇస్రో ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న శాటిలైట్ టెక్నాలజీ డే వేడుకలను సింగరేణి సెక్టార్ 2 పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులు సాంకేతిక అంతరిక్ష పరిజ్ఞానాన్ని పెంచుకోవాల్సిందిగా సూచించారు. అదేవిధంగా సైన్స్ ఉపాధ్యాయులు ఆర్యభట్ట ఉపగ్రహం గురించి ఎన్నో విషయాలను తెలియజేశారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని నిర్వహించిన వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్‌ఛార్జి హెడ్మిస్ట్రెస్ స్వర్ణలత, రాధిక, సుజాత, శ్రీలత, రేష్మ, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## దేశంలో పేట్రేగిపోతున్న మతోన్మాదం

సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం

పెద్దపల్లి, ప్రభాతవార్త:

దేశంలో మతోన్మాదం పేట్రేగిపోతుందని సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం అన్నారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలో రన్ ఫర్ జీసెస్ కార్యక్రమంలో భాగంగా ఐటిఐ గ్రౌండ్ నుండి అయ్యప్ప టెంపుల్, పెద్ద మసీద్ మీదుగా జెండా చౌరస్తా వరకు శనివారం ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మతోన్మాదం పేరుతో దేశంలో అశాంతి నెలకొందని, మతోన్మాద పేరుతో మరణహోమం జరుగుతున్న నేపథ్యంలో మనం రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరుని మీద ఉందన్నారు. భజరంగ్ దళ్, విశ్వహిందుపరిషత్, సంఘ్ పరివార్ శక్తులు చర్చిలపై దాడులు, క్రిస్టియన్ వారిపై దాడులు కొనసాగుతున్నాయని, రాజ్యాంగ హక్కులను కాలరాస్తున్నారని, అందుకని మనం స్వేచ్ఛగా బ్రతకాలంటే రాజ్యాంగం కాపాడుకోవాలని పిలుపునిచ్చారు.

## గీట్ల ముకుంద రెడ్డికి ఘన నివాళి

పెద్దపల్లి, ప్రభాతవార్త:



పెద్దపల్లి మాజీ శాసన సభ్యులు గీట్ల ముకుంద రెడ్డి వర్ధంతిని మా ర్కెట్ రోడ్ బస్టాండ్‌లో శని వారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ముకుంద రెడ్డి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళిఅర్పించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు దూడపాక ఊదలు, కారంగుల శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు అరగొండ రాజ్ కుమార్, గుర్రం స్వరూప, సిరిసేటి సమ్మయ్య, గుర్రం రవి, మోటపోతుల మొండయ్య, పెంట ప్రభాకర్, రాములు, సమ్మయ్యలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు కారెంగుల శ్రీనివాస్ నాయకులు మాట్లాడుతూ పెద్దపల్లి ఎమ్మెల్యేగా మూడు సార్లు గెలిచిన ఏకైక వ్యక్తి గీట్ల ముకుంద రెడ్డి అని అన్నారు. ఆయన ప్రజలకు చేసిన సేవలను ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు.

## కెజిబివిని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎంఇఓ

ముత్తారం, ప్రభాతవార్త.

ముత్తారం మండల కేంద్రంలోని కెజిబివి పాఠశాలను ముత్తారం ఎంఇఓ హరి ప్రసాద్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల పరిసరాలు, వంట గది, తరగతి గదులు, మరుగుదొడ్లను పరిశీలించారు. విద్యార్థులకు పాఠశాలలో ఎదురవుతున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్న భోజన నాణ్యతను పరిశీలించారు. అదేవిధంగా విద్యార్థులు మాథ్స్, ఇంగ్లీష్, సైన్స్‌లో స్కిల్స్ ఎలా డెవలప్ చేసుకోవాలని అవగాహన కల్పించారు.



## నేడు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు

గోదావరిఖని, ప్రభాతవార్త:

గోదావరిఖని టిడిపి, టిఎన్‌టియుసి కార్యాలయంలో పార్టీ జాతీయ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలను నిర్వహించడం జరుగుతుందని, అదేవిధంగా పార్టీ సభ్యత్వ నమోదు కార్డులను పంపిణీ చేయడం జరుగుతుందని టిడిపి నాయకులు నిమ్మకాయల ఏడుకొండలు, ముదిగంటి దామోదర్ రెడ్డి, పెగడపల్లి రాజనర్సు, బెక్కం వీరేందర్ తెలిపారు. శనివారం వారు మాట్లాడుతూ ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా వేజెంట్ల కిషోర్ బాబు హాజరవుతున్నారని తెలిపారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## 24న జాబ్ మేళా నిర్వహణ

జిల్లా ఉపాధి అధికారి వై.తిరుపతిరావు

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

జిల్లాలోని నిరుద్యోగ యువకులకు శ్రీరామ ఖైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేట్ లిమిటెడ్‌లో ఉద్యోగాలు కల్పించుటకు ఈనెల 24న గురువారం రూమ్ నెంబర్ 225 నూతన కలెక్టర్ భవన సముదాయంలో గల జిల్లా ఉపాధి కార్యాలయంలో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారి వై. తిరుపతి రావు!! శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. శ్రీరామ ఖైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేట్ లిమిటెడ్ పెద్దపల్లి సంస్థలో 12 మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ పోస్టులు ఖాళీలు ఉన్నాయని, పోస్టులకు (పురుషులు, స్త్రీలు), ఏదైనా డిగ్రీ, ఎంబిఎ ఉత్తీర్ణత సాధించిన వారు అర్హులని, వీరి వయస్సు 2530 లోపు ఉండాలని తెలిపారు. పోస్టులు పెద్దపల్లి ప్రాంతంలో ఉన్నాయని, వేతనం నెలకు 18500 ఉంటుందని అన్నారు. ఆసక్తి ఉన్న వారు ఈ నెల 24న ఉదయం 11 గంటల సర్టిఫికేట్స్ జిరాక్స్‌లతో రూం 225 నూతన కలెక్టర్ భవన సముదాయంలో, పెద్దకల్వల పెద్దపల్లి మొదటి అంతస్తులో వచ్చి తమ పేరు నమోదు చేసుకోవాలని, మరిన్ని వివరాలకు 9652953759, 8985336947నందు సంప్రదించాలని జిల్లా ఉపాధి అధికారి వై.తిరుపతిరావు ఆ ప్రకటనలో తెలిపారు.

## సింగరేణి సిఅండ్ఎండికి సన్మానం

గోదావరిఖని, ప్రభాతవార్త:



ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ అన్నారు. సింగరేణి సిఅండ్ఎండి ఎన్.బలరాం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్స్‌లో అధికారులు, నాయకులతో కలిసి ఆయన పాల్గొన్నారు. ముందుగా సింగరేణి సిఅండ్ఎండిని ఆయన సన్మానించారు. అనంతరం మాట్లాడుతూ ఒడిశాలో నైనీ బొగ్గు బ్లాక్ ప్రారంభం సింగరేణి చరిత్రలో ఒక ముఖ్య ఘట్టమని, సింగరేణి 136 ఏళ్ల చరిత్రలో తొలిసారిగా ఇతర రాష్ట్రంలో అడుగుపెట్టడం గర్వకారణమని అన్నారు. ఈ అవకాశాన్ని సాకారం చేయడంలో కీలక పాత్ర పోషించిన సింగరేణి సిఅండ్ఎండికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ వికాస్ కుమార్, పలువురు అధికారులు, యూనియన్ నాయకులు పాల్గొన్నారు

## జలంధర్ ను సన్మానించిన ప్రసన్న హరికృష్ణ

కొడిమ్యాల ప్రభాతవార్త:



జాట్ సినిమాలో రైతు పాత్ర లో నటించిన జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం కేంద్రానికి చెందిన పర్లపల్లి జలంధర్ ను శనివారం రోజున ప్రసన్న హరికృష్ణ శాలువాతో సన్మానించారు. జాట్ సినిమాలు రైతు పాత్రలో నటించి చాలా ప్రతిభ కనబరిచినారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో భారాస మండల అధ్యక్షులు పులి వెంకటేష్ గౌడ్, అసోసియేట్ డైరెక్టర్ బొజ్జ పవన్, మహేష్, నాయకులు శ్రీనివాస్, మహేష్, స్వామి, అబ్దుల్ షుకూర్, కాయిత రాజు, గరిగంటి మల్లేశం, పిట్టల శ్రీనివాస్, కాసారపు తిరుపతి, రమేష్, అరవింద్ తదితర నాయకులు ఉన్నారు.

## అంగన్వాడి ల ఆధ్వర్యంలో పోషణ పక్షం, అన్న ప్రసన్న కార్యక్రమం..

బీర్ పూర్ ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం ధర్మపురి ప్రాజెక్ట్ బీర్పూర్ సెక్టార్ పరిధిలో తుంగూరు గ్రామపంచాయతీలో సిడిపిఓ శ్రీమతి బి వాణిశ్రీ మరియు సూపర్వైజర్ శైలజ ఆధ్వర్యంలో పోషణ పక్వాడ్ భాగంలో ఈరోజు షెడ్యూల్ ఆకుకూరలు కూరగాయలు పండ్లు వాటి పోషక విలువల ప్రాముఖ్యత గురించి తల్లులకు తెలియ చేశారు ..సిడిపిఓ మాట్లాడుతూ సీజనల్ లో వచ్చే ప్రతి పండ్లు కూరగాయలు ఆకుకూరలు ప్రతిరోజు మన ఆహార పదార్ధంలో ఉండేలా చూసుకోవాలని తల్లులు తగిన జాగ్రత్తలు తీసుకుని ఆహారం పట్ల శ్రద్ధ వహిస్తే ఆ కుటుంబ సభ్యులు అందరూ కూడా ఆరోగ్యంగా ఉంటారని తెలియజేశారు..అలాగే పరిశుభ్రమైన వాతావరణంలో పరిశుభ్రంగా కూరగాయలు ఉప్పునీటితో కడిగి పోషక విలువలు వృధా కాకుండా వంట చేయడం వల్ల కూడా పోషక విలువలు వృధా కాకుండా ఉంటారనీ తెలియజేయడం జరిగింది...సూపర్వైజర్ శైలజ మాట్లాడుతూ అంగన్వాడి సెంటర్ లో పోషక విలువ లు అందజేయడం జరుగుతుంది అందరూ తల్లులు వారి పిల్లలను తప్పకుండా మూడు నుంచి ఐదు సంవత్సరంల వరకు అంగన్వాడి సెంటర్ కి పంపించాలని వాళ్ల శారీరక, మానసిక, సాంఘికంగా అభివృద్ధి చెందుతారని మరి భవిష్యత్తుకి తొలి పునాది ఇక్కడే పడుతుందని వారు తెలియజేశారు. కార్యక్రమంలో భాగంగా 7 నెలలు నిండిన కమ్మల విహాన్వి కి అన్నప్రాసన జరిపించారు .. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామా అంగన్వాడీ టీచర్స్ రమాదేవి,గంగా లక్ష్మి ్మ,విజయలక్ష్మి ్మ ఏఎన్ఎం ఇందిరా, అరుణ , ఆశ వర్కర్లు రేవతి,వరలక్ష్మి ్మ, పుష్పలత,జమున మరియు స్కూల్ టీచర్స్ పాల్గొన్నారు.

## పేద ప్రజల అభ్యున్నతే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

### ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

పేద ప్రజల అభ్యున్నతే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష యమని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పేర్కొన్నారు..జగిత్యాల మోతే పార్టీ కార్యాలయం లో ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ శనివారం విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూజగిత్యాల పేద ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రకాల సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని పేర్కొన్నారునూక పల్లి నర్సింగాపూర్ గ్రామ శివారులో సర్వే నెంబర్లు 172 ,183 192, 193, 194198 ,421 428 437 సర్వేనెంబర్ లను గతంలో అర్బన్ హౌసింగ్ కాలనీగా ఏర్పడి చేసి ఇందిరమ్మ ఇల్లు నిర్మాణాలు చేపట్టారని వాటిని నేడు జగిత్యాల మున్సిపల్ లో కలపడం జరిగింది అన్నారు.గతంలో నూక పల్లి అర్బన్ హౌసింగ్ కాలనీని గ్రామపంచాయతీగా ఏర్పాటు చేయడం లేదా మున్సిపల్ లో కలపకపోవడం వల్ల అభివృద్ధి కాలేదు గత టిఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రతి నియోజకవర్గానికి 1500 ఇండ్లు మంజూరు అయ్యాయి జగిత్యాల నూకపల్లి డబల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం గత ప్రభుత్వం లో నిధుల లేమితో ఆలస్యం అయిందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని డబల్ బెడ్ రూమ్ ఇండ్ల విషయంలో కలిసి విన్నవించగా 32 కోట్లు మంజూరు చేశారు. 18 కోట్లతో మౌలిక వసతులు 14 కోట్లతో నీటి సదుపాయం కల్పించడం జరిగింది. నూక పల్లి నర్సింగాపూర్ పరిసర ప్రాంత సర్వే నెంబర్లు జగిత్యాల మున్సిపల్ లో కలపడం కోసం క్యాబినెట్ ఆమోదం తెలిపి గవర్నర్ కు పంపగా గవర్నర్ ఆమోదం తెలిపారని, అసెంబ్లీ లో మంత్రి శ్రీధర్ బాబు ప్రవేశ పెట్టారని అన్నారు.ఈ 15 తేదీ ఏప్రిల్ లో రాజపత్రం గెజిట్ రావడం జరిగింది అని అన్నారు.గెజిట్ ద్వారా జగిత్యాల ఇందిరమ్మ ఇండ్ల కాలనీకి జగిత్యాల మున్సిపల్ ద్వారా నిధులు కేటాయించవచ్చని అవసరమైన సిబ్బందిని ఇతర వతులు ఏర్పాటు చేసే అవకాశం లభిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్లు గిరి నాగభూషణం, అడువాల జ్యోతి లక్ష్మణ్, గోలి శ్రీనివాస్, నాయకులు క్యదాసు నాగయ్య, బాల ముకుందం, పంబాల రాము, డిష్ జగన్, కోరే గంగమల్లు ,కూసరి అనిల్, వీరబత్తిని శీను, క్యదాసు నవీన్, వద్ది రామ్మోహన్రావు ,అల్లే గంగాసాగర్ ,పిట్ట ధర్మరాజు, దాసరి ప్రవీణ్, కొలగాని సత్యం, సుధాకర్, ప్రభాత్ సింధు ఠాగూర్, సుమన్ రావు, కత్రోజ్ గిరి, రంగు మహేష్ కూతురూశేఖర్, గట్టు రాజు, రవిశంకర్,నాయకులు పాల్గొన్నారు.



## జిల్లా స్థాయి క్విజ్ పోటీలకు ఎంపికైన బీర్పూర్ మండల విద్యార్థులు.

బీర్ పూర్ ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలంలోని జెడ్ పి హెచ్ ఎస్ బీర్పూర్ ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన క్విజ్ పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులు జిల్లా స్థాయి క్విజ్ పోటీలకు ఎంపికైనట్టు ఎంఈఓ నాగభూషణం తెలియజేశారు. ఉత్తమ ప్రతిభ కనబరిచి ఎంపికైన విద్యార్థులు బి.రిశ్విత జడ్పీహెచ్ఎస్ నరసింహులపల్లి, యు.మనోజ్ జెడ్పిహెచ్ఎస్ కొల్వాయి, జి.మానసూరి జడ్పీహెచ్ఎస్ తుంగూరు, కే.రిషి వర్ధన్, ఎం.హర్షత్, ఎన్.శ్రీమన్ సాయి, ఎంపీపీ ఎస్ బీర్పూర్ విద్యార్థులు క్విజ్ కాంపిటీషన్లో ఉత్తమ ప్రతిభ కనబరిచారు. ఎంపికైన విద్యార్థులు సోమవారం రోజు జిల్లా స్థాయి లో డి సి బి ఆఫీస్ లో నిర్వహించబోయే క్విజ్ కాంపిటీషన్లో పాల్గొంటారని తెలిపారు. క్విజ్జ్ కాంపిటీషన్లోఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు మండల విద్యాధికారి ఎంఈఓ నాగభూషణం అభినందించారు.

## కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ లక్ష్మీ ్మపూర్ గ్రామ నాయకులు ఆడమల సత్తిరెడ్డి చిన్నమ్మ మారు భాగ్యమ్మ అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ వెంట నాయకులు బాల ముకుందం నక్కల రవీందర్ రెడ్డి నారాయణరెడ్డి చెరుకు జాన్ పురీపాటి రాజిరెడ్డి ఏలేటి రాజిరెడ్డి చంద్రారెడ్డి వెంకట రెడ్డి తదితరులు ఉన్నారు

## గౌడన్నలకు కాటమయ్య రక్షణ కిట్ల పంపిణీ చేసిన జగిత్యాల ఎమ్మెల్యే

జగిత్యాల రూరల్ ప్రభాత వార్త:



జగిత్యాల మండలం రూరల్ జాబితా పూర్ గ్రామంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ జగిత్యాల జిల్లా ఆధ్వర్యంలో జాబితా పూర్ గ్రామానికి చెందిన 42 మంది కల్లుగీత కార్మికులకు 100శాతం సబ్సిడీతో కాటమయ్య రక్షణ కిట్ల పంపిణీ చేసిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ అన్ని వర్గాల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందని గౌడన్న గాయపడితే వారి కుటుంబం ఆర్థికంగా ఇబ్బంది పడుతుందని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కిట్ల ను పంపిణీ చేస్తుందని అన్నారురక్షణగా ప్రతి గీత కార్మికుడు కిట్ల వాడాలని గౌడ్ అన్నలకు తెలియజేశారు ఈ కార్యక్రమంలో జిల్లా బిసి సంక్షేమ శాఖ అధికారి సునీత,ఎమ్మార్వో శ్రీనివాస్ ఎక్సైజ్ ఎస్ ఐ లు రాజేందర్ స్వప్న,మేఘమాల బాల ముకుందం నక్కల రవీందర్ రెడ్డి నారాయణ రెడ్డి చెరుకు జాన్ బొమ్మ కంటి లక్ష్మి ్మ నారాయణ తాంద్ర జలంధర్ జగదీశ్వర్ అధికారులు గౌడ సంఘం నాయకులు గ్రామ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు

## హైకోర్టు అడ్వకేట్స్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ రాజేశ్వర్ రెడ్డికి సన్మానం

గొల్లపల్లి ప్రభాతవార్త :

తెలంగాణ హైకోర్టు అడ్వకేట్స్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ గా ఎన్నికైన ప్రముఖ న్యాయవాది గడ్డం రాజేశ్వర్ రెడ్డి ని గొల్లపల్లి మండలం లోని వెనుగుమట్ల గ్రామానికి చెందిన పలువురు సన్నిహితులు మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపి ఘనంగా సన్మానించారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ గ్రామం నుంచి ఎదిగిన రాజేశ్వర్ రెడ్డి భవిష్యత్తులో మరిన్ని అత్యున్నత పదవులు అధిరోహించాలని వారంతా ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ ఎల్లాల నారాయణరెడ్డి, రాంగోపాల్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, ఏలేటి లింగారెడ్డి పలువురు పాల్గొన్నారు.గ్రామస్తులు తనకు చేసిన సన్మానాన్ని తాను ఎప్పుడూ మర్చిపోలేనని రాజేశ్వర్ రెడ్డి ఆనందం వ్యక్తం చేశారు.

## కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:



కోరుట్ల మండలంలోని అయిలాపూర్, ధర్మారం, కల్లూర్, సర్పరాజపూర్, మోహన్ రావు పేట్, వెంకటపూర్,మాదాపూర్ గ్రామాల్లో ఐకేపీ,ప్యాక్స్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాలను కోరుట్ల ఎమ్మెల్యే డా.కల్వకుంట్ల సంజయ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రంలో ప్రభుత్వ మద్దతు ధరతో విక్రయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాజేష్, నాయకులు, రైతులు పాల్గొన్నారు...

## గంగారాం కుటుంబానికి అండగా నిలిచిన ఎమ్మెల్యే సంజయ్

కోరుట రూరల్, ప్రభాతవార్త:

మండలంలోని సర్పరాజ్ పూర్ గ్రామానికి చెందిన కొక్కు నడిపి గంగారాం ఇటీవల విద్యుత్ షాక్ తో మరణించగా స్థానిక నాయకులు ఎమ్మెల్యే సంజయ్ దృష్టికి తీసుకురావడంతో వెంటనే స్పందించిన ఎమ్మెల్యే గారు విద్యుత్ శాఖ అధికారులతో మాట్లాడారు. ప్రమాద బీమా నుండి మంజూరైన ఐదు లక్షల రూపాయల చెక్కును మృతుని ఇంటికి వెళ్లి మృతుని కుటుంబ సభ్యులకు చెక్కును అందజేశారు. ఎమ్మెల్యే వెంట టిఆర్ఎస్ నాయకులు దారిశెట్టి రాజేష్, మాజీ ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

## మేడిపల్లి మండల కేంద్రంలో వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం

మేడిపల్లి, ప్రభాతవార్త:



మేడిపల్లి మండల కేంద్రంలో వరి కొనుగోలు కేంద్రాలను మార్కెట్ కమిటీ చెర్మెన్ మ్యాదం వినోద్ యాదవ్, ప్యాక్స్ చైర్మెన్ మిట్టపెల్లి రమేష్ రెడ్డి లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు పండించిన పంటలను దళారులకు అమ్ముకొని మొసపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించుకోవాలని సూచించారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు ఎదురైన తమ దృష్టికి తీసుకోవచ్చిన ఎడల పరిష్కరించే దిశగా మేము ముందుంటామన్నారు.ఈ కార్యక్రమంలో మేడిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి చేపూరి నాగరాజు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బలగం రాజేష్, ఎస్సి సెల్ మండల అధ్యక్షులు మేధారి లాజర్, సీనియర్ నాయకులు ధోనిపాల శంకర్, మార్గం నర్సా రెడ్డి, దామెర సల్మాన్, ప్యాక్స్ సిబ్బంది ఒల్పుల బొందయ్యా,రజిత, ప్యాక్స్ ఐకేపీ డైరెక్టర్లు గ్రామ రైతులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు..